మాటల్ గత వారం రోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

23-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 234, పేజీలు : 10+4 వెల : 6.50

**మహిళా కోటా బిల్లును వెంటనే అమలు చేయాలి: రాహుల్**

**ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీంకోర్టు నోటీసులు**

5లో



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నివాసానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనను సత్కరిస్తున్న మహిళలు

## కొత్త ప్రజాస్వామ్య వ్యవస్థకే మహిళాబిల్లు తెచ్చాం

### - ప్రధాని నరేంద్ర మోడీ

### పిఎంను అభినందించిన మహిళలు, ఎంపీలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** మహిళా రిజర్వేషన్ బిల్లు సాధారణ బిల్లు కాదని, నవీనభారతావని కొత్త ప్రజాస్వామ్య వ్యవస్థ నిబద్ధతను స్పష్టంచేస్తోందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఉభయ సభల్లో ఆమోదంపొంది చట్టరూపంలోకి వస్తున్న తరుణంలో పార్లమెంటులోని మహిళా ఎంపిలందరూ ప్రధానిమోడీని కలిసి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి మహిళామోర్చా ఆధ్వర్యంలో బిల్లు ఆమోదం పొందడంపై అభినందన కార్యక్రమం కూడా ఏర్పాటుచేసారు. పూర్తిమెజార్టీతో ఉన్న పటిష్ట మైన ప్రభుత్వం ఉంటే సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లుసైతం ఆమోదం పొందు తుం దనడానికి మహిళా రిజర్వేషన్ బిల్లు నిదర్శనమన్నారు. ఎన్డీయే ప్రభుత్వం మహిళాసాధికారత ≫2

# సిఐడి కస్టడీకి చంద్రబాబు

### నేడు, రేపు ప్రశ్నించనున్న అధికారులు

### రాజమండ్రి సెంట్రల్ జైలులోనే విచారణ

### ఫొటోలు, విడియోలు విడుదల చేయొద్దు

### సీల్డ్‌కవర్‌లో నివేదిక ఇవ్వాలని సూచన

### రిమాండ్ రెండు రోజులు పొడిగింపు

**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో నేరారోపణ ఎదుర్కొంటున్న చంద్రబాబుకు ఏసీబీ కోర్టు రెండు రోజుల సీఐడీకస్టడీ అనుమతిని ఇస్తూ తీర్పు చెప్పింది,నిబంధనలకు లోబడి ఆయనను రేపు, ఎల్లుండి కస్టడీకి తీసుకుని విచారించాలని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. చంద్రబాబున్యాయవాది,సీఐడీ న్యాయవాది విచారణలో ఉండాలని ఏసీబీ న్యాయమూర్తి వెల్లడించారు. కేవలం రెండు రోజుల పాటు చంద్రబాబు కోర్టు ఆదేశాలకు అనుగుణంగా విచారించాలని ఆదేశించింది. ఆయనను ఐదు రోజులు కస్టడీ అప్పగించాలని సీఐడీ కస్టడీ పిటిషన్‌లో కోరింది. రాజమండ్రి సెంట్రల్ జైలులోనే విచారించాలని ఏసీబీ న్యాయమూర్తి ఆదేశించారు. విచారణ ఫోటోలుగాని,విడియోలుగాని బయటకు రాకూడదని హెచ్చరించారు. విచారణంశాలను సీల్డు కవర్‌లో అప్పగించాలని న్యాయమూర్తి ఆదేశించారు. తొలుత చంద్రబాబును సీఐడీ కస్టడీకి అనుమతించిన న్యాయమూర్తి ఆయనను ఎక్కడ విచారిస్తారని ప్రశ్నించారు. ఆయన ప్రస్తుతమున్న జైలులో విచారిస్తామని సీఐడీ అధికారులు తెలిపారు. సీఐడీ అధికారుల వివరాలు తనకు తెలిపాలని కోరారు. ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విచారణకు అనుమతించారు. ఆదివారం సాయంత్రం కస్టడీ ముగిసిన తరువాత విడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరు పరచాలని న్యాయమూర్తి ఆదేశించారు.

**చంద్రబాబుతో వర్చువల్‌గా మాట్లాడిన న్యాయమూర్తి:** కస్టడీ పిటిషన్‌పై తీర్పు ఇవ్వడానికి ముందు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి హిమబిందు రిమాండ్‌ను రెండురోజులుపాటు పొడిగిస్తూ ఆదేశాలు జారీచేసారు. ఈ సందర్భంలో ఆమె చంద్ర ≫2




## క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

### తనను కస్టడీకి అనుమతించవద్దని కోరిన చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీశాసనసభలో విపక్షనేత చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురయింది. ఆయన స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసునపై శుక్రవారం హైకోర్టు ధర్మాసనం న్యాయమూర్తి క్వాష్ పిటిషన్ డిస్మిస్డ్ అంటూ ప్రకటించారు. తన ఆసనం నుంచి లేచి వెళ్లిపోయారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏపీ అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు నాయుడుపై సీఐడీ ఇటీవల కేసునమోదు చేసింది. ఆయనకు విజయవాడ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి హిమబిందు 14రోజుల రిమాండ్ విధించారు. దీంతో చంద్రబాబ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు ≫2

# అసెంబ్లీలో మళ్లీ అదే సీన్

### గందరగోళంతో ఆరంభమైన సభ

### చంద్రబాబు కుర్చీపై నిలబడటం కాదు, కూర్చోండి అని బాలకృష్ణతో అన్న మంత్రి అంబటి

### మిగిలిన సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన టిడిపి సభ్యులు



స్పీకరు తమ్మినేని సీతారామ్, శాసనసభలో విజిల్ వేస్తున్న బాలకృష్ణ, స్పీకరు పోడియం వద్ద ఆందోళన చేస్తున్న టిడిపి సభ్యులు


**విజయవాడ,సెప్టెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశంలో రెండవ రోజైన శుక్రవారం నిన్నటి దృశ్యాలు చోటు చేసుకున్నాయి. సవాళ్ళు,ప్రతిసవాళ్ళు చోటు చేసుకున్నాయి. టీడీపీ ఎంఎల్ఏల సస్పెన్షన్ల పర్వం కొనసాగింది. వీటిని నిరసిస్తూ టీడీపీలో పలువురు సభ్యులు సభను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి. బిగ్గరగా నినాదాలు చేసుకుంటూ బయటకు వెళ్ళారు. ఇక నేటి సభలో ప్లకార్డుల ప్రదర్శిస్తూ టీడీపీ సభ్యులు స్పీకరు తమ్మినేని సీతారామ్‌పై కాగితాలు చించి ఆయనపై వేసారు. ఫైళ్ళను విసిరారు. ఆయనను పూర్తిగా చుట్టుముట్టి చంద్రబాబు అక్రమ అరెస్ట్ వ్యవహారంలో తాము ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చకు పట్టుబట్టారు. సైకో సీఎం జగన్, చంద్రబాబును బేషరత్తుగా విడుదల చేయాలంటూ నినాదాలు చేసారు. దాంతోవారిపై వైకాంగ్రెస్ సభ్యులు విరుచుకుని పడ్డారు. దీంతో సభ ఆరంభం నుంచే అంతా రచ్చరచ్చగా కొనసాగింది. ఈ పరిణామాల నడుమ టీడీపీ సభ్యుల వైఖరిపై సిఎం జగన్ తీవ్ర అహసనం ప్రదర్శించారు. ఒక పక్క పోడియం వద్ద టీడీపీ శాసనసభ్యులు ఆందోళన చేస్తుంటే సభ కార్యకలపాలకు ఆటంక కలిగిస్తూ ఈలలు(విజిల్స్) వేసారు. వారి చర్యలపై వైకాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు తీవ్ర స్వరంతో తిప్పికొట్టారు. నిన్న మీసాలు, తొడగొట్టావు,ఇప్పుడు ఈలలు వేస్తున్నావు. మీ బావ బండారంబయట పడుతుందని భావిస్తున్నావా? అంటూ పలువురు అధికార పార్టీ ఎంఎల్ఏలు వ్యాఖ్యానించారు. మంత్రి అంబటి రాంబాబు సభలో లేచి నిలబడి మాట్లాడుతూ బాలకృష్ణ,గోరంట్ల బుచ్చయ్యచౌదరి, గద్దె రామ్మెహనరావులు విజిల్స్ వేయడాన్ని తప్పుపట్టారు. హిందుపురం ఎంఎల్ఏ బాలకృష్ణ విపక్షనేత చంద్రబాబు కూర్చీ ఎక్కి నిలబడటాన్ని ప్రస్తావిస్తూ బాలకృష్ణగారు అది చంద్రబాబు కూర్చి,దానిపై నిలబడటం కాదు అంటూ బిగ్గరగా వ్యాఖ్యానించారు. బాలకృష్ణ తన తండ్రిని చంద్రబాబు వెన్నుపోటు పొడిచి ఆయన పదవి లాక్కొన్న అంశాన్ని గుర్తు చేసుకోండి చంద్రబాబు సీట్లో కూర్చోండి అంటూ వ్యాఖ్యానించారు. ఈక్రమంలో 10నిమిషాలపాటు స్పీకరు ≫2

## ఇంజినీరింగ్‌లో 77% సీట్ల భర్తీ

### సాంకేతిక విద్యా కమిషనర్ చదలవాడ నాగరాణి



**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీరింగ్ కళాశాలల్లో 77శాతం సీట్లు భర్తీ అయ్యాయి. సాంకేతిక విద్యాకమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపిన సమాచారాన్ని అనుసరించి రెండో విడుత కౌన్సెలింగ్‌లో కలిపి ప్రభుత్వ.ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు,ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో మొత్తం 1,21,997 కన్వీనరు కోటాసీట్లుండగా 94,407 సీట్లు భర్తీ అయ్యాయి. ప్రభుత్వవర్శిటీ కళాశాలల్లో 7,531సీట్లుండగా 5,513 మంది ప్రవేశాలు పొందారు,ప్రైవేటుకళాశాలల్లో 1,10,343 సీట్లుకుగాను 85,111 భర్తీ అయ్యాయి. ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో 4,123 సీట్లుండగా 3,783 మంది ప్రవేశాలు పొందారు. కేవలం రెండో విడతకు ≫2






## తెలుగు రాష్ట్రాలకు మరో రెండు 'వందే భారత్'లు

### రేపు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులలో భాగంగా తాజాగా ఈనెల 24న తెలుగు రాష్ట్రాల్లో కాచిగూడ-యశ్వంతపూర్-కాచిగూడ, విజయవాడ-చెన్నై-విజయవాడల మధ్య మరో రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రవేశ పెడుతున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. కాచిగూడ-యశ్వంతపూర్- కాచిగూడ,విజయవాడ-చెన్నై-విజయవాడల మధ్య తిరిగే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈ మార్గాల్లో అత్యధిక వేగంతో తిరిగే తొలిరైళ్లుగా అధికార ప్రతినిధి తెలిపారు. ఈ నెల 24 న్యూఢిల్లీ నుంచి వీడియో లింక్ ద్వారా జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభిస్తుండగా, ఈకార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, సహాయమంత్రులు రావుసాహెబ్ దానారావు పాటిల్, దర్శన్ విక్రమ్‌జర్ణోదస్ పాల్గొంటుండగా, కాచిగూడ రైల్వే స్టేషన్‌లో జరిగే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై ≫2

## తేదీ లేకుండా ఒప్పందమా?

### 'స్కిల్ స్కాం'లో అవినీతి కప్పి పుచ్చేందుకు చంద్రబాబు యత్నించారు: ఆర్థిక మంత్రి బుగ్గన

**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** అవినీతికి అత్యంత సునాయాసంగా కప్పి పుచ్చేందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నించారని ఏపీ ఆర్థికశాఖ,సభావ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేసారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో టెండర్ల విధానం లేకుండా నామినేషన్స్ ఆధారంగా డొల్ల కంపెనీలకు ప్రాజెక్ట్‌ను అప్పగించారన్నారు. ఇక చేసేది దొంగతనం అందులో కూడా తన మార్కు ఉండే విధంగా చంద్రబాబు వ్యవహరించారన్నారు. పైగా చంద్రబాబును చూసి ఆ కంపెనీ వచ్చిందని చంద్రబాబు చెబుతున్నారన్నారు. శుక్రవారం ఏపీ అసెంబ్లీలో మూడు కీలక బిల్లులను ఆమోదించారు. శాసనసభలో ఆరంభంలోనే ప్రశ్నోత్తర సమయంలో టీడీపీ ఎంఎల్ఏ చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై చర్చకు వాయిదా తీర్మానం స్పీకరుకు అందించారు. ఆయన తిరస్కరించడంతో సభలో టీడీపీ ఆందోళనకు దిగింది. ఈ సమయంలో బుగ్గన స్కిల్ స్కామ్‌పై స్వల్పకాలిక చర్చ జరుపుతున్నట్లు ప్రకటిం చారు. టీడీపీ సభ్యుల్లో కొందరు సస్పెండ్ కావడంతో ఆ పార్టీ ఎంఎల్ఏలంతా సభ బయటకు వెళ్ళారు. ఈ క్రమంలో స్కిల్ స్కామ్‌పై ఏపీ శాసనసభలో స్వల్పకాలిక చర్చజరిగింది. ఈ సందర్భంగా బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ తేదీ అనేది లేకుండా ఈ వ్యవహారంలో ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. తేదీ లేకుండా ఒప్పంద చేసుకోవడం విడ్డూరంఅన్నారు. 2015-16లో రూ. 371కోట్లువిడుదల చేసారన్నారు. డిజైన్‌టెక్‌అనేది డొల్లకంపెనీ అన్నారు. ఎంటయు ≫2





శుక్రవారంరాత్రి గరుడ సేవకు పోటెత్తిన భక్తులు

## సకలం 'గరుడ' మయం!

### ఏడుకొండలవాడి వాహనసేవకు పెద్దసంఖ్యలో భక్తులు

### మధ్యాహ్నానికే నిండిన గ్యాలరీలు

**పి.పద్మనాభమ్/తిరుమల**

ఏదాడిలో తొమ్మిదిరోజులు జరిగే ఏడుకొండలస్వామి బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన 108వైష్ణవ దేశాలలో ఎంతో ప్రాధాన్యత ఉన్న గరుడసేవకు భక్తులు అశేషంగా తరలిరావడం పరిపాటి. శ్రీనివాసుడికి జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు శుక్రవారం రాత్రి జరిగిన గరుడవాహనసేవకు దక్షిణాది రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. మాఢవీధుల్లోని 200గ్యాలరీల్లోనే దాదాపు 2లక్షలమంది భక్తులు కూర్చున్నారు. తమిళభక్తులకు అత్యంతపవిత్రమైన పెరటాసిమాసం తొలి శనివారం కూడా ≫2



శుక్రవారం తిరుమలలో భక్తుల రద్దీని పర్యవేక్షిస్తున్న పోలీసు అధికారులు

# సిఐడి కస్టడీకి చంద్రబాబు

>> బాబుతో వర్చువల్‌గా మాట్లాడారు. చంద్రబాబుకు జైలు ఎటువంటి సౌకర్యాలున్నది అడిగారు.ఆయనకు ఆహారం,భద్రత అంశాల్లో అందుతున్న చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అసౌకర్యం ఉన్నా తనకు తెలపాలని కోరారు. ఆయనను సీఐడీ కస్టడీ కోరుతున్నట్లు న్యాయమూర్తి చంద్రబాబుకు తెలిపారు. తాను ఈ కేసుతో సంబంధంలేని వ్యక్తినని చంద్రబాబు న్యాయమూర్తికి తెలిపారు. తనను కస్టడీకి అనుమతించవద్దని కోరారు.కేవలం తనపై రాజకీయ కక్షలతోనే తనను కేసులో ఇరికించారని చంద్రబాబు ఆమెకు తెలిపారు.చంద్రబాబుకు రిమాండ్‌లో ఏటువంటి ఇబ్బంది వచ్చిన వెంటనే తనకు దృష్టికి తీసుకుని రావొచ్చునని వివరించారు. అనంతరం ఆమె కస్టడీ పిటిషన్‌పై తీర్పు వెలువరించేందుకు సిద్ధమవ్వగా,హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పు వస్తుందని ఆయన తరపు న్యాయవాదులు తెలియజేసారు. దాంతో న్యాయమూర్తి హైకోర్టు క్వాష్ కోర్టులో తీర్పు అనంతరం చంద్రబాబు కస్టడీ పిటిషన్‌పై తీర్పును ఇచ్చారు.

## క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

>> చేసారు. ఏపీ హైకోర్టులో వాదనలు మూడు రోజుల క్రితం జరిగాయి.ఈ కేసులో దాదాపు అయిదుగంటల పాటు వాదనలు కొనసాగాయి.ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వు చేసినట్లు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రకటించింది. రెండు రోజుల్లో తీర్పు వెల్లడించనున్నట్లు తెలిపింది.ఈ కేసులో ఇరువక్షాల తరుపున ఐదుగురు న్యాయవాదులు వాదనలు వినిపించారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ అసలు ఈ కేసులో అవకతవకలు జరిగిందనడానికి ఆధారాలు ఎక్కడ, డబ్బులు పోయాయని సీఐడీ ఆరోపించిందని,అదే నిజమైతే డబ్బు ఎక్కడికి వెళ్ళిందో ఆధారాలు చూపకపోవడం నైపుణ్య కేంద్రాలు ఇప్పటికి తెరిచే ఉండటం, వాటిలో యువతకు శిక్షణ సైతం కొనసాగుతున్న పరిస్థితులను చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు.రాజకీయ కోణంలో కుట్రపూరితంగా ఈ కేసులో చంద్రబాబును ఇరికించారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్ళారు.ఈ కేసులో ఫిర్యాదే ఓ అభూత కల్పని అని,ఎఫ్ఐఆర్ చట్టవిరుద్ధంగా ఉందంటూ చంద్రబాబు తరపు న్యాయవాదులు హరీశ్ సాల్వే,సిద్దార్ లూద్రా హైకోర్టు ధర్మాసనం ముందు తమ వాదనలు వినిపించారు. సీఐడీ తరపున వర్చువల్‌గా సుప్రీంకోర్టు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు విన్పించారు.పక్కా నిందితునిగా చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో ఉన్నారని ముకుల్ హైకోర్టుకు వివరించారు.ఆయన క్వాష్ పిటిషన్‌కు అనర్హుడన్నారు. ఎఫ్ఐఆర్ వేసిన వెంటనే చంద్రబాబును అరెస్ట్ చేయలేదు. రెండేళ్ల అన్ని సాక్ష్యాలు సేకరించాకే అరెస్ట్ చేసారని తెలిపారు.పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చి చంద్రబాబు క్వాష్ పిటిషన్ కొట్టివేయాలని ముకుల్ రోహత్గీ విధించారు. సెక్షన్319 ప్రకారం చార్జీషీట్లు ఎన్ని అయినా వేయవచ్చునన్నారు.ఎంతమంది సాక్షులను అయినా చేరొచ్చునని సీఐడీ తరపున న్యాయవాదులు ముకుల్ రోహత్గీ,ఎఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి హైకోర్టుకు తమ వాదనలో వివరించారు. రూ.371 కోట్లు ఎక్కడికి వెళ్ళాయో నిగ్గు తేల్చాల్సి ఉందని వారు హైకోర్టుకు వివరించారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఎంవోయూ నుంచి సబ్ కాంట్రాక్టుకు ఎలా వెళ్ళింది? అని ప్రశ్నించారు.అన్ని బోగస్ కంపెనీలు కలిపి ప్రజాధనాన్ని లూటీ చేసాయన్నారు.ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా నిధులు దుర్వినియోగం జరిగిందని వాదించారు.ఈ డీల్‌కు ఆమోదం లేదని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.చంద్రబాబు పథకం ప్రకారమే తన అనుచరులతో కలిసి బోగస్ కంపెనీల పేరుతో రూ.371 కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని సీఐడీ న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.ఈ పిటిషన్‌పై హైకోర్టు నేడు తీర్పు చెప్పింది,చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది.ఈ కేసులో సీఐడీ వాదనలు హైకోర్టు ఏకీభవించింది.చంద్రబాబు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌లో ప్రతికూల తీర్పు వచ్చిన నేపథ్యంలో ఆయన తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టును ఆశ్రయించే దిశలో సమాలోచనలు చేస్తున్నారు. అంతర్జాతీయ న్యాయవాది హరీశ్ సాల్వే, సుప్రీం కోర్టు న్యాయవాది సిద్దార్ లూథ్రాలు చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై అన్ని సెక్షన్లను ఉటంకిస్తూ, తీర్పులను ఉదాహరిస్తూ వాదించినా సీఐడీ తన ప్రతివాదనను గట్టిగానే విన్పించింది. కేసు విచారణ దశలో ఉండగా పలు అంశాలు వెలుగులోకి వస్తుండగా ప్రతివాది క్వాష్ పిటిషన్ వేయడం సరికాదన్న సీఐడీ వాదనలతో ఏపీ హైకోర్టు ఏకీభవించింది.

# సకలం 'గరుడ' మయం!

>> కలిసి రావడంతో ముందురోజే లక్షలాదిమంది భక్తులు తిరుమలకు చేరుకున్నారు. గరుడసేవపై సర్వాలంకార భూషితుడైన మల యప్పను వీక్షించి తమ కోర్కెలు చెబుదామని విచ్చేసిన భక్తులతో మధ్యాహ్నాం 12గంటలకే తిరుమల మాఢవీధులు భక్తులతో నిండిపోయాయి. బ్రహ్మోత్సవాలకు శుభముహూర్తం ఖరారైన రోజుల్లోనే గరుడసేవ రద్దీ నెలరోజుల ముందుగానే ఊహించిన టిటిడి అధికారులు ఆ దిశగా అన్ని చర్యలు ,ఏర్పాట్లు చేపట్టారు. మరీ ప్రస్తుత ధర్మకర్తలమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి అనుభవజ్ఞులు కావడంతో మాఢవీధుల్లోకి భక్తులు చేరుకునేలా ప్రవేశ మార్గాల గేట్లను సూచిస్తూ బోర్డులు ఏర్పాటుచేయడం, ప్రసారసాధనాల ద్వారా ప్రకటించడం జరిగింది. అనూహ్యంగా వచ్చిన భక్తుల సంఖ్యతో మాఢ వీధులు పూర్తిగా నిండిపోయాయి. మధ్యాహ్నం 12గంటలకు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2లక్షల మంది భక్తులు నిండిపోయారు. వెలుపల ఉన్న భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడానికి పోలీసులతో రాంభగీచా విశ్రాంతి గృహాలు, లేపాక్షి కూడలి, వరాహస్వామి గేట్, పడమరమాఢవీధి గేట్‌ల వద్ద కొంత అసౌకర్యానికి గురయ్యారు. సుమారు70 వేలమందివరకు భక్తులు తిరుమలలోనే పలు చోట్ల వెలుపల వేచివున్నారు. 3గంటల సమయంలో ఏకంగా గ్యాలరీలను టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి మాఢవీధుల్లో వేచివున్న భక్తులను పలకరించి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో దాదాపు ఐదు వేలమంది పోలీసుఅధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ముందుగానే 6లక్షల లడ్డూలు సిద్ధం చేసి నిల్వ వుంచుకోవడంతో భక్తులకు లడ్డూప్రసాదాల కొరత రానీయలేదు. అల్పాహారంగా రెండులక్షలకుపైగా పులిహోర ప్యాకెట్లు, పాలు, కాఫీ, సుండల్, కిచిడీ పంపిణీ చేశారు. దాదాపు 1,500మంది శ్రీవారిసేవకులు, టిటిడి అధి కారులు భక్తులసేవలో తరించారు. సేవాభావంతో విధులునిర్వహించిన అధికారులను అభినందించారు.

**అలిపిరి వద్ద ఆగిపోయిన వాహనాలు:** గరుడసేవరోజు తిరుమలకు పూర్తిగా ద్విచక్రవాహనాలను నిషేధించిన టిటిడి ,పోలీసు అధికారులు సాయంత్రం 4గంటలకేనాలుగుచక్రాల వాహనాలను కూడా అలిపిరి వద్ద ఆపివేశారు. తిరుమలలో 40ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయం 12వేల వాహనాలకు మాత్రమే సరిపోయింది. ఈ కారణంగా సుదూర ప్రాంతాల నుంచేగాక తిరుపతి పరిసరాల్లోని భక్తులు కూడా తమతమ వాహనాలను అలిపిరిలోనే ఆపివేసి ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి తిరుమలకు చేరుకోవాల్సి వచ్చింది. తిరుమలలో పలుప్రాంతాల్లో భక్తులకు వీలుగా జర్మన్‌షెడ్లు ఏర్పాటుచేసి ఎల్ఇడి స్క్రీన్లు ద్వారా గరుడసేవ వీక్షించేలా వసతులు కల్పించారు. ఈ ఏడాది అదనంగా మరో 50వేలమంది భక్తులకు ఆలయం ఎదురుగా వున్న గ్యాలరీల్లో, తూర్పు మాఢవీధి గ్యాలరీల్లోనికి భక్తులను రాత్రి 9గంటల తరవాత అనుమతించి వాహనసేవ వీక్షించేలా పోలీసులు చక్కగా సేవలందించారు.



శుక్రవారం నిడదవోలు కాలువలో జలదీక్ష చేస్తున్న టిడిపి శ్రేణులు

## తీపర్రులో కుందుల ఆధ్వర్యంలో జలదీక్ష

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల్లో అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెం నాయుడు పిలుపు మేరకు 10 రోజున పెరవలి మండలం తీపర్రులో నిడదవోలు కాలువలో నిడదవోలు నియోజకవర్గ టిడిపి నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ జలదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి భారీగా టిడిపి శ్రేణులు, అభిమానులు తరలివచ్చారు. అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టు చేసిన చంద్రబాబును విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి అంబటి వెంకటరమణ, నిడదవోలు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిర్రా చిన ఆశీర్వాదం, నిడదవోలు పట్టణ మాజీ తెలుగు యువత అధ్యక్షుడు, వాకలపూడి వెంకట రత్నం, కరుటూరి సరయ్య, ఆతుల అన్నవరం, కొండపల్లి నరేష్, మద్దుకూరి రాధా, కంటిపూడి రామకృష్ణ గజ్జరావు శ్రీనివాస్, కరుటూరి లీలా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు తెచ్చాం

>> కు కృషిచేస్తున్నదని, దశాబ్దకాలంగా మహిళాశక్తి మరింత విస్తరించిందని అన్నారు. రాజకీయపార్టీల్లోకొన్ని మహిళా బిల్లునుపార్లమెంటులో చించివేసాయని, అలాంటి పార్టీలు కూడా ఇపుడు మహిళాబిల్లుకు మద్దతిచ్చాయని మోదీ స్పష్టంచేసారు. ఆర్జేడీ, సమాజ్‌వాదిపార్టీలనుద్దేశించి మోదీ ఈవ్యాఖ్యలుచేసినట్లు తెలుస్తోంది.ప్రతి ఒక్కరాజకీయ పార్టీ ఈ బిల్లుకు మద్దతిచ్చిందన్నారు. మహిళా బిల్లు తమ హయాంలో ఆమోదం పొందడం బిజెపికి దక్కిన అదృష్టమని అన్నారు. కొన్ని నిర్ణయాలు దేశ అదృష్టాన్నే మార్చే శక్తిని కలిగి ఉంటాయని అన్నారు. ఇపుడు ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుకూడా అటువంటి దేనన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు సత్వరమే చట్టరూపంలోకి వస్తుందని, రాష్ట్రపతి ఆమోద ముద్రపడిన తర్వాత నోటిఫికేషన్ వెలువడుతుందని జనాభాలెక్కలప్రకారం నిర్ణయించే విధానమని మోదీ మహిళా ఎంపీలకు చెప్పారు. ఈనెల 20,21 తేదీల్లో కొత్త చరిత్రనమోదయిందన్నారు. లోక్‌సభ, రాజ్యసభల్లో పూర్తిమెజార్టీతో ఈ బిల్లు ఆమోదం పొందిందని గుర్తుచేసారు.ఇదంతా కేవలం శక్తివంతమైన, స్థిరమైన నిర్ణయాత్మక ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు సహకరించడంవల్లనే వీలు కలిగిందని మోదీ అన్నారు. మహిళా సాధికారతతోకూడిన భివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న మోదీ ఇచ్చిన హామీల్లో మహిళా బిల్లుకూడా కీలకం. మహిళల భద్రత, రక్షణ, గౌరవం ఇనుమడింపచేసేవిధంగడా ఎన్డీయే ప్రభుత్వం అనేక పథకాలు, కార్యాచరణలు అమలుచేస్తోందన్నారు.

## ఇంజినీరింగ్‌లో 77% సీట్ల భర్తీ

>> 1,277 మంది మాత్రమే కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.రెండో విడుత కౌన్సిలింగ్‌కు 50,378మంది ఐచ్ఛికాలు నమోదు చేసుకున్నారు.వారిలో 9120 మందికి సీట్లు కేటాయించినట్లు తెలిపారు.సీట్లు పొందిన వారు ఈ నెల 25 లోపు కళాశాలల్లో చేరాల్సి వుంటుంది.

## మరో రెండు 'వందే భారత్'లు

>> సౌందర్ రాజన్, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, విజయవాడలో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అంబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైస్‌జగన్‌మోహన్‌రెడ్డి, రైల్వేఅదనపు జనరల్ మేనేజర్ ఆర్. ధనంజయులు ఆయా డివిజన్‌లో డిఆర్‌ఎంలు, విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొంటారన్నారు. ఈ రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ఒక్కో సర్వీసుకు ఒక్కొక్కటి చొప్పున ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలతోపాటు, ఏడేసిచొప్పున చైర్ కార్ బోగీలను ఏర్పాటు చేశారు. ఒక్కో రైల్లో 530 మంది ప్రయాణికులు ప్రయాణించ ఏర్పాట్లు చేశారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:22/09/23

DAY - SINGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 639214
2nd Prize Rs.7000/- 68297
3rd Prize Rs.3500/-
01540 21655 30844 34686 51295
67099 68814 75942 82702 87022
4th Prize Rs.200/-
0059 1180 1356 3306 3364 3654 6285
6353 7392 9243
5th Prize Rs.100/-
0341 1378 1455 1960 3489 3574 5292
7772 8042 9912
6th Prize Rs.50/-
0229 0980 1955 3389 4997 6421 8324
0329 0985 1967 3396 5120 6542 8615
0335 1036 2188 3576 5182 6691 8631
0397 1062 2215 3597 5330 6781 8797
0435 1097 2256 3964 5488 6862 8854
0461 1112 2323 3985 5576 6947 8878
0473 1199 2436 4018 5622 6954 9164
0535 1329 2589 4225 5671 7292 9495
0546 1417 2698 4242 5690 7394 9597
0638 1619 2821 4405 5700 7522 9782
0674 1626 2826 4499 5727 7637
0757 1671 2847 4524 5793 7748
0796 1678 2987 4613 5826 8038
0835 1719 3126 4685 6048 8142
0908 1862 3343 4814 6273 8188

DAY - KUIL SERIES Dr No:205
1st Prize Rs.100000/- 452300
2nd Prize Rs.7000/- 11468
3rd Prize Rs.3500/-
10754 12459 13978 52322 56061
58752 70787 76094 89582 99966
4th Prize Rs.200/-
0334 2920 4074 4082 4881 5369 5385
5393 5411 8181
5th Prize Rs.100/-
0146 0208 1241 3023 3891 4287 5545
8165 8857 9580
6th Prize Rs.50/-
0085 1357 2641 4285 5475 7446 9111
0302 1437 2713 4336 5544 7526 9143
0341 1464 3101 4388 5791 7529 9381
0468 1619 3204 4389 5901 7587 9541
0494 1627 3378 4641 6179 7729 9614
0575 1688 3493 4675 6230 7775 9726
0717 1706 3577 4760 6514 7785 9729
0756 1713 3612 4956 6534 7978 9931
0792 1789 3682 4984 6688 8034 9971
1160 2116 3899 5004 6777 8311 9975
1196 2154 3910 5048 6930 8336
1211 2317 4033 5307 6940 8473
1236 2396 4106 5322 7031 8893
1276 2406 4146 5436 7164 8908
1292 2530 4244 5464 7203 8918

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:22/09/23

DAY - ROSA SERIES Dr No:205
1st Prize Rs.100000/- 743125
2nd Prize Rs.7000/- 62466
3rd Prize Rs.3500/-
26784 31114 42309 53982 60779
61936 68537 77788 89383 89403
4th Prize Rs.200/-
1165 1660 2474 3664 4007 7566 8047
8335 8784 9072
5th Prize Rs.100/-
2091 2829 3465 4093 5152 5179 5770
6726 6894 8082
6th Prize Rs.50/-
0062 1396 2463 3958 5437 7110 9120
0073 1431 2794 3971 5698 7390 9172
0085 1601 2802 4052 5718 7589 9395
0205 1643 2857 4072 5745 7806 9404
0247 1683 3028 4123 5764 7995 9511
0331 1768 3083 4218 5946 8057 9538
0402 1830 3103 4441 6003 8089 9546
0682 1835 3120 4627 6034 8108 9746
0752 1924 3480 4786 6055 8349 9936
0788 1927 3536 5060 6164 8569 9941
0941 1931 3561 5177 6870 8586
1168 2188 3637 5250 6871 8822
1170 2251 3659 5384 6875 8836
1289 2267 3716 5393 7025 8938
1301 2446 3830 5421 7070 9036

DAY - DEAR SERIES Dr No:205
1st Prize Rs.100000/- 893656
2nd Prize Rs.7000/- 49600
3rd Prize Rs.3500/-
13672 23369 41873 43413 44401
47018 58306 59104 73643 93841
4th Prize Rs.200/-
2749 3537 5002 5443 6202 6492 7476
7904 8633 8718
5th Prize Rs.100/-
0804 2613 3615 3952 4003 7212 7584
8510 9264 9733
6th Prize Rs.50/-
0056 1774 3524 4676 6215 7722 9336
0303 1985 3635 4696 6270 7726 9677
0319 2076 3640 4787 6327 7965 9683
0330 2146 3719 4859 6499 8118 9698
0579 2151 3778 4948 6619 8198 9747
0669 2258 3782 4988 6932 8271 9786
0706 2309 3957 5109 7006 8552 9809
0904 2344 3966 5213 7031 8585 9836
0941 2376 4145 5389 7109 8646 9846
0975 2628 4190 5659 7126 8798 9921
1256 3017 4214 5738 7157 8810
1339 3276 4255 5781 7188 8860
1449 3285 4429 5839 7210 9049
1458 3289 4448 5881 7330 9079
1724 3388 4509 6035 7713 9176

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:22/09/23

DAY - THANGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 795403
2nd Prize Rs.7000/- 12286
3rd Prize Rs.3500/-
10528 27264 29576 30389 47904
76286 78997 82578 84533 90521
4th Prize Rs.200/-
0126 1061 2618 2757 5737 7095 7315
7718 8193 9523
5th Prize Rs.100/-
3260 3491 3734 4179 4254 4965 5233
6073 7355 8158
6th Prize Rs.50/-
0063 1643 2765 4285 5820 7652 8742
0226 1645 2816 4391 6308 7689 8793
0266 1676 2909 4499 6319 7799 8830
0308 1711 2947 4564 6345 7838 8966
0343 1729 3174 4762 6348 7991 9242
0390 1965 3254 4967 6612 7999 9467
0830 2006 3267 5011 6961 8040 9476
1084 2040 3333 5210 7193 8111 9479
1116 2172 3353 5252 7283 8192 9705
1161 2259 3370 5375 7334 8291 9925
1308 2266 3688 5439 7431 8294
1351 2292 4025 5448 7516 8318
1568 2313 4085 5623 7524 8532
1588 2385 4239 5689 7621 8569
1620 2698 4243 5769 7650 8673

DAY - VAIRAM SERIES Dr No:64
1st Prize Rs.50000/- 218182
2nd Prize Rs.7000/- 52324
3rd Prize Rs.3500/-
11268 24547 24938 33014 48078
63761 71502 83714 89946 92932
4th Prize Rs.200/-
0108 0186 2072 2110 2131 3580 3979
7310 8808 9907
5th Prize Rs.100/-
0953 3007 3104 3508 4123 5580 6226
8400 8629 8702
6th Prize Rs.50/-
0129 1493 2964 4613 6052 7465 8941
0284 1557 3002 4649 6071 7554 9080
0294 1558 3095 4719 6119 7676 9108
0309 1648 3230 4720 6249 7694 9174
0607 1735 3651 4997 6403 7732 9198
0648 1867 3708 5175 6423 7859 9280
0652 1944 3816 5219 6610 7890 9298
0686 2103 4059 5235 6657 7894 9332
0920 2209 4068 5390 6792 7968 9511
0988 2300 4167 5439 6922 8200 9678
1059 2507 4206 5662 7064 8259
1264 2635 4220 5669 7069 8305
1309 2690 4245 5868 7130 8701
1322 2746 4462 5877 7340 8745
1415 2892 4567 5903 7364 8795

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:22/09/23

DAY - NALLANERAM SERIES Dr No:205
1st Prize Rs.50000/- 957217
2nd Prize Rs.7000/- 83580
3rd Prize Rs.3500/-
15546 16521 22000 39890 62482
63103 69506 76285 89532 90892
4th Prize Rs.200/-
0991 1088 1171 1265 2351 5635 7179
7527 9191 9323
5th Prize Rs.100/-
0739 1767 1919 3696 4643 5344 5818
6152 6526 9377
6th Prize Rs.50/-
0109 1140 2467 4079 5674 6988 9354
0162 1193 2556 4222 5834 7024 9396
0178 1222 2582 4298 5865 7282 9581
0379 1266 2730 4442 5933 7795 9612
0388 1310 2749 4625 6218 8213 9617
0473 1335 2788 4762 6269 8217 9726
0541 1478 2810 4849 6368 8222 9827
0738 1509 2970 4910 6417 8672 9830
0773 1554 3318 4927 6490 8718 9852
0846 1649 3380 4944 6558 8759 9931
0904 1782 3605 4982 6560 8829
1070 1899 3667 5201 6656 9177
1116 2012 3771 5275 6697 9255
1119 2025 3785 5288 6757 9280
1124 2162 3901 5427 6782 9334

DAY - MANI SERIES Dr No:64
1st Prize Rs.50000/- 218648
2nd Prize Rs.7000/- 75853
3rd Prize Rs.3500/-
00898 20860 31508 32111 32228
56976 63192 92923 93969 97700
4th Prize Rs.200/-
0341 1426 2005 2491 3384 5254 5287
7751 7839 7956
5th Prize Rs.100/-
0501 2813 3196 4945 5300 6879 7365
7832 9224 9704
6th Prize Rs.50/-
0099 1584 2806 4199 5669 7217 9010
0137 1656 2912 4312 5720 7271 9118
0143 1735 2973 4512 5733 7587 9129
0155 1759 3031 4621 5739 7665 9174
0210 1885 3090 4676 5954 7722 9226
0373 1960 3162 4822 6363 7825 9257
0529 1974 3212 4834 6481 7891 9289
0711 2019 3229 4856 6590 7962 9326
0800 2138 3324 4920 6678 8000 9484
1023 2205 3342 5140 6984 8007 9857
1035 2255 3713 5154 7078 8260
1104 2734 3778 5243 7098 8307
1145 2785 4066 5403 7151 8418
1210 2797 4112 5505 7198 8510
1573 2798 4147 5603 7203 8681

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:22/09/23

DAY - KUMARAN SERIES Dr No:205
1st Prize Rs.50000/- 742436
2nd Prize Rs.7000/- 29332
3rd Prize Rs.3500/-
02582 04671 06798 08817 23980
26087 55267 57833 86659 87162
4th Prize Rs.200/-
0250 0514 2084 3270 3997 4238 5798
5908 6051 8085
5th Prize Rs.100/-
2996 3035 3156 4990 5948 6562 8014
8393 9517 9627
6th Prize Rs.50/-
0047 1013 2127 3880 6808 8173 9140
0062 1030 2255 4330 6821 8220 9227
0095 1080 2391 4786 6995 8222 9385
0150 1619 2423 4791 7038 8251 9388
0158 1645 2527 4996 7096 8300 9544
0269 1679 2638 5142 7216 8436 9553
0283 1732 2890 5289 7255 8559 9586
0363 1743 2940 5292 7278 8566 9660
0388 1775 3101 5516 7356 8742 9749
0390 1814 3103 5683 7660 8798 9898
0526 1876 3392 5693 7728 8800
0575 1947 3439 5951 7738 8926
0595 1981 3485 6117 7985 8946
0756 1982 3604 6178 8095 9016
0777 2029 3698 6274 8110 9047

DAY - VISHNU SERIES Dr No:205
1st Prize Rs.50000/- 663922
2nd Prize Rs.7000/- 37140
3rd Prize Rs.3500/-
06416 09021 09791 11590 30512
54757 61880 87309 99767 99971
4th Prize Rs.200/-
0523 3010 4190 4705 5191 5551 6736
7580 8718 9118
5th Prize Rs.100/-
0201 2334 4286 4333 4678 6799 7363
8136 8687 9397
6th Prize Rs.50/-
0165 1529 3474 5599 7172 8455 9421
0203 1594 3743 5647 7210 8456 9428
0300 1636 3849 5744 7254 8504 9580
0356 1760 4027 5776 7301 8518 9637
0513 2106 4103 5784 7437 8527 9649
0618 2172 4129 5953 7854 8533 9769
0818 2346 4228 6077 7892 8586 9832
0969 2424 4231 6395 7924 8617 9844
0974 2581 4366 6465 8023 8689 9873
1243 2677 4369 6741 8095 8765 9907
1245 2799 4435 6744 8121 8810
1327 2824 4571 6900 8144 8877
1331 2979 4776 6963 8218 8915
1482 3219 4905 7102 8301 9119
1503 3231 5344 7130 8394 9214

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:22/09/23

SWARNALAXMI SERIES Dr No:205
1st Prize Rs.50000/- 187945
2nd Prize Rs.7000/- 76537
3rd Prize Rs.3500/-
19104 21218 32431 43500 54201
65833 76921 87339 98248 98845
4th Prize Rs.200/-
0761 1762 2455 2506 3768 5162 6360
7643 9236 9541
5th Prize Rs.100/-
0566 0684 1664 2570 3791 3961 6633
6887 7322 8061
6th Prize Rs.50/-
0075 1044 1867 4480 5549 7128 8566
0167 1048 1872 4522 5827 7388 8663
0227 1102 1943 4570 5828 7400 8809
0375 1123 2144 4587 5925 7591 8909
0448 1197 2154 4617 5926 7624 8967
0485 1212 2369 4670 5956 7637 9092
0561 1237 2569 4790 6040 7657 9210
0576 1246 2853 4886 6273 7662 9449
0635 1343 2963 4897 6464 7675 9457
0668 1442 3286 4937 6515 7990 9847
0672 1540 3788 5036 6597 8164
0717 1567 3828 5066 6602 8184
0800 1612 4086 5092 6744 8232
0853 1751 4207 5365 7083 8254
0891 1861 4356 5508 7123 8449

DAY - LION SERIES Dr No:64
1st Prize Rs.50000/- 564336
2nd Prize Rs.7000/- 64761
3rd Prize Rs.3500/-
18603 29289 29841 31813 42668
53452 53965 75355 86691 97511
4th Prize Rs.200/-
0453 1447 3294 4968 5346 5557 6052
6309 7693 7746
5th Prize Rs.100/-
0111 0592 4829 5175 5493 6098 7471
7792 8489 9609
6th Prize Rs.50/-
0204 1454 2828 4095 5313 7029 9301
0376 1458 2882 4254 5333 7076 9313
0455 1660 2921 4285 5471 7274 9522
0460 1778 2968 4391 5756 7646 9674
0483 1808 3100 4726 5765 7676 9746
0806 1978 3111 4791 5824 7710 9747
0889 1985 3352 4837 5964 8176 9800
0935 2039 3354 4878 6101 8291 9836
1052 2052 3659 4906 6249 8414 9856
1130 2296 3729 4926 6410 8420 9935
1312 2299 3788 5031 6604 8549
1331 2334 3802 5193 6728 8587
1379 2438 3920 5265 6784 9001
1399 2576 4031 5307 6860 9250
1442 2798 4050 5310 6913 9252

# తేదీ లేకుండా ఒప్పందమా?

>> పూర్తయ్యాకే ఓ కంపెనీ స్థాపించారు.కీలక పదవుల్లో ఓ ప్రైవేటు వ్యక్తిని పెట్టారు,గంటా సుబ్బారావు అనే ఈ వ్యక్తిని అందలం ఎక్కించారు.ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీలు దర్యాప్తు చేస్తే మనం పట్టించుకోకుండా ఉండాలా?,దోచుకుని దొరికితే సన్మానం చేయాలా?అని ప్రశ్నించారు.ఇందులో సుమన్‌బోస్ కీలక వ్యక్తిఅన్నారు.ఆయన గుజరాత్‌లో సోమేంద్రబోస్ అని, ఇక్కడ సుమన్‌బోస్ అని సంతకం చేసారన్నారు. ఈ స్కామ్‌లో తనకు నచ్చిన వ్యక్తిని చంద్రబాబు పెట్టుకున్నారన్నారు.మనకు ఇంటర్నెట్‌లో స్కిల్ అంశాలకు సంబంధించి చాలావరకు ఫ్రీగానే దొరుకుతుండగా సీమెన్స్ కంపెనీ రూ.3వేల కోట్లు ఇస్తుందంటూ కట్టుకథని చెప్పారన్నారు. ప్రభుత్వ డబ్బును బయటకు తీయడానికే ఈ పని చేసారన్నారు.ప్రభుత్వ డబ్బును బయటకు తీయడానికే ఈ పని చేసారు.ప్రభుత్వ డబ్బును రూ.371కోట్లు తీసేసి,రూ.మూడువేల కోట్లు ఎవరో ఇస్తారంటూ కథలు వినిపించారన్నారు.ఇందులో చాలా క్లియర్ స్కామ్‌కు తెరలేపారు.టెండర్లకు పోకుండా రూ.371 కోట్లు ఎలా ప్రభుత్వ నిధులను బయటకు లాగాలానే స్కామ్‌లో భాగంగానే ఇది జరిగిందన్నారు.రూ.3వేల కోట్లు ఒక సృష్టి అయితే తద్వారా ఒక క్రెడిట్ పొందాలనే ప్రయత్నాన్ని చంద్రబాబు చేసారన్నారు.ప్రభుత్వ నిధులు లాగేయడానికి సీమెన్స్ కంపెనీని చంద్రబాబు వాడుకున్నారన్నారు.స్కిల్ స్కామ్‌ను గమనిస్తే దీనికి సంబంధించిన ఒప్పందాలపై 13చోట్లు సంతకాలు చేసారని మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యానించారు. ఐఏఎస్ అభ్యంతరాలను చంద్రబాబు పట్టించుకోలేదన్నారు.చంద్రబాబు అవినీతికి ఐటీశాఖ నోటీసులే సాక్ష్యం అన్నారు. కేవలం సాంకేతిక కారణాలే కోర్టులో చెబుతున్నారన్నారు. ఈ చర్చలో మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ డొల్ల కంపెనీలు పెట్టి స్కిల్ స్కామ్‌లో ఇష్టం వచ్చినట్లుగా అడ్డంగా దోచుకున్నారు. ఏ మొహం పెట్టుకుని నీతిపాలన చేసామని చెప్పుకుం టున్నారన్నారు.రూ.371 కోట్లు స్కామ్ జరిగితే అది పెద్దస్కామా అంటూ ఆయన అనుకూలమాధ్యమాలు కథనాలు రాస్తున్నాయన్నారు.చంద్రబాబు కానుకలోను అవినీతి చేసారన్నారు.చంద్రబాబు హాయంలో బెల్లం స్కామ్ కుడా జరిగిందన్నారు. చేసిన నేరాలకు జైల్లో చంద్రబాబు ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిదన్నారు.ప్రత్యేక హోదా అక్కర్లేదని స్వీట్లు పంచాదన్నారు. చంద్రబాబు కుదుర్చుకుందని చీకటి ఒప్పందమేనన్నారు.

# అసెంబ్లీలో మళ్లీ అదే సీన్

>> సభను వాయిదా వేసారు.సభ తిరిగి ప్రారంభమైనప్పటికి టీడీపీ శాసనసభ్యుల ఆందోళన కొనసాగించారు.ఈ క్రమంలోసభలో పరిస్థితులను వీడియో తీస్తున్న బెందాళం అశోక్,అచ్చెన్ననాయుడుపై స్పీకరు తమ్మినేని సీతారామ్ తీవ్ర స్వరంతో వారిపై మండిపడ్డారు.వారిని సభనుంచి సమావేశాలు పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ గందరగోళ పరిస్థితుల నడుమ సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ లేచిసభలో స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌పై స్వల్పకాలిక చర్చను చేపడుతున్నట్లు ప్రకటించారు.తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు స్పీకరు పోడియంను చుట్టుముట్టి చేస్తున్న ఆందోళన పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు.అసెంబ్లీలో ముఖ్యమైన బిల్లులు పాస్ చేస్తున్న తరుణంలో టీడీపీ సభ్యులు ఈలలు వేయడం ఏమిటీ,ఇప్పటికి సభలో పద్ధతులు మీరి ఇద్దరిని సమావేశాలు పూర్తయియ్యే వరకు సస్పెండ్ చేసిన తరువాత ఇంకా టీడీపీ శాసనసభ్యులు సభలో సభా సంప్రదాయాలకు విరుద్ధంగా ఆందోళన చేస్తున్నారంటే వారి ఆలోచన సరిగ్గాలేదన్నారు.సభలో గందరగోళం సృష్టిస్తున్న టీడీపీ ఎంఎల్‌ఏలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి,నిమ్మకాయల రామానాయుడు,రామకృష్ణబాబులపై చర్యలు తీసుకోవాలని స్పీకరుకు సూచించారు.దీంతో వారిని సభ నుంచి ఒక రోజు పాటు సస్పెండ్ చేస్తూ స్పీకరు తమ్మినేని సీతారామ్ ఆదేశాలు జారీ చేసారు.తెలుగుదేశం శాసనసభ్యుల వ్యవహార సరళి చాలా అనుచితంగా ఉందని స్పీకరు వ్యాఖ్యానించారు.శాసనసభా సంప్రదాయాల పట్ల,,స్పీకరు పట్ల ఏ మాత్రం గౌరవభావం లేకుండా వారు వ్యవహరిస్తున్నారన్నారు.సభలో నేడు స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్ స్వల్పకాలిక చర్చ జరుగుతుంటే గందరగోళం ఏమిటనీ మండిపడ్డారు.ప్రశ్నోత్తరాల సమయానికి కుడా అడ్డుతగులుతున్నారన్నారు.ఇదేంత వరకు సమంజసం ఆలోచించండి.తనను ఎందుకు అనుచితంగా చూస్తున్నారంటూ ఆయన వారిని ప్రశ్నించారు.ఈ దశలో నలుగురికి మంచి చెప్పాల్సిన పెద్దమనిషి గోరంట్ల బుచ్చయ్య చౌదరికుడా సభలో అనుచితంగా వ్యవహరించడం సరికాదని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.ఈ పరిణామాల నడుమ టీడీపీ సభ్యులందరు బయటకు వెళ్తూ తాము ఈ సెషనంతా సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. అంతకు ముందు సభలో టీడీపీ సభ్యుల ప్రవర్తనపై అధికార పార్టీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణకు మెంటల్,చంద్రబాబు సీట్లో ఇవాళ బాలకృష్ణ కూర్చున్నారు.పైనుంచి ఎన్టీఆర్‌చూసి సంతోషపడి ఉంటారన్నారు.మానసికంగా సమస్యలున్న బాలకృష్ణను సభలోకి రానిస్తే మనల్ని గన్తో కాల్చినా కేసులుండవనా న్నరు.మాజీ మం త్రి కన్నబాబు మాట్లాడుతూ చంద్రబాబును జైల్లోకి దోమలను పంపి చంపేందుకు కుట్ర జరుగుతుందని టీడీపీ నేత ఒకరు అడ్డగోలుగా ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబుపై బయోవెపన్స్‌ను కుడా పురమాయిసు ్తరంటూ ఓ అడ్డగోలు కథ అల్లుతున్నారన్నారు. చంద్రబాబు విజనరీ కాదు.ప్రిజనరీ అన్నారు.ఇప్పటి వరకు ఈ కేసులో 10మందిని అరెస్ట్ చేసారన్నారు. ఏడుగురు నిందితులు బెయిల్‌పై బయటకు వచ్చారు.బెయిల్ మీద వచ్చిన సుమన్‌బోస్ బాబుకు మద్దతు పలకడం విడ్డూరమన్నారు.17మంది వాంగ్మూలాలను మెజిస్ట్రేట్ ముందు రికార్డు చేసారు.గొప్ప నాయకుడిలా చంద్రబాబు ఫోజులిస్తున్నారన్నారు.దమ్ము ధైర్యం ఉంటే టీడీపీ సభ్యులు చర్చకు రావాలని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో చంద్రబాబు అనే సైకో పాలన ఎప్పుడోపోయిందని మంత్రి జోగిరమేష్ వ్యాఖ్యానించారు.ఇక రెండవ రోజు తెలుగుదేశం సభ్యులు ప్రదర్శనగా అసెంబ్లీకి వచ్చారు.

**శాసనమండలిలోను టీడీపీ సభ్యుల ఆందోళన:** శాసనమండలి సమావేశాలు రెండవ రోజు శుక్రవారం ఉదయం 10గంటల ప్రాంతంలో ఆరంభమయ్యాయి. మండలి చంద్రబాబు అరెస్ట్‌పై వాయిదా తీర్మానంను టీడీపీ సభ్యులు మండల ఛైర్మన్ మోషేన్ రాజుకు అందజేశారు.జాబ్ కాలెండర్‌పై పీడీఎఫ్ ఎంఎల్‌సీలు వాయిదా తీర్మానం అందచేసారు.వాయిదా తీర్మానాలను ఛైర్మన్ తిరస్కరించారు.ఈ దశలో టీడీపీ సభ్యులు ఛైర్మన్ పోడియం దగ్గర చంద్రబాబుపై వాయిదా తీర్మానానికి పట్టుబట్టారు. ప్రాపర్ ఫార్మేట్‌లో వస్తే చర్చిస్తామన్నారు.అయినప్పటికి నినాదాలు చేసారు.దీంతో 10నిమిషాలు సమావేశాన్ని వాయిదా వేసారు మండలి ఛైర్మన్, మండలిలో టీడీపీ సభ్యులు ప్లకార్డులతో నిరసన తెలిపారు.అరుపులు కేకలతో సమావేశం గందరగోళంగా మారింది.ఈ నడమ మండలి క్వశ్చన్ అవర్ కొనసాగింది.ఈ క్రమంలో అయిదు టీడీపీ సభ్యులను ఛైర్మన్ పోడియం వద్దకు వెళ్ళేందుకు ప్రయత్నించారు.వారిని అక్కడ నుంచి పంపించాలని మం డలి ఛైర్మన్ మార్షల్స్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా టీడీపీ సభ్యులు పంచుమర్తి అనురాధ,పరుచూరి అశోక్ బాబులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసారు.చేతనైతే చంద్రబాబు అవినీతిపై చర్చకు రావాలని విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ సవాల్ చేసారు.

## వారం - వర్జ్యం

**23-9-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
అష్టమి మ.12.18; మూల మ.2.56
వర్జ్యం: మ.1.22-2.56
మరల రా.12.02-1.33
శుభ సమయం: లేదు
రాహుకాలం: ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** విశాల హృదయంతో వ్యవహరిస్తారు. శుభ కార్య యత్నాలు కలిసి వస్తాయి. వాహన మరమ్మత్తులు చేస్తారు.

**వృషభం:** రాజకీయ రంగంలోని వారికి అనుకూలం. కొనుగోళ్లు సాగిస్తారు. కీలక విషయాల గురించి చర్చిస్తారు.

**మిథునం:** క్రీడాకారులకు శుభ యోగం. దీక్షా కార్యక్రమాలు చేపడతారు. మిత్రుల సలహాలు, సూచనలు పాటిస్తారు.

**కర్కాటకం:** మీ అభిప్రాయాలతో పెద్దలు కూడా ఏకీభవిస్తారు. అవకాశాలు కలిసి వస్తాయి.

**సింహం:** సొంత నిర్ణయాలు తీసుకుంటారు. సెంటిమెంట్ విషయాలు కలిసి వస్తాయి. వాహన యోగం.

**కన్య:** విలాసాలకు, వినోద కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు. దైవ దర్శనం చేసుకుంటారు.

**తుల:** ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. మానసిక వత్తిడికి దూరంగా ఉంటారు.

**వృశ్చికం:** శుభ వార్తలు వింటారు. సలహాలు ఇచ్చేవారు అధికంగా వుంటారు. పుకార్లను నిజమని నమ్ముతారు.

**ధనుస్సు:** పార్ట్ టైం జాబ్ వర్కులను సంపాదిస్తారు. ఆశించిన రుణాలు లభిస్తాయి.

**మకరం:** రచనా వ్యాసంగాలు సాగిస్తారు గృహాలంకరణకు ప్రాముఖ్యతనిస్తారు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కుంభం:** చర్చలు సాగిస్తారు. ఆహార నియమాలు పాటించడం మంచిది. ఆర్థిక స్థితి మెరుగ్గా ఉంటుంది.

**మీనం:** అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటారు. చెల్లింపుల విషయాల గురించి ఎక్కువగా ఆలోచిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ల్యాండర్, రోవర్‌పై ఇంకా ఉత్కంఠ

## పార్లమెంటు ఉభయ సభల్లో ప్రశంసల జల్లులు, చంద్రయాన్-3పై చర్చోపచర్చలు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 ద్వారా ప్రయోగించిన విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు నిద్రావస్థ నుంచి మేల్కొని మళ్లీ పరిశోధనలు ప్రారంభిస్తాయా అన్నదానిపై ఇంకా సందిగ్ధం వీడలేదు. అయితే దేశ వ్యాప్తంగా చంద్రయాన్-3 విజయోత్సవాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రత్యేకించి పార్లమెంటు ఉభయ సభల్లో చంద్రయాన్-3పై ప్రత్యేక చర్చ ప్రారంభించారు. చంద్రయాన్-3 ప్రయోగం, దానిని విజయవంతం చేసిన తీరుపై ఇస్రో శాస్త్రవేత్తలను పార్లమెంటు ఉభయ సభలు అభినందించాయి. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, ప్రాజెక్టు డైరెక్టర్ వీరముత్తువేల్‌లను ప్రశంసల జల్లులతో కేంద్రమంత్రులు, ఎంపీలు ముంచెత్తారు. ముఖ్యంగా కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్ ఇస్రో శాస్త్రవేత్తలను మరోసారి ప్రశంసించి చంద్రయాన్-3తో ప్రపంచరికార్డు సాధించినందుకు అభినందించారు. రాజ్యసభలో ఇంతకు ముందే వేణుంబాక విజయసాయిరెడ్డి, బీద మస్తాన్





జాబిల్లి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్, కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ మంత్రి జితేంద్రసింగ్

రావులు చంద్రయాన్-3పై ప్రసంగించగా, లోక్‌సభలో నరసారావుపేట ఎంపి కృష్ణదేవరాయలు, రాజమండ్రి ఎంపి మార్గాని భరత్, శ్రీకాకుళం ఎంపి కె.రామ్మోహన్‌నాయుడుతదితరులు ప్రశంసించారు. మన రాష్ట్రంలోని శ్రీహరికోట నుంచి ఈ ప్రయోగం జరగడం పట్ల గర్వంగా ఉందని ఎంపిలు పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున చంద్రయాన్-3 నుంచి సిగ్నల్స్ అంగినట్లు ఇస్రో ముందుగా ప్రకటించింది. విక్రమ్ ల్యాండర్ నుంచి సిగ్నల్ అందాయని, జాబిల్లి దక్షిణ ధ్రువంపై అది క్షేమంగా ఉందని ఇందులో పేర్కొన్నారు. మొదట కౌరవ్ స్టేషన్ నుంచి సిగ్నల్స్ అందినట్లు చెప్పారు. అయితే అనంతరం ఈ సిగ్నల్స్ పూర్తిగా చంద్రయాన్-3 నుంచి వచ్చాయా అన్నది కొంత సందేహంగా ఉంది.

ప్రస్తుతానికి అక్కడ శాస్త్రవేత్తలు ఊహించిన దాని కన్నా ఎక్కువ మైనస్ వాతా వరణం ఉండటంతో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు ఇక పనిచేసే అవకాశం లేదని కొందరు అంటున్నారు. మైనస్ 140 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండి ఉంటే ఫలితం వేరేగా ఉండేదని, అక్కడ మైనస్ 200 డిగ్రీల కన్నా ఎక్కువ చలి వాతావరణం వల్ల ల్యాండర్, రోవర్‌లలోని కొన్ని సాంకేతిక ఉపకరణాలు పనిచేసే అవకాశం లేదంటున్నారు. అయితే ఇప్పటికే మన ప్రజ్ఞాన్, విక్రమ్‌లు ఆశించిన మేరకు చంద్రుడి దక్షిణ ధ్రువంపై పరిశోధనలు చేసి భూకేం ద్రాలకు ఎప్పుడో సమాచారం అందించేశాయి.

## పాదయాత్రకు బయలుదేరిన బేబినాయన అరెస్ట్

### 52మంది తెలుగుతమ్ముళ్ల ధర్నా, అరెస్ట్



**బొబ్బిలి, సెప్టెంబర్ 22ప్రభాతవార్త:** చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్‌విఎస్‌కెకెరంగా రావు(బేబినాయన)ఆద్వర్యంలో వివిధరూపాలలో ధర్నా చేసారు. 22న చంద్రబాబునాయుడు సంఘీ భావంగా బొబ్బిలిలో ఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయం నుంచి సింహాలం దేవస్థానంకు కాలినడకన వెళ్ళి మొక్కు చెల్లించుకొంటానని ముందుగా తెలియజేసారు. శుక్రవారం కోట నుంచి ఉదయం బయలుదేరి వెళ్ళుటకు సిద్దం కావడంతో డిఎస్పీ టి శ్రీధర్ ఆద్వర్యంలో సిఐలు నాగేశ్వరరావు, తిరుమలరావు ఎస్సై ప్రసాద్ ఇతర సిబ్బంది కలిసి బేబినాయన దీక్షను భగ్నంచేసి అడ్డుకొని బలవంతంగా కారులో ఎక్కించికొని బొబ్బిలి పోలీస్ స్టేషన్లో కాకుండా మొరకముడిదాం మండలం బుదరాయివలస గ్రామం పోలీస్ స్టేషన్‌లో ఉంచించారు. అనంతరం ఉన్న కార్యకర్తలు బొబ్బిలి బస్ స్టాండ్ కూడలిలో ధర్నాచేసారు. దీనిని పోలీసులు బలవంతంగా 52మంది తెలుగుతమ్ముళ్ళు అరెస్ట్‌లు చేసి నిర్బందించారు. ఇలా చేయడంపై రాష్ట్రవ్యాప్తంగా బేబినాయనకు సంఘీ భావం తెలియజేయడం విశేషం, ఈకార్యక్రమంలో తెంటు లక్ష్మనాయుడు, రాంబర్కిశరత్, ఇతరకార్యకర్తలు అరెస్ట్ చేసారు. జనసేన పార్టీ రాష్ట్రకార్యక్ర మాల కార్యదర్శి పాలూరు బాబు, అతని అను చరులు, చీపురుపల్లి ఇన్‌చార్జ్ కిమిడి నాగార్జున, మాజీ మంత్రి ఆర్‌వి సుజయకృష్ణరాంగారావు విజయనగరం జనసేనపార్టీనేత గురాన అయ్యలు తమ సంఘాభావం తెలియజేసారు. ఆటవిక పాల నను ముగించేవరకు అందరం ఒక్కటవ్వాలని పిలుపు నిచ్చారు.



మంత్రి బొత్స, మాజీ మంత్రి కన్నబాబు

## ప్రజలను ఈ విధంగానూ మోసం చేస్తారా?:మంత్రి బొత్స

**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు ప్రవర్తన చూస్తుంటే నిజాన్ని అసత్యమని ప్రజలను నమ్మించడానికి నానా పాట్లు పడుతున్నట్లు అర్ధమవుతుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సమావేశాలు టీడీపీ ఎంఎల్ఏలు చర్చలు కోసం రావడం లేదని. కేవలం రచ్చ చేయడానికి వస్తున్నారని ఏద్దేవా చేసారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ అసెంబ్లీ సమయాన్ని వృధా చేయడం ధ్యేయంగా టీడీపీ పెట్టుకుందన్నారు. అసభ్యకరంగా ప్రవర్తించి బయటి వెళ్ళిపోతుందన్నారు. అవినీతి కేసులో ఇరుకున్న చంద్రబాబు కేసుపై రెండు రోజులుగా సభలో అసభ్యకరంగా ప్రవర్తిస్తోందన్నారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు అరెస్ట్‌పై సభలో చర్చిద్దామంటే రాకుండా పారిపోతుందన్నారు. చంద్రబాబు నీతిమంతుడు. నిజాయితీ పరుడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ టీడీపీ సభలో నినాదలు చేయడం సబబుకాదన్నారు. ఇలా కుడా ప్రజలను మోసగించాలని టీడీపీ ప్రయత్నిస్తోందన్నారు. రెండు రోజులుగా సభలో టీడీపీ మాట్లాడే భాష చూస్తుంటే అసహ్యం కలుగుతోందన్నారు. చంద్రబాబుపై సీఐడీ కేసు నమోదు చేసింది. కోర్టుకు ఆధారాలు చూపించింది. న్యాయస్దానం ఆ మేరకు స్పందించింది. ఈ విషయంలో వ్యాఖ్యానించడం సరికాదన్నారు. చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఏమీ జరిగిందో ప్రభుత్వం వివరించిందన్నారు. అదే అంశాన్ని శాసనసభలో చర్చించామన్నారు, ఇదే సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి కన్నబాబు మాట్లాడుతూ చంద్రబాబు అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతు న్నాయన్నారు. ఆయన బాగోతాలను ఎవ్వరు దాచి పెట్టలేరన్నారు.

# టిడిపికి బ్రాహ్మణి సారధ్యం తప్పదా?

### వ్యూహంలో భాగమే అయ్యన్నతో ప్రకటన

**విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి** రాష్ట్ర రాజకీయాలు రోజురోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. రాష్ట్ర రాజకీయాలు వేడిక్కెడానికి టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు చేయడమే. ప్రభుత్వం టీడీపీని నాశనం చేయడానికే ఎన్నికలు సమీస్తున్న కొద్దినెలలు ముందు చంద్రబాబును ప్రభుత్వం లేనిపోని అరోపణలతో అరెస్టు చేసిందని టీడీపీ ఆరోపిస్తోంది. ఒకవైపు మాజీ సీఎం చంద్రబాబును అరెస్టుతో టీడీపీలో టెన్షన్ కొనసాగుతుంటే మరోవైపు మిగిలిన రాజకీయపార్టీలు , ప్రజానీకం టీడీపీ భవిష్యత్తు పరిణమాలపై చర్చించుకుంటున్నారు. స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులు దుర్వినియోగంపై ప్రభుత్వం చంద్రబాబును అరెస్టు చేశారు. ప్రస్తుతం చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న విషయం పాఠకులకు తెలిసిందే. చ ంద్రబాబు అరెస్టుతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. కేవలం టీడీపీలో కాకుండే అధికార పార్టీలోనూ రాష్ట్రంలో రాజకీయాలు మలుపు తిరిగాయి. చంద్రబాబు అరెస్టుతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాద యాత్రకు బ్రేక్ పడింది. ప్రస్తుతం చంద్రబాబుని జైలు నుంచి బయటకు తీసుకువచ్చే పనిలో ఢిల్లీలో కొద్దిరోజులుగా బిజీగా ఉన్నారు. కానీ మరోవైపు



లోకేష్ కూడా ప్రభుత్వం అరెస్టు చేస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ నుంచి రాజమండ్రికి రాగానే లోకేష్‌ను అరెస్టు చేస్తారని సమాచారం టీడీపీకి ఉంది. ఈ విషయంపై ఢిల్లీలో సీనియర్ నాయకులు చర్చించారు. శుక్రవారం హైకోర్టు చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను డిస్మస్ చేయడం, ఏసీబీ కోర్టు రెండు రోజులకు కస్టడీకి అనుమతి ఇవ్వడం వంటి పరిణామాలతో టీడీపీలో మరింత గందరగోళం నెలకొంది. ఈ తరుణంలో భవిష్యత్తులో ఎటువంటి పరిణామాలు ఎదురైన ఎదుర్కొనడానికి స్వర్గీయ ఎన్టీఆర్ కుటుంబంలోనూ, పార్టీలో తీవ్ర స్థాయి లో చర్చలు జరుగుతున్నాయి. పార్టీ బాధ్యతలు ఎవరు భుజాన వేసుకుంటారు? కేడర్‌కు మరింత మనో స్థైర్యం కల్పించడానికి చర్చలు జరుగుతున్నాయి. చంద్రబాబు అరెస్టు తర్వాత ఇప్పటివరకు ఒక్క జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణరామ్ తప్ప స్వర్గీయ ఎన్టీఆర్ కుటుంబమంతా చంద్రబాబుతో ఉన్నాయి. కొన్ని సంవత్సరాలుగా జూనియర్ ఎన్టీఆర్ మాత్రం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. చంద్రబాబు అరెస్టు కొనసాగితే సినీనటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ పార్టీని నడిపించగలరా? అంత ఈజీ కాదనే అభిప్రాయం పార్టీలోనూ, అభిమానుల్లోనూ వ్యక్తమవుతోంది. ప్రస్తుతం పార్టీలో అందరీ నోట నారా చంద్రబాబు నాయుడు కోడలు, బాలకృష్ణ కుమార్తె నారా బ్రాహ్మణి పేరు వినిపిస్తోంది. బ్రహ్మణికి రాజకీయాల్లోకి వచ్చేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని పార్టీలో సీనియర్లు చర్చించుకుంటున్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ మనవరాలిగా, చంద్రబాబు కోడలుగా పార్టీని నడిపించే అన్ని అర్హతులు ఉన్నాయని పార్టీ కేడర్‌లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే పార్టీలో సీనియర్ నాయకుడు, మాజీ మంత్రితి, పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు నారా బ్రాహ్మణి నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధమేనని ప్రకటించారు. టీడీపీ ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొందని ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొంటామని అయ్యన్న ప్రకటించారు. లోకేష్ జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని, టీడీపీని నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, అది సాధ్యం కాదని అయ్యన్న ప్రభుత్వానికి హెచ్చరించారు. పార్టీలో నాయకులకు కొరత లేదని అయ్యన్న స్పష్టంచేశారు. ఈ మాటలన్నీ ఎన్టీఆర్ కుటుంబం అయ్యన్నతో ప్రకటించారని పార్టీ వర్గాలు అంటున్నాయి. వ్యూహంలో భాగంగానే బ్రాహ్మణి పేరును అయ్యన్నతో ప్రకటంచారని పార్టీ వర్గాలు అంటున్నాయి. అందువల్ల చంద్రబాబు అరెస్టు, ఆ తర్వాత లోకేష్ అరెస్టు ఉంటుందని వదంతులకు ఫుల్‌స్టాపు పెట్టాలంటే , కేడర్ చెక్కు చెదరకుండా ఉండడానికి వెంటనే నిర్ణయం తీసుకోవడం మంచిదని పార్టీలో సీనియర్లు అభిప్రాయం వ్యక్తం చేశారని సమాచారం. ఇటీవల మీడియా ముందుకు వచ్చి బ్రాహ్మణి రాజకీయాలపై బాగానే మాట్లాడిందని, పాలిటిక్స్‌పై అవగాహన ఉందని కేడర్ అంటోంది. బ్రాహ్మణి రాజకీయాల్లోకి వస్తే, నందమూరి కుటుంబం సెంటిమెంట్ పార్టీకి బాగానే కలిసి వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదీ ఇలా ఉండగా, టీడీపీకి వెన్నుమొక బిసిలే. బీసీ ఓటు బ్యాంకు చేజారి పోకుండా పార్టీలో కొనసాగుతున్న సీనియర్ బీసీ నాయకులకు ప్రాధాన్యత ఇస్తూ, నారా బ్రాహ్మణికి పార్టీ బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని పార్టీ కేడర్ అభిప్రాయపడుతున్నాయి. ఇక ఎన్నికల సమయం దగ్గర పడుతోంది. లోకేష్ అరెస్టు అయితే బ్రాహ్మణి రాజకీయంగా యాక్టివ్ అవ్వడానికి సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే రాజమండ్రిలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా క్యాండిల్ ర్యాలీని చేపట్టారు. లోకేష్ అరెస్టు అయితే ఆగిపోయిన యువగళం పాదయాత్రను బ్రాహ్మణి ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. అయితే, ఏం జరుగుతుందో కొద్ది రోజులు వేచిచూడాల్సిందే.



## వాహానం బేరర్లు, మేళం సిబ్బందికి దాత ఉదారత

**తిరుమల,సెప్టెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు వేంకటేశ్వరస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు గరుడవాహనసేవ సందర్భంగా స్వామివారి వాహనాలను మోసే మోతదారులు, మేళం సిబ్బందికి దాత తన ఉదారతను చాటుకున్నారు. 2లక్షలు రూపాయలు విలువైన 120 పంచెలను బహుమానంగా అందించారు. ఈ పంచెలను ఉదయం పల్లకీ ఉత్సవం అనంతరం వైభవోత్సవమండపంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి చేతుల మీదుగా దాత తమిళనాడుకు చెందిన తంగదొరై అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ తులసీప్రసాద్ పాల్గొన్నారు.

## నిరసన దీక్షలో జెసి సోదరులు

### దివాకర్ రాకతో కార్యకర్తల్లో ఉత్సాహం, అధికారులు సర్వనాశనమవుతారన్న జెసి

**అనంతపురం,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో :** టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా తొందరగా జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ శుక్రవారం తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండల కేంద్రంలో టిడిపి నాయకులు చెన్నకేశవ స్వామి గుడి ఎదురుగా నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు అనంతపురం మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి హాజరు కావడం విశేషం. కొద్ది కొద్దికాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్న మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి యాడికి పర్యటనకు రావడం విషయం అభిమానుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులపై విరుచుకుపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు చేసి అధికారులు సర్వనాశనం అయిపోతారని జెసి వ్యాఖ్యానించడం విశేషం. 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని అన్యాయంగా జైల్లో ఉంచడం సరైంది కాదన్నారు. 70 సంవత్సరాల వయస్సులో తానే జైలుకు వెళ్లి వచ్చానని, 74 యేళ్ల వయసులో ఉన్న చంద్రబాబు జైలుకు వెళ్లిన భయపడే ప్రసక్తే లేదన్నారు. చంద్రబాబు ప్రజల కోసం ఎన్ని త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల సొమ్ము తిన్నవారెవరు బాగుపడే అవకాశాలే లేవన్నారు. ఆయన జైలుకు వెళ్లడం వల్ల ప్రజల్లో మరింతసానుబూతి పెరిగిందని పేర్కొన్నారు. ప్రజలు రోడ్లపై వచ్చే అవకాశం ఉందని, ప్రజలురోడ్లపైకి రాకముందే చంద్రబాబుని విడుదల చేయాలని జెసి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.



యాడికి దీక్ష శిబిరం వద్ద మాట్లాడుతున్న తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, నిరసన దీక్షలో మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి

## తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



## 'కమనీయం శ్రీకాంతుని రూపం'

### పల్లకిపై మోహినీ అలంకార కటాక్షం

**తిరుమల,సెప్టెంబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరుడుగా ఆవిర్భవించి స్వయంగా బ్రహ్మదేవుని చేత బ్రహ్మోత్సవాలు జరిపించుకొంటారనే విశ్వాసం నేటికీ ఉంది. అంతటి మహిమాన్వితుడు శ్రీనివాసుడు బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు ఉదయం కమనీయమైన శ్రీకాంతునిరూపం ధరించి జగత్సమ్మోహకంగా భక్తులకు దర్శనభాగ్యమిచ్చాడు. శుక్రవారం ఉదయం శృంగారరసాధిదేవతగా మోహినీరూపంలో భక్తులకు మోక్షంకలిగించాడు. ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీనివాసుడు దంతపుపల్లకిపై చేతిలో బంగారపుచిలుకను ధరించి మరోరూపంలో పక్కనే శ్రీకృష్ణుడు అలంకృతుడై కన్నులపండువగా ఆలయంముందుకు విచ్చేశారు. 'పుంసాంమోహసరూపాయ' అన్నట్లు శ్రీమహావిష్ణువు ఏరూపం ఎత్తినా, పురుషులకు కూడా సమ్మోహకుడవుతాడు. ఇక మోహినీ రూపంలో చెప్పాల్సిన అవసరం లేదు. భక్తులకు అభయమిచ్చాడు. ఏనుగులు, అశ్వాలు ముందుకు కదులుతుండగా భక్తుల కోలాటాలు, డ్రమ్స్‌వాయిద్యాలు, ఇతర కళాప్రదర్శనల నడుమ ఊరేగింపు అత్యంత రమణీయంగా జరిగింది. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తనలీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలుకాక తప్పదని స్వామివారు చాటి చెప్పారు. తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరని ఈ మోహినీ రూపంలో ప్రకటించాడు. అన్ని వాహనాలు వాహనమండపం వద్దనుండి బయలుదేరితే మోహినీఅలంకారం ఆలయం ముందు నుండే కదలడం విశేషం. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, బోర్డు సభ్యుడు యానాదయ్య, టిటిడి జెఇఒ సదా భార్గవి, వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షి తులు, సివిఎస్ఒ నరసింహకిశోర్ , జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



అశేషభక్తకోటి మధ్య గరుడునిపై దర్శనమిస్తున్న మలయప్ప

## గరుడునిపై జగన్నాటకసూత్రధారి

### దివ్యమంగళరూప దర్శనంతో భక్తజనం పులకింత

**తిరుమల,సెప్టెంబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజురాత్రి జరిగే గరుడవాహనసేవకు 108 దివ్యదేశాల్లోనే అత్యంత విశిష్టత సంతరించుకుంది. గరుడునిపై ఏడుకొండలవాడిని దర్శించుకుంటే తమ జన్మం పావనమవుతుందని హిందూ భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే ఏడాదిలో జరిగే గరుడసేవలకు భక్తుల నుంచి అంతటి పవిత్రత, ప్రాధాన్యత కనిపిస్తుంది. వార్షిక బ్రహ్మోత్సవాలలో ఐదవరోజు శుక్రవారంరాత్రి జగన్నాటకసూత్రధారి శ్రీమలయప్పస్వామి తనకిష్టమైన గరుడునిపై విహరిస్తూ భక్తజనానికి దర్శనమిచ్చాడు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత విశేషసర్వాలంకభూషితుడైన మలయప్పను సర్వాంగసుందరంగా, లక్ష్మీకాసుల హారం, పచ్చల హారంతో అలంకరించిన అర్చకులు 7గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చి ఊరేగించారు. చల్లటివాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య మెల్లగా మలయప్ప స్వామి భక్తకోటిని కరుణించడానికి ఆలయమాఢవీధుల్లో ఊరేగడానికి కదిలాడు. ఆద్యంతం భక్తుల భక్తిపారవ శ్యంతో గరుడునిపై కటాక్షించాడు. గోదాదేవి ప్రత్యేక పూలమాలలు ,సహస్రనామమాలహారం అలంకృత ఛత్రాలు స్వామివారి గరుడవాహనసేవకు మరింత శోభను చేకూర్చాయి. గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజేశారు. గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. మెల్లగా మాఢవీధుల్లో వేచివున్న భక్తజనానికి స్వామివారు నేనున్నానంటూ అభయమిచ్చాడు.



## మధ్యాహ్నానికే నిండిన కొండ!

### ఉదయం నుండే గరుడవాహనానికి పోటెత్తిన భక్తులు

### తిరుమలలో 2.50లక్షలమంది భక్తులు , సౌకర్యాలు భేష్ అయినా తప్పని తిప్పలు

**తిరుమల,సెప్టెంబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** స్వయంగా బ్రహ్మదేవుడే ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి బ్రహ్మోత్సవాలు జరిపిస్తారని, ఇందులో 108 వైష్ణవ దివ్యదేశాలలో ఎంతో విశిష్టమైన గరుడసేవ వీక్షణం భక్తులకు ముక్తిదాయకమని విశ్వాసం ఉంది. ఇదే నేపథ్యంలో బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజురాత్రి జరిగే గరుడసేవకు శుక్రవారం ఉదయంనుండే భక్తులు తిరుమలకు చేరుకోవడం, ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో గంటలతరబడి వేచివుండటం జరిగింది. రాత్రి 7గంటలకు గరుడవాహనసేవ వాహనమండపం వద్దనుండి మొదలైనా ఉదయం11గంటల నుండే భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. గరుడవాహనసేవ వీక్షణకు తెలుగురాష్ట్రాల్లోనుండేగాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాలనుండి భారీగా భక్తులు రావడంతో తిరుమలకొండలు భక్తజనసందోహంగా మారింది. శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2.10లక్షల మంది భక్తులు నిండిపోయారు. మిగిలిన భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడానికి ప్రత్యేక క్యూలైన్ల వద్ద వేచిఉండాల్సి వచ్చింది. కొండపై ఎక్కడ భక్తులను అక్కడే నిలువరించారు. దాదాపు 50వేల మందివరకు భక్తులు తిరుమలలోనే పలు చోట్ల వెలుపల వేచివుండటం విశేషం. సాయంత్రం 4గంటల తరువాత భక్తులను గ్యాలరీల్లోకి అనుమతించలేదు. ఉదయానికే ఒకలక్షమందివరకు భక్తులు వున్నారు. ఉదయం 11గంటలనుండి మధ్యాహ్నం 1గంటవరకు తిరుమలలో ఆలయతూర్పుమాఢవీధి, దక్షిణమాఢ, ఉత్తర పడమరవీధుల్లో గ్యాలరీలు పూర్తిగా నిండిపోయాయి. మధ్యాహ్నం 12గంటలనుండి భక్తులకు నిరంతరాయం గా భక్తులకు అల్పాహారం, సాయంత్రం సుండలు, తదితర అన్నప్రసాదాలు, తాగునీరు, టీ, మజ్జిగ పంపిణీచేశారు. మధ్యాహ్నం 3గంటలకు ఆలయ మాఢవీధులు, అనేక ప్రాంతాలలో గ్యాలరీల్లో భక్తుల సౌక ర్యాలపై టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిఐజి అమ్మిరెడ్డి, గోపీనాధజెట్టీ, తిరు పతిజిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, నెల్లూరు ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి, తిరుమలఅదనపు ఎస్‌పి మునిరామయ్య, టిటిడి సివిఎస్‌వో నరసింహకిశోర్ ఎక్కడికక్కడే ఎప్పటికప్పుడు సిబ్బంది, భక్తుల సౌకర్యాలపై ఆరాతీస్తూ తనిఖీలు చేశారు.

వార్త

మానవత్వం విజయం పొందాలంటే సాత్వికశక్తి అవసరం.

-బాబా ఆమ్టే

# భద్రత కంటే రాబడే ముఖ్యమా?

మానవుడి సుఖానికి, సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రోడ్ల అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. మరి ఆ సోపానాలు మృత్యువుకు మార్గాలు అయితే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రోడ్డు ప్రమాదాలలో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారిసంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. రహదారి భద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్ద పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడో లేక ప్రముఖులు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడో అన్ని స్థాయిల్లో చర్చలు జరుగుతాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించిడం,ఆ తర్వాత మరిచిపోవడమో, లేక మరిచిపోయినట్లు నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. ఫలితంగా యేడాదియేడాదికి ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఈ రోజు, ఆరోజు అనికాదు దేశంలో రక్తసిక్తం కాని రోజంటూ ఉండదు. మొన్న ఆదివారం తెలంగాణకు చెందిన ఎనిమిది మంది మిత్రుల బృందం పయనిస్తున్న వాహనం మహారాష్ట్రలోని అమరావతి జిల్లా చిక్కల్‌దార్ సమీపంలో ఘాట్‌రోడ్డుపై అదుపు తప్పడంతో రెండు వందల అడుగుల లోతు లోయలో పడిపోయింది. నలుగురు అక్కడికక్కడే మరణించగా మరో నలుగురు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. అంతకుముందు రోజు చిత్తూరుజిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మరణించగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం నల్గొండ జిల్లాలో జరిగిన రోడ్డ ప్రమాదంలో ఐదుగురు మరణించారు. రహదారి భద్రతలో వేగంకన్నా ప్రాణం మిన్నఅనే ప్రధాన సూత్రాన్ని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నారు. మరొక పక్క గంటకు రెండువందల కిలోమీటర్లకుపైగా దూసుకు వెళ్లే అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతాపరమైన ఏర్పా ట్లతో వాహనాలను తయారు చేస్తున్నారు. ఇంకొక పక్క ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ఎప్పటికప్పుడు ప్రకటిస్తున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. అయినా ప్రమాదాల సంఖ్యఅంతకంతకు పెరుగుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా ప్రమాదాల పెరుగుదలలో భారతదేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. ప్రపంచ వ్యాప్తంగా యేటా రహదారి ప్రమాదాల్లో దాదాపు పద్నాలుగు లక్షలమందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నట్లు అంచనా. భారత్‌లో 2018లోనే దాదాపు లక్షాయాభైవేల మంది చనిపోయారు. ప్రపంచంలోని మోటారు వాహనాల్లో భారత్‌లో ఉన్నది రెండు శాతం మాత్రమే. అయినా మొత్తం రహదారి ప్రమాదాల్లో పదకొండు శాతం భారత్‌లోనే జరగడం ఆందోళనేకాదు ఆవేదనకలిగిస్తుంది. ఇక ప్రమాదాల్లో క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంచనాలకే అందడం లేదు. కొందరు శాశ్వత వికలాంగులుగా మారిపోతున్నారు. ఆస్తినష్టం కూడా భారీగానే జరుగుతున్నది ఆస్ట్రేలియా, బ్రిటన్ తదితర దేశాల్లో ఆయా ప్రభుత్వాలు సమర్థవంతమైన చట్టాలు తీసుకురావడంవల్ల కొంతవరకు ప్రమాదాలు నియంత్రించగలిగాయి. భారత్‌లో ప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. 2014 జూన్‌లో అప్పటి కేంద్రమంత్రి జోగినాథ్ ముండే రహదారి ప్రమాదంలో మరణించినప్పటి నుంచి ఈ రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు ప్రయత్నాలను తీవ్రతరం చేశారు. 2020 నాటికి రహదారి ప్రమాదాల మరణాలను సగానికి తగ్గించాలంటూ బ్రెసిలియా ఒప్పందంపై భారత్ సంతకం చేసిన తర్వాత నూతన బిల్లుకు రూపకల్పన జరిగింది. మోటార్ వాహనాల సవరణ బిల్లు 2019కి పార్లమెంటు ఆమోదముద్ర వేసింది. నిబంధనలను అతిక్రమించే వాహనదారులపై భారీగా జరిమానాలను విధించాలని ప్రతిపాదించింది. ఈ చట్టంతోనైనా కొంతలో కొంత మార్పువస్తుందని ఆశించారు.కానీ తగ్గడం అటుంచి పెరిగిపోతున్నాయి. ఇక ఈ ప్రమాదాల్లో మరణించేవారి మృతదేహాలను కడసారి చూపులకైనా ఇంటికి తీసుకువెళ్లాలని మనసులో ఉన్నా ఆర్థిక పరిమితుల దృష్ట్యాఎందరో ప్రమాదం జరిగిన ప్రదేశంలోనే ఖననం చేసి వెళ్లిపోతున్నారు. ఇక ఒంటరిగా ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురై, ఏ ఆధారం లేక గుర్తింపునకు నోచుకోలేకమరణించే వారివి అనాథశవాలుగా మిగిలిపోతున్నాయి. మరికొన్ని ప్రమాదాలు వెలుగు చూడకుండా పోలీసు రికార్డులకు ఎక్కకుండా కనుమరుగైపోతున్నాయి. ఈ ప్రమాదాలకు ఎన్నో కారణాలున్నా మద్యం కీలకపాత్ర పోషిస్తుందనేది అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. ఈ మద్యానికి మాదకద్రవ్యాలు తోడౌతున్నాయి. అయినా ఆదాయ ఆరాటంలో మద్యాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. రహదారుల పక్కనే అందుబాటులో ఉండేవిధంగా మద్యం షాపులు పెట్టించి అమ్మేందుకు ప్రభుత్వాలే ప్రోత్సహించడం దురదృష్టకరం. దీనివల్ల ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం విచారకరం. ఒకపక్క మద్యం సేవించండి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అంటూ మరొకపక్క మద్యం తాగి వాహనాలను నడిపితే శిక్షలు తప్పవని హెచ్చరిస్తూ కేసులు పెట్టి భారీగా జరిమానాలు విధించి ఖజానాను నింపుకోవడం ఎంతవరకు సమంజసం? ఇప్పటికైనా పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడమాని మానవతాదృష్టితో ప్రమాదాల నివారణకు నడుంకట్టాలి. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యుదేవతల్లా రోడ్లపై వీరవిహారం చేసి వేలాది మంది ప్రాణాలను బలికొనక తప్పదు.

సరైన ప్రదేశంలో, సరైన విషయం చెప్పడం ఎంత అవసరమో, తగనిచోట, తగనిమాట చెప్పకుండా ఉండటం అంతే అవసరం.



రాల్ఫ్‌వాల్డో ఎమర్సన్

మూర్ఖులకు వివేకం బోధించడం వృధా, శ్రమ. బొగ్గును ఎంత కడిగినా తెల్లబడదు.



కబీరు

# మోసాల ఊబిలో బ్యాంకులు!

**బ్యాంకింగ్ వ్యవస్థ ఎంత అభద్రతతో కొనసాగుతున్నదో జరిగిన,జరుగుతున్న ఈ మోసాలు రుజువు చేస్తున్నాయి.ఎన్ని చట్టాలున్నా నిబంధనలు ఎంత కఠినతరం చేసినా తనిఖీ వ్యవస్థలను ఇవి అమలు చేసి బ్యాంకుల్లోని ప్రజాసొమ్మును కాపాడేందుకు నెలనెలా వేలు,లక్షల రూపాయల జీతభత్యాలు తీసుకుంటున్న అధికారగణంఉన్నా ఈ దోపిడీ మాత్రం ఆగడంలేదు. బ్యాంకులను మోసంచేసి ఇలా వేల కోట్లు దోచుకోవడం ఇది మొదటిది కాదు. చివరిది కూడా కాదు. ఇప్పటికే ఎందరో ఘరానాపెద్దలు వేలాది కోట్లరూపాయలను బ్యాంకులకు టోపీపెట్టి విలాసవంతమైన జీవితాన్ని విదేశాల్లో గడుపుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

ఒక్కసారి మోసపోతే దగా చేసిన వారి తప్పు. రెండోసారి దగాపడితే మోసపోయిన వారిది కూడా తప్పంటారు పెద్దలు. ఒకసారి కాదు రెండుసార్లు కాదు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ వందల సార్లు పాలకులు మోసపోతూనే ఉన్నారు. అధికారంలో ఎవరు ఉన్నా, కారణాలు, కారకులు ఎవరైనా,ఈ దోపిడీ యధేచ్ఛగానే జరుగుతున్నది. ఎన్నివేల కోట్ల రూపాయలు అక్రమార్కుల పాలయ్యాయో లెక్కలకు అందకపోవచ్చు. బ్యాంకుల్లో ఉన్న ప్రజాసొమ్మును భోంచేయడం, విదేశాలకు పారిపోవడం పరిపాటిగా మారిపోతున్నది.వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీకానీ అంతకుముందు పారిశ్రామికవేత్త విజయ్‌మాల్యాకానీ బ్యాంకులను వేలాదికోట్ల రూపాయలు మోసంచేయడం ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తోంది. వారు,వారి సన్నిహితులు దేశసరిహద్దులు దాటిపోయిన తర్వాత కానీ పాలకులు కళ్లుతెరవలేదు. బ్యాంకింగ్ వ్యవస్థ ఎంత అభద్రతతో కొనసాగుతున్నదో జరిగిన, జరుగుతున్న ఈమోసాలు రుజువుచేస్తున్నాయి. ఎన్నిచట్టాలున్నా నిబంధనలు ఎంత కఠినతరం చేసినా తనిఖీ వ్యవస్థలను ఇవి అమలుచేసి బ్యాంకుల్లోని ప్రజాసొమ్మును కాపాడేందుకు నెలనెలా వేలు, లక్షలరూపాయలు జీతభత్యాలు తీసుకుంటున్న అధికారగణం ఉన్నా ఈదోపిడీ మాత్రం ఆగడంలేదు. బ్యాంకులను మోసంచేసి ఇలా వేలకోట్లు దోచుకోవడం ఇది మొదటిది కాదు.చివరిది కూడా కాదు. ఇప్పటికే ఎందరో ఘరానా పెద్దలు వేలాది కోట్లరూపాయలను బ్యాంకులకు టోపీపెట్టి విలాసవంతమైన జీవితాన్ని విదేశాల్లో గడుపుతున్నారు. చట్టాలున్నా,నిబంధనలున్నా జంకుగొంకు లేకుండాపోతున్నారు. అంతేకాదు అటు దర్యాప్తు అధికారులపట్ల కూడా పెద్దగా భయభక్తులు లేకుండాపోయాయి. కర్రలేని వారిని గొర్రెకూడా కరుస్తుందంటారు.అలాఉంది మన దర్యాప్తు అధికారుల పరిస్థితి. చట్టంలో కూడా కొన్ని లోపాలు ఉన్నాయనేది కూడా నిజమే కావచ్చు. మన రాజ్యాంగ నిర్మాతలు కులమత, వర్గ లింగబేధాలు లేకుండా అందరికీ సమానంగా వర్తించేవిధంగా శాసనాలతో రాజ్యాంగాన్నిరూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలుచేస్తారనే ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగి, దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాదిరూపాయలు పంచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారుచేసి అవసరమైన సాక్ష్యాలతో కోర్టు ముందు నిలబెట్టి నేరాన్ని రుజువుచేయడంలో అధికారులు విఫలం అవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసు వీగిపోయేలా తయారుచేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టులముందు రుజువులు సర్వంసిద్ధం చేసినపుడు రాజకీయ కారణంగా పాలకులు మోకాలొడ్డిన సందర్భాలున్నాయి. ఇలాంటి పాలకుల చర్యలు సమర్థవంతంగా దర్యాప్తుచేసి అధికారుల్లో నిస్పృహ పెంచుతున్నారు. ఇక చట్టం అప్పటిపరిస్థితులకు అనుగుణంగా తయారుచేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే దర్యాప్తు అధికారుల వాదన కూడా సమంజసమే కావచ్చు. కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద తేడాలేకుండా ఎంతవరకూ చిత్తశుద్ధితో వ్యవహరించగలరనేదే ముఖ్యం. నిరుపేదలు పోలీస్ స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో, వారిని ఏదో నేరంలో అదుపులోకి తీసుకున్నప్పుడు ఎలా ప్రవర్తిస్తారో అలాగే ఘరానా పెద్దల విషయంలో ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. అందుకే వైట్‌కాలర్ నేరాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. మద్యం వ్యాపారి విజయ్‌మాల్యా కేసునే తీసుకుందాం. ఆయన మోసం 2011లోనే ఆరంభమైంది.అయినా 2016వరకు ఫిర్యాదు చేయడానికి కూడా బ్యాంకులు ముందుకు రాలేదు.ఆయన వెనుకవున్న రాజకీయశక్తి అలాంటిది. భారతీయ బ్యాంకులకు ఆయన దాదాపు తొమ్మిదివేల కోట్లకుపైగా టోకరా వేసారు. 2016లో పలు బ్యాంకులు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి.ఆయన విదేశాలకు వెళ్లకుండా ఆదేశాలివ్వాలని,సుప్రీం కోర్టును చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం స్పందించేలోగా ఆయన విదేశాలకు వెళ్లిపోయారు.

ఒక్క మాట

ఆయన 2017లో లండన్‌లో అరెస్టు అయిన వెంటనే బెయిల్ దొరికింది. భారత్‌కు తీసుకువచ్చేందుకు దర్యాప్తు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఇంకా కొలిక్కిరాలేదు. ఇపుడు వడ్డీతోకలిసి దాదాపు అప్పు 20వేల కోట్లవరకూ చేరి ఉండవచ్చు. ఆ సంగతి అటుంచితే కేసు దర్యాప్తుకు ఎన్నికోట్లు ఖర్చుపెట్టారో?ఎన్ని వ్యయప్రయాసలకు లోనవుతున్నారో? లెక్కకు అందదు. ఇక సాఫ్ట్‌వేర్ కంపెనీ సలహాదారుగా పనిచేసిన దీపక్ తల్వార్ ఆదాయం పన్ను ఎగవేయడంలో బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్ లాంటిప్రాంతాలనుంచి పెద్ద ఎత్తున లావాదేవీలు జరిపారు. భారీగా మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆయుధాల వ్యాపార రంగంలో అత్యంత వివాదాస్పదుడుగా పేరుపొందిన సంజయ్‌భండారి ఇంటిపై జరిపిన దాడుల్లో రక్షణశాఖ కొనుగోళ్లకు సంబంధించిన అత్యంత రహస్య కీలక సమాచారం లభించింది. అధికారిక రహస్య చట్టాల కింద ఢిల్లీలోని న్యాయస్థానం ఆయన్ను నేరస్తుడిగా ప్రకటించింది. దర్యాప్తు అధికారులు అప్రమత్తం అయ్యేలోగా ఆయన విదేశాలకు పారిపోయారు. ఇలా ఎన్నో కేసులను ఉదహరించవచ్చు. ఇక పలు బినామీ కంపెనీల పేరుతో ఖాతాలను తెరిచి బ్యాంకులను భారీగా మోసం చేసారన్న ఆరోపణలపై ఆంధ్రాబ్యాంకు మాజీ డైరెక్టర్ ఒకరిని 2018లో అరెస్టుచేసారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర పూణె జోన్ మాజీ అధిపతి దాదాపు800 కోట్లరూపాయలకుపైగా దగాచేసారని 2017లోనే సిబిఐ అరెస్టుచేసింది. నిబంధనలను అతిక్రమించి ఒక సరుకు రవాణా కంపెనీకి ఫోర్జరీ పత్రాల ఆధారంగా 2800 కోట్లరూపాయలు రుణం ఇచ్చినట్లు ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. అలాగే కెనరా బ్యాంకు, విజయా బ్యాంకులను మోసంచేసి దాదాపు 790 కోట్లరూపాయలమేరకు రుణం పొంది ఆ సొమ్ము ఇతర అవసరాలకు మళ్లించిన కేసులో అజిత్‌గ్రూప్ డైరెక్టర్‌ను పోలీసులు అరెస్టుచేసారు. ఈగ్రూపు సంస్థలు దాదాపు 11 వేలకోట్లకుపైగా అప్పులుతీసుకుని తిరిగి చెల్లించలేకపోతున్నాయి. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సారథ్యంలో 25 బ్యాంకుల కన్సార్టియం కోల్‌కత్తాకు చెందిన జ్యూయలెరీ హౌస్‌పేరుతో అప్పులు తీసుకుని రెండువేల కోట్లకుపైగా నష్టం చేకూర్చినందుకు ఆ సంస్థ ప్రమోటర్‌ను అరెస్టుచేసారు. న్యూఢిల్లీలోని బ్యాంక్ ఆఫ్ బరోడా అశోక్ విహార్‌శాఖలోని 2016లో ఐదువేల కోట్ల విదేశీ మారకద్రవ్యం బదలీ కుంభకోణం వెలుగు చూసింది. ఈకేసులో మనీష్‌తోపాటు మరోనలుగురు దర్యాప్తు అధికారులను అరెస్టు చేసారు. గుజరాత్‌కు చెందిన ఏబీజీ షిప్‌యార్డు లిమిటెడ్ సంస్థ 2012-2017 మధ్యకాలంలో దాదాపు 22వేలకోట్ల రూపాయలకుపైగా బ్యాంకులకు ఎగనామం పెట్టింది. ఈ సంస్థ చేతిలో మోసపోయింది ఒకటోరెండో కంపెనీలు కాదు. ఏకంగా 28బ్యాంకుల కన్సార్టియంకు కుచ్చు టోపీ పెట్టింది. ఈ దగా ఒకటి రెండేళ్లలో జరగలేదు ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నా దాదాపు 90కి పైగా సంస్థలకు బ్యాంకుల నుండి తీసుకొన్న డబ్బు మళ్లిస్తున్నా పసిగట్టలేకపోయారంటే ఏమనుకోవాలి? ఇలా చెప్పుకుంటూపోతే గత రెండుమూడు దశాబ్దాలుగా బ్యాంకులను మోసం చేసే ఘరానా పెద్దలు పెరిగిపోతున్నారు. ఇందులో ఆయా బ్యాంకులకు సంబంధించిన కొందరు అధికారులు కూడా చేతులు కలుపుతున్నారనేది కాదనలేని వాస్తవం. 2019-20 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో 4,413 మోసాలు జరిగి లక్షానలభైఎనిమిదివేల కోట్ల మేర దగా చేశారు. ప్రైవేట్ బ్యాంకుల్లో కూడా ముప్పైనాలుగువేల కోట్లవరకు దగా జరిగినట్లు రిజర్వుబ్యాంకు నివేదిక వెల్లడించింది. సాధారణ ఖాతాదారుడు బ్యాంకుకువెళ్లి లక్షరూపాయలు అప్పుకావాలంటే సవాలక్ష ప్రశ్నలు అడుగుతారు. నెలల తరబడి బ్యాంకుచుట్టూ తిప్పించుకుంటారు. ఇచ్చే రుణానికి నాలుగురెట్లు అదనంగా విలువ ఉన్నఆస్తులను తనఖా పెట్టుకుంటారు. మూడు వాయిదాలు కట్టకపోతే ఎన్‌పిఎ అంటూ, ఆస్తుల రికవరీ, పత్రికా ప్రకటనలు ఇచ్చి నానాయాగీ చేస్తారు. ఇటీవల కాలంలో అప్పుల వసూళ్లకు బ్యాంకులు ప్రైవేటు వ్యక్తులను నియమించుకుంటున్నాయి. కొన్ని బ్యాంకులైతే ఈ అప్పులను వసూలు చేయడంలో వడ్డీ వ్యాపారస్తులను మించిపోతున్నాయి. కానీ అదే బ్యాంకు యాజమాన్యాలు పెద్దల విషయంలో ఇందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. రాజకీయ పలుకుబడితోనో, లేక దక్షిణలు సమర్పించుకుంటూనో ఏదో రకంగా డబ్బు సంపాదించ గలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకూ పెరిగిపోతున్నది. అందుకే ఒకరిని మించి ఒకరు పోటీపడి ఇటు ప్రజలను అటు బ్యాంకులను మోసం చేసి కోట్లకు పడగలెత్తుతున్నారు. వైట్‌కాలర్ నేరాలు ప్రధానంగా బ్యాంకును మోసంచేసే వారిపై మరింత కఠినంగా వ్యవహరించాలి. అవసరం అయితే చట్టాన్ని సవరించాలి. ●

# చింతలపూడి ఎత్తిపోతలు పూర్తయ్యేనా?

కె.శ్రీనివాస్

ఎన్నికల సమయం దగ్గరకు రావడంతో మళ్లీ తెరపైకి చింతలపూడి ఎత్తిపోతల పథకం వచ్చింది. గత నాలుగున్నర ఏళ్లుగా చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులుఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ముందుకు సాగలేదు. మరలా అధికార ప్రధాన ప్రతిపక్షపార్టీలు మాత్రం హామీలతో చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రాంత రైతులు, ప్రజలపై మోసపూరిత హామీల వర్షం కురిపిస్తున్నాయి. 2008లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చింతలపూడి ఎత్తిపోతలు పథకం రూ.1701 కోట్ల అంచనాతో ఫేజ్-1 పనులు ప్రారంభించారు. ఆ తర్వాత 2017లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఫేజ్-2 డిజైన్ రూపొందించారు. ఈ డిజైన్ ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో తొమ్మిది నియోజకవర్గాలకు సాగు, తాగునీరును అందించేందుకు గోదావరి జలాలను ఎత్తిపోసేందుకు చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించారు. ఈ ఎత్తిపోతలు పథకం ద్వారా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని రెండులక్షల ఎకరాల నూతన ఆయకట్టుకు, కొవ్వాడ కాలువ ప్రాజెక్టు కింద ఉన్న 17వేల ఎకరాలకు, ఎర్రకాలువ ప్రాజెక్టు కింద ఉన్న 28వేల ఎకరాలకు, తమ్మిలేరు ప్రాజెక్టు కింద ఉన్న25వేల ఎకరాలకు,ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని నాగార్జున సాగర్ ఎడమ కాలువ జోన్-3 పరిధిలో ఉన్న2లక్షల 10వేలఎకరాల ఆయకట్టు స్థిరీకరణ మొత్తం కలిపి నాలుగు లక్షల 80వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించేలా డిజైన్ రూపొందించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లాల పరిధిలో పోలవరం, చింతలపూడి దెందులూరు, నూజివీడు, గోపాలపురం నందిగామ, మైలవరం తిరువూరు ప్రస్తుత (ఎన్టీఆర్‌జిల్లా) గన్నవరం (ప్రస్తుత కృష్ణాజిల్లా) 9 నియోజకవర్గాల్లో 33 మండలాల్లో నాలుగు లక్షల 80వేల ఎకరాలకు సాగునీటితోపాటు 410 గ్రామాలకు




21 లక్షల జనాభాకు తాగునీరు అందించబడుతుంది. 200 చెరువులలో నీటిని నింపుకోవడానికి 10 లిఫ్టులు కింద 35వేల ఎకరాలకు పరోక్షలబ్ధి చేకూరుతుంది. మొదట ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని రెండులక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఈపథకం రూపొందించారు. ఆ తర్వాత ఈ పథకాన్ని ఉమ్మడి కృష్ణాజిల్లాలకు కూడా విస్తరింపచేసి రూ.4909.80 కోట్ల రూపాయలతో పరిపాలన ఆమోదం తెలుపుతూ జీవో 94ను 2016 సెప్టెంబర్ 3న ఉత్తర్వులు జారీ చేశారు. జీవో జారీ చేసి ఏడుసంవత్సరాలు పూర్తి అవుతున్నది.ఎన్నికలు సమీపించడంతో అధికార, ప్రతిపక్షపార్టీలకు చింతలపూడి ఎత్తిపోతల పథకం ఎజెండాగా మారింది.తెలుగుదేశం జాతీయ ప్రధానకార్యదర్శి ఈ పథకం మేమే పూర్తిచేస్తాం అని హామీలు ఇస్తున్నారు. మరి వీరి ప్రభుత్వంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇచ్చి ఉంటే ప్రాజెక్టు పనులు మరింత ముందుకు సాగి ఉండేవి. అధికారంలోకి వచ్చిన వెంటనే భూనిర్వాసిత రైతులకు న్యాయంచేస్తాం, ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా స్వయంగా చింతలపూడిలో ఇచ్చిన హామీపై ఇప్పుడేమి మాట్లాడుతారు. నాలుగున్నర సంవత్సరాలుగా మాటతప్పం మడమతిప్పం అంటూనే చింతలపూడి ఎత్తిపోతల భూనిర్వాసిత రైతులను పాలకులు మభ్యపెడుతూనే ఉన్నారు. ఎప్పటికప్పుడు రైతుల నెత్తిపై శఠగోపం పెడుతున్నారు.ఎన్నికల సందర్భంగా మాత్రమే పాలక పార్టీలకు చింతలపూడి ఎత్తిపోతలపథకం గుర్తుకురావడం బాధాకరం.రైతులు ప్రజలప్రయోజనాలను పట్టించుకోకుండా ఓట్లకోసం ఈపథకాన్ని వాడుకోవడం అన్యాయం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ పథకం భూనిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం అందించాలి.తగినన్ని నిధులు కేటాయించి ఈపథకాన్ని వెంటనే పూర్తిచేయాలి.రానున్నది ఎన్నికలకాలం.కాబట్టి రైతులు, ప్రజానీకం తమ పోరాటాన్ని కొనసాగించి చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తిఅయ్యేందుకు ఐక్యంగా కృషిచేయాలి. ●

# పేద విద్యార్థులకు 'డిజిటల్ బోధన' అందేనా?

వి.వి.రమణ

డిజిటలైజేషన్ ఉపయోగించడంలో ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు సైతం కొవిడ్-19కు ముందు, తర్వాత అని నిస్సందేహంగా చెప్పుకోవాల్సిందే. ఎంతో అభివృద్ధి చెందిన దేశాలైనా అన్ని విభాగాలలో డిజిటల్ ఉపయోగించడంలో కొవిడ్-19 ముందు కంటే తరువాత పెరిగిందనే చెప్పాలి. ప్రస్తుత యుగంలో ఎంత పెద్ద చదువులు చదివినప్పటికీ టెక్నాలజీ పరంగా అవగాహన లేకపోతే వారిని నిరక్షరాస్యులుగానే భావించే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నది. అందుకనే భావితరాల వారికి ఇలాంటి పరిస్థితి లేకుండా ఉండటానికి పేద విద్యార్థులకు టెక్నాలజీని అందించడానికి ప్రభుత్వం నిత్యం కృషిచేస్తుంది. గ్లోబలైజేషన్‌లో భాగంగా టెక్నాలజీ గొప్పతనం, ప్రస్తుత యుగంలో వాటి అవసరం గురించి దానిని చిన్నతరగతుల నుండే విద్యార్థులకు అలవాటు చేయదలచి రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలను డిజిటలైజేషన్ చేసి టెక్నాలజీ ద్వారా ఈనాటికి ఎక్కువ మొత్తంలో డిజిటల్ విద్యను అందించడంలో సఫలీకృతం అవుతున్నదని అనేక విషయాల ద్వారా మనకు తెలుస్తుంది. కొవిడ్-19 సమయంలో వాట్సాప్ గ్రూపులతో ఆన్‌లైన్ తరగతులతో ప్రారంభమై నేడు తరగతి గదులలో స్మార్ట్ టీవీలో, టాబ్స్‌లో, ఆన్‌లైన్ తరగతులు, తరగతి గదుల్లో ఐఎఫ్‌పిల ద్వారా క్లాసులు నిర్వహించడం వరకు పాఠశాలలను డిజిటలైజేషన్ చేసి ప్రపంచంతో మన విద్యార్థులు టెక్నాలజీలో పోటీపడే విధంగా అడుగులేస్తుంది. తరగతి గదిలో బ్లాక్ బోర్డులు, శుద్ద ముక్కలు నుండి ఇంగ్లీషు ల్యాబ్‌లో సిడి, ఎల్సిడి నుండి తర్వాత గ్రీన్ బోర్డు, వైట్‌బోర్డుల నుండి నేడు టెక్నాలజీలను ఉపయోగించుకుంటూ స్మార్ట్ టీవీలతో, ట్యాబ్‌లతో ఆన్‌లైన్ ఐఎఫ్‌పిలతో డిజిటలైజేషన్స్‌లో తరగతులను నిర్వహించుకునే నూతన విధానంలో ప్రభుత్వ బడులు అడుగులు వేస్తున్నాయి. అంతేకాకుండా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎక్కడికెళ్లినా వారి చేతిలో టాబ్స్ ఉండి వాటి ద్వారా కంటెంట్ నేర్చుకునే పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయి. జాతీయ నూతన విద్యావిధానం 2020 ప్రణాళిక సైతం అత్యున్నత నాణ్యత గల విద్య అందరికీ సమానంగా అందుబాటులో ఉండేందుకు పలు విప్లవాత్మక సంస్కరణలు ఆవిష్కరించాలన్నది లక్ష్యం. దీనికి ముందే మన రాష్ట్రంలో విద్యావిధానాలలో భాగంగా విద్యా డిజిటలైజేషన్ కోసం బీజం పడింది. 2020 ఎడ్యుకేషన్ పాలసీ



గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పాఠశాల విద్యలో 100 శాతం ఉండాలని నిర్దేశించింది. అది రాష్ట్రంలో 98 శాతం సాధించిందని నీతి అయోగ్ కొనియాడింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన రెండు శాతం కూడా సాధించడానికి కృషి చేసింది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో వర్చువల్ తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ అవి నామమాత్రంగా కొన్ని స్కూళ్లలోనే ఉండేవి. ఇప్పుడు వాటిని ఆధునీకరించి అంత డిజిటలైజేషన్‌తో పూర్తిగా మార్పు చేయడం ఎంతో శుభపరిణామం. గతంలో ధనిక విద్యార్థులు, పట్టణ విద్యార్థులు ఉపయోగించే ఆన్‌లైన్ తరగతులవైపు డిజిటల్ క్లాస్ వైపు గ్రామీణ విద్యార్థులు, పేదవిద్యార్థులు ఎంతో ఆశగా ఎదురుచూసేవారు. వాళ్లు కూడా టెక్నాలజీని నేర్చుకుని ఉపయోగించాలని కలలుకనే పరిస్థితి ఉండేది. నేడు మన రాష్ట్ర ప్రభుత్వం ఆ కలలను సాకారం చేయడానికి ఎక్కడో మారుమూల ప్రాంతాలలోఉన్న పాఠశాలలను సైతం ఆధునీకరించి తరగతి గదిలో ఐఎఫ్‌పి బోర్డులను ఉపయోగించుకునే అవకాశం అందుబాటులోకి తీసుకొచ్చింది. అంతేకాకుండా విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసి వాటి ద్వారా విద్యార్థులు టెక్నాలజీ నేర్చుకుని ఆన్‌లైన్ తరగతులను అందిపుచ్చుకుంటున్నారు అంటే కేవలం రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్కరణలో చేసిన ఒక గొప్ప విధానపరమైన రూకల్పన అని చెప్పవచ్చు. డిజిటలైజేషన్‌లో భాగంగా ప్రతి మారుమూల ప్రాంతంలో ఉన్న చిన్న పాఠశాలలకు సైతం డిజిటల్ తరగతులను అందించేందుకు సుమారుగా 45వేల పాఠశాలలకు ఫైబర్ నెట్ కనెక్షన్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేసింది. ఫైబర్ కనెక్టివిటి, ఇంటర్నెట్, ఉపగ్రహాల ద్వారా డిటిహెచ్ విస్తరణ సహాయంతో డిజిటల్ విద్యారంగం నవ్యపదంలో పయనిస్తుంది. ఎంత చదువుకున్నా టెక్నాలజీ తెలియకపోతే వారిని నిరక్షరాస్యులతో సమానంగా చూసే యుగంఇది. అలాంటి సమస్య రాకుండా టెక్నాలజీ, డిజిటల్ యుగంలో దూసుకెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, వారికి బోధించే ఉపాధ్యాయులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన టాబ్స్‌లను పంపిణీ చేయడం కోసం సుమారుగా 685.87 కోట్ల రూపాయలు పేద విద్యార్థుల కోసం విద్యాభివృద్ధి కోసంఖర్చు చేసింది. రాబోవు రోజుల్లో ఈ బడ్జెట్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదంతా భవిష్యత్ తరానికి పెట్టుబడిగా చెప్పవచ్చు. డిజిటలిజంలో విద్యను అందించేందుకు దాదాపు 1.34 లక్షల మంది ఉపాధ్యాయులకు తరగతి గదిలో టెక్నాలజీని ఉపయోగించే విధానంపై ప్రత్యక్ష శిక్షణ ఇస్తున్నారు. అంతేకాకుండా అన్ని తరగతులకు సంబంధించిన ఉపాధ్యాయులకు సైతం ఆన్‌లైన్ ద్వారా దీక్ష యాప్‌లో కూడా కొన్ని రకాల కంటెంట్‌కు సంబంధించిన ట్రైనింగ్ ఇస్తూనే ఉంటారు. ●

# ప్రజావాక్కు

## ఓటు రాజకీయాలు

రెండువేల పద్నాలుగుకి ముందు గ్యాస్ సిలిండర్ ధర 400 రూపాయలు ఉండేది. బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక దాని ధర పెరిగి పెరిగి 1200 రూపాయలు అయింది. రాఖీ పండగ సందర్భంగా మోడీ మహిళలకు ఇస్తున్న కానుక అంటూ బండ ధరను 200 రూపాయలు తగ్గించి వెయ్యికి అందిస్తున్నారు. ఇదీ ఎక్కువే కదా! ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు జరగవలసి ఉంది కాబట్టి ఈ మాత్రమైనా తగ్గించారు. లేకుంటే ఈ తగ్గుదలా ఉండేది కాదు. మరోవంక లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభ ఎన్నికలు ఏకకాలంలో జరిపితే తమకే విజయావకాశాలు అధికంగా ఉంటాయనే ఉద్దేశ్యంతో జమిలి ఎన్నికల ప్రతిపాదన తెచ్చింది.ప్రతిపక్షపార్టీలు బలపడక ముందే ఎన్నికలు నిర్వహించాలని తొందరపడుతోంది. గతంలో కూడా ఎన్నికలుజరిగే ముందు పుల్వామా సంఘటన చోటు చేసుకుంది. దాన్ని ప్రచారం చేసుకుని లబ్ధి పొందింది. తన స్వార్థ ప్రయోజనాలకోసమే బిజెపి పనిచేస్తుంటుందని చెప్పడానికి ఈ చర్యలే ఉదాహరణ.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## నినాదంగానే మిగిలిన నిరుద్యోగం

ఏడు దశాబ్దాల స్వాతంత్ర్య భారత్‌లో పేదరికం, నిరుద్యోగ నిర్మూలన ఒక నినాదంగానే మిగిలిపోయింది. పేదరికం నిరుద్యోగం పరస్పర ప్రభావిత అంశాలు. పేదరికం, నిరుద్యోగానికి దారితీస్తేనిరుద్యోగం పేదరికాన్ని విస్తృతపరుస్తుంది. నిరుద్యోగ యువత సామాజిక అశాంతికి దారితీయడం శోచనీయం. దేశ యువత నిరాశ నిస్పృహల్లో చిక్కుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు యువతను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకునే సంస్కృతి మారాలి. ప్రతి రాజకీయ పార్టీయువత సాధికారిత సాధనదిశగా శిక్షణ అవగాహన చైతన్య సదస్సులు,నిర్వహించి యువతను తీర్చిదిద్దాలి. ప్రభుత్వభృతి పెన్షన్‌మీద ఆధారపడేవిధానాలకు స్వస్తి పలకాలి.

-ఎన్. కనకయ్య, హైదరాబాద్

## దొరికేంతవరకే దొరలు

చిదంబరం,మనీష్ సిసోడియా, రేవంత్, జగన్, తాజాగా చంద్రబాబు వీరంతాసెలబ్రెటీలు.సమాజంలో పేరు ప్రఖ్యాతులు ఉన్నవారు. ఇలాంటి వారి వద్దకు వెళ్లవలసిన అవసరం పోలీసులకి ఎందుకుఉంటుంది. ఏఆధారాలు లేకుండా అదుపులోకి ఎందుకు తీసుకుంటారు. అనవసరంగా పెద్ద మనుషుల వరకు వెళ్లి వారు తమ డిపార్టుమెంటుకి చెడ్డపేరు ఎందుకుతెచ్చుకుంటారు. అని కనీసపు ఆలోచన చేయకుండా అందరు పోలీసులనే తప్పుపడుతుంటారు.

-శ్రీవిద్య, హైదరాబాద్

## మహిళాబిల్లు చరిత్రాత్మకం

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 22 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'నారీ శక్తి వందన్ అధినీయం'కు లోక్‌సభ ఆమోదం తెలపడం చారిత్రాత్మకం.మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభ ఏకగ్రీవంగా ఆమోదించడం దేశ చరిత్రలోనే సంచలన మార్పుగా అభివర్ణించవచ్చు. రాజ్యాంగ సవరణ బిల్లుకు సంబంధించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 368(2) ప్రకారం ఈబిల్లు ఆమోదం పొందడం దీని ప్రకారం సభలోని మొత్తం సభ్యులు మూడింట రెండోవంతు మంది మద్దతు తెలపాల్సి ఉండగా 454మంది ఎంపిలు అనుకూలంగా ఇరువురు ఎంపిలు వ్యతిరేకంగా ఓటు వేయడం సుమారు ఎనిమిది గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన చర్చలో 60 మంది ఎంపిలు పాల్గొని అందులో 27మంది మహిళా ఎంపిలు పాల్గొని బిల్లుపై అధికార విపక్షసభ్యులు, విమర్శలు, వాదోపవాదాలు జరిగి ఎట్టకేలకు ఈబిల్లు పాస్ అయింది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## అనవసర రాద్ధాంతం

రాజకీయ నాయకుడు ఎవరైనా అరెస్టు అవగానే జరగరానిదేదో జరిగిపోయినట్టు బ్రహ్మాండంబద్దలైపోయినట్టు మా నాయకుడిని అరెస్టు చేయడం అన్యాయం. అక్రమం అంటూ గొడవ చేయడం హింసకు పాల్పడటం పాలక పార్టీ వారే పనిచేస్తారంటూ నెపం వారిపై నెట్టేయడం రాజకీయ పార్టీల వారికి మామూలైపోయింది. జగన్‌అరెస్టు అయినప్పుడు కూడా ఇలానే జరిగింది. ఆయనపై కక్షగట్టి అరెస్టు చేయించారని అప్పట్లో జగన్ అభిమానులు రెచ్చిపోయి విధ్వంసం సృష్టించారు. కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై చంద్రబాబు నాయుడే జగన్‌ను అరెస్టు చేయించారని వారిని బూతాతిట్టుకున్నారు.శాపనార్థాలుపెట్టారు.ఇప్పుడు చంద్రబాబువిషయంలోను అలానే జరుగుతోంది. చంద్రబాబు అరెస్టుకు జగనే కారణమంటున్నారు. అందరూ ఆయన్నే నిందిస్తున్నారు. ఎవరు కరెక్ట్? ఎవరు రాంగ్? ప్రజలు ఎవర్ని నమ్మాలి?

-మిథునం, హైదరాబాద్

## మినీ బస్‌డిపోలు ఏర్పాటు చేయాలి

రెండుతెలుగురాష్ట్రాల్లో మినీబస్‌డిపోలు ఏర్పాటు చేయాలి. మినీ డిపోలుంటే బస్సులకు ఇంధనం మార్చుకోవడానికి, టిక్కెట్ మిషన్‌లు మొరాయిస్తే మార్చుకోవడానికి అవకాశం కూడా ఉంటుంది.పాలకులు ఇచ్చినవాగ్దానాలలో మినీ బస్ డిపోలుకూడాఉన్నాయి.సత్వరం మినీబస్‌డిపోలు ఏర్పాటుకు సంబంధిత అధికారులతో ప్రతిపాదనలు తీసుకొని నిర్మితమయ్యే విధంగా చూడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఛైర్మన్‌జీ! మీ కుర్చీ చాలా విశేషమైనది!

## ధన్‌ఖడ్‌పై జయాబచ్చన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 22:** మహిళా కోటా బిల్లుపై ఎగువసభలో జరిగిన చర్చసందర్భంగా సమాజ్‌వాదీ పార్టీ ఎంపి జయాబచ్చన్ ఛైర్మన్‌జగదీప్ ధంకర్‌పైఆసక్తికరమైన చర్చ నడిచింది. బిల్లుపై మాట్లాడుతూ జయాబచ్చన్ సార్ మీకుర్చీ చాలా ఆసక్తికరమైన కుర్చీ అని అన్నారు. మీరు ఎందుకు వెనక్కి వచ్చి ఇక్కడ సుదీర్ఘంగా కూర్చున్నారో నాకు ఇప్పుడు తెలిసింది. ఈరోజు ఏదయినా మంచి జరిగింది అంటే అది మీ కుర్చీవల్లనే అని ఆమె పేర్కొన్నారు. కొందరు మహిళా ఎంపిలకు కూడా అవకాశం ఇచ్చి అధ్యక్షస్థానంలో ఉండి సభను నడిపించే ఛాన్స్ ఇవ్వడంని ధంకర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత ప్యానెల్ వైస్‌ఛైర్ పర్సన్లతోపాటు 13 మంది ఎంపిలు ధన్‌కర్‌తోపాటే సభా కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఇదేవిధానం కొనసాగాలని, అయితే కంటితుడుపుగా కాకుండా ఇదే తీరు కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు. లేనిపక్షంలో ఈ సభలోని మహిళలు మీపై ప్లాస్టిక్ సర్జన్‌ముద్రవేస్తారని ఛలోక్తి విసిరారు. దీనికి ధంకర్‌కూడా తక్కువేమీ తినలేదు. మీఫైర్‌పవర్ నాకు తెలుసుగా అంటూ బదులిచ్చారు. రాజ్యసభలో మహిళాకోటా బిల్లు ముందురోజు క్లియర్ అయింది.



# ఉదయనిధికి సుప్రీం నోటీసులు



**చెన్నై, సెప్టెంబరు 22:** తమిళనాడు ముఖ్యమంత్రి కొడు కు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై కొన్ని వ్యాఖ్య లు చేశారు. అంటురానితనం పోవాలంటే సనాతన ధర్మం నాశనం కావాలని స్పష్టం చేశారు. దీనిపై దేశవ్యాప్తంగా పలువురు ఆందోళన చేశారు. ఉదయనిధిపై ఎఫ్ఐఆర్ నమోదుచేయాలంటే సుప్రీం కోర్టును ఆశ్రయించారు. పిటిషన్ను స్వీకరించిన తమిళనాడు ప్రభుత్వం ఉదయనిధి స్టాలిన్ నుంచి సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీచేసింది. న్యాయమూర్తులు అనిరుద్ధ బోస్, బేల ఎమ్ త్రివేదిలతో కూడిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి, ఉదయనిధికి నోటీసులు జారీచేసింది. పిటిషనర్లకు మొదట దశలో అధికార పరిధి గత హైకోర్టుకు ఆశ్రయించే అవకాశం ఉందని పేర్కొన్నారు. మీరు హైకోర్టుకు వెళ్లండి. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మీ ప్రార్థన. మీరు మమ్మల్ని పోలీసు స్టేషన్‌గా మారుస్తున్నారు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిటిషన్‌లో అభ్యర్థించిన విధంగా ఆర్డర్‌ను ఆమోదించడానికి హైకోర్టుకు సమాన సామర్థ్యం ఉందని పేర్కొంది. అయితే పిటిషనర్ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది, ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన కొన్ని విషయాలు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని సూచించారు. రాష్ట్రమే ఫలానా మతానికి వ్యతిరేకంగా విరుచుకుపడినప్పుడు, పిల్లలను ఒక నిర్దిష్ట మతానికి వ్యతిరేకంగా మాట్లాడమని బలవంతం చేసినప్పుడు, సుప్రీంకోర్టు మాత్రమే పరిష్కారమని వాదించారు. రాజ్యాంగబద్ధమైన అధికార యంత్రాంగం మతపరమైన భావాలను రెచ్చగొట్టే కేసు అని, అందువల్ల సుప్రీంకోర్టు రావాల్సి వచ్చిందని సీనియర్ న్యాయవాది అన్నారు. ఉదయనిధి తన వివాదాస్పద వ్యాఖ్యలపై పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు దాడి చేయడంతో, అతడి వ్యాఖ్యలు భారీ రాజకీయ వివాదానికి దారితీసినప్పటికీ, మంత్రి తర్వాత అతను తన మాటలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.

# అరుణాచల్ అథ్లెట్లకు వీసాలు నిరాకరించిన చైనా

## ఆగ్రహించిన భారత్, కేంద్ర క్రీడలమంత్రి పర్యటన రద్దు



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 22:** చైనాలో జరగనున్న 19వ ఆసియా క్రీడలకు సంబంధించి భారత్‌కు చెందిన క్రీడాకారులపై చైనా వివక్ష చూపుతున్నది. అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన అథ్లెట్లకు వీసాలతోపాటు అక్రిడిటేషన్‌ను నిరాకరించినట్లు తేలింది. దీనిపై తాజాగా భారత్ స్పందించింది. క్రీడాకారులను అడ్డుకునేందుకు చైనా ఉద్దేశ్యపూర్వకంగానే ఈచర్యలకు దిగిందని చెపుతూ అధికారికంగా నిరసన తెలిపింది. అంతేకాకుండా కేంద్రక్రీడలమంత్రి అనురాగ్‌ఠాకూర్ చైనా పర్యటన కూడా రద్దుచేసుకున్నట్లు వెల్లడించారు. భారత విదేశాంగశాఖసైతం మంత్రిపర్యటన రద్దుచేసుకున్నట్లు ధృవీకరించింది. చైనాలోని హ్యాంగ్‌జౌలో జరుగుతున్న 19వ ఆసియా క్రీడల ప్రవేశానికి భారత్‌కు చెందిన కొందరుక్రీడాకారులకు అక్రిడిటేషన్ నిరాకరించినట్లుప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఉద్దేశ్యపూర్వకంగానే భారత క్రీడాకారులపై చైనా ఈ వివక్ష చూపిస్తోందని క్రీడా వర్గాలు ధ్వజమెత్తాయి. స్థానికత, వర్గం ఆధారంగా తమ పౌరులను భిన్నంగా చూడటాన్ని భారత్ తిరస్కరిస్తోంది. అరుణాచల్‌ప్రదేశ్ ఎల్లప్పుడూ భారత్‌లోభాగమే అని భారత విదేశీ వ్యవహారాలశాఖ కార్యదర్శి అరిందమ్ బాగ్చిపేర్కొన్నారు. భారత క్రీడాకారులపై ఉద్దేశ్యపూర్వకంగానే ఈచర్యలకు దిగుతోందని, బీజింగ్‌లోకూడా భారత్ నిరసన తెలిపింది. నిబంధనలు ఉల్లంఘించడమేనని, తనన రపయోజనాలకోసం అవసరమైన చర్యలు తీసుకునే హక్కు భారత్‌కు ఉందని విదేశాంగశాఖప్రకటన విడుదలచేసింది. సరిహద్దులపరంగా పదేపదే కవ్వింపులకు పాల్పడుతున్న చైనా ఇటీవలే అరుణాచల్, ఆక్సాయ్‌చిన్‌లను తమ భూభాగంలో చూపుతూ విడుదలచేసిన మ్యాప్ వివాదాస్పదం అయింది. భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది.సరిహద్దు వివాదాలను మరింత రెచ్చగొట్టడమేనని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎలాంటి ఆధారాల్లేకుండా మ్యాప్‌లు ఎందుకు రూపొందించినట్లని ప్రశ్నించింది. దౌత్యమార్గాల్లో నిరసన వ్యక్తంచేసినా చట్టప్రకారమే చేసామంటూ చైనా తన చర్యను సమర్థించుకుంటోంది. ఇందుకు సంబంధించి ఆసియా ఒలింపిక్స్ కౌన్సిల్ ఎథిక్స్ ప్యానెల్‌ఛైర్మన్ వీజిఝాంగ్ వాదన మరోలా ఉంది..చైనాలో అడుగుపెట్టేందుకు భారత అథ్లెట్లకు వీసాలు ఇచ్చారని, ఆవీసాలను చైనా ప్రభుత్వం నిరాకరించిందనడం వట్టిదేనని అన్నారు. దురదృష్ట వశాత్తూ భారత అథ్లెట్లే ఆ వీసాలను తాము అంగీకరించేదిలేదని చెప్పారని విజిఝాంగ్ తెలిపారు.



# మహారాష్ట్రలో మళ్లీ వేడెక్కిన రాజకీయం

## శరద్‌పవార్ వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ వేసిన అజిత్ పవార్ వర్గం

ముంబయి, సెప్టెంబరు 22: మహారాష్ట్ర రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. ఎన్సీపి చీఫ్ శరద్ పవార్ వర్గం, అజిత్ పవార్ వర్గం ఒకదానిపై మరొకటి అనర్హత పిటిషన్లు దాఖలు చేశాయి. కొందరు ఎమ్మెల్యేలు ఇంకా శరద్ వర్గానికి మద్దతుగా నిలుస్తుండటంతో అజిత్ వర్గం ఈ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. అజిత్ పవార్ క్యాంపుకు మద్దతు పలుకుతున్న 41 మంది ఎమ్మెల్యేలపై శరద్ పవార్ క్యాంప్ అనర్హత పిటిషన్ దాఖలు చేసిన వెంటనే అజిత్ వర్గం ఈ పిటిషన్ వేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పిటిషన్‌లో జయంత్ పాటిల్, జితేంద్ర అవహాద్, రోహిత్ పవార్, రాజేశ్ తోపే, అనిల్ దేశ్‌ముఖ్, సందీప్ క్షీర్‌సాగర్, మాన్సింగ్ నాయక్, ప్రజక్తా తన్‌పురే, రవీంద్ర భూసరా, బాలాసాహెబ్ పాటిల్ పేర్లను పేర్కొన్నారు. నవాబ్ మాలిక్, సుమన్ పాటిల్, అశోక్ పవార్, చేతన్ తుపూ పేర్లను మినహాయించారు.

# చైనాను అడ్డుకోవాలంటే భారత్‌తో సంబంధాలను బలపర్చుకోవాలి

**వాషింగ్టన్, సెప్టెంబరు 22:** రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిత్వ రేసులో ఉన్న భారత సంతతి వ్యాపారవేత్త వివేక్ రామస్వామి భారత్‌తో సంబంధాలపై కీలక వ్యాఖ్యలుచేశారు. భారత్ వంటి దేశాలతో సంబంధాలను పెంపొందించేందుకు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. చైనా నుంచి అమెరికా వాణిజ్య స్వాతంత్ర్యం పొందాలంటే భారత్, ఇజ్రాయెల్, బ్రెజిల్, చిలీ వంటి దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని వివేక్ రామస్వామి చెప్పినట్లు న్యూయార్క్ ఓ కథనంలో పేర్కొంది. చైనా ఆధిపత్యాన్ని అడ్డుకునేందుకు ఆయన నాలుగు అంశాలతో ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించింది. అమెరికా ఫార్మా రంగం చైనాపై ఆధారపడడాన్ని తగ్గించేందుకు భారత్, ఇజ్రాయెల్‌తో సంబంధాలను విస్తరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. కంప్యూటర్ చిప్స్ తయారీ కోసం ఉపయోగించే లిథియం వంటి ఖనిజాల దిగుమతి కోసం చైనాకు బదులుగా భారత్, బ్రెజిల్, చిలీ వంటి దేశాలను ఆశ్రయించాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీ కోసం ఉపయోగించే ఖనిజాల కోసం అమెరికా అధికంగా చైనాపైనే ఆధారపడుతోందని, ఫలితంగా ఎలక్ట్రిక్ వాహనాలపై అమెరికా అందించే సబ్సిడీలతో పరోక్షంగా చైనాకు లబ్ధి చేకూరుతుందని వివేక్ రామస్వామి తెలిపారు. దానికి బదులుగా ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీకి అవసరమైన మినరల్స్‌ను భారత్, బ్రెజిల్, చిలీ వంటి దేశాల నుంచి దిగుమతి చేసుకోవచ్చని సూచించారు. చిప్స్ తయారులో చైనా ఆధిపత్యాన్ని తగ్గించేందుకు జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలను పునర్వ్యవస్థీకరించు కోవాలని అభిప్రాయపడ్డారు. మరోవైపు రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం రేసులో వివేక్ రామస్వామి వేగంగా దూసుకెళుతున్నారు. ఇటీవల నిర్వ హించిన జీవోపీ పోల్స్‌లో ఆయన మూడో స్థానం నుంచి రెండో స్థానానికి ఎగబాకారు. అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం జరుగుతున్న రేసులో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 39శాతం మంది మద్దతుతో మొదటి స్థానంలో ఉండగా, 13 శాతం మంది మద్దతులో వివేక్ రామస్వామి రెండో స్థానానికి చేరుకున్నారు.


వివేక్ రామస్వామి

# భారత్, కెనడా వివాదం

# అమెరికా స్వరం మారుతోందా?

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో అమెరికా స్వరం మెల్లిగా మారుతోంది. తాజాగా అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సలీవాన్ మాట్లాడుతూ భారత్‌కు ప్రత్యేక మినహాయింపులు ఏమీ లేవని వ్యాఖ్యానించారు. దౌత్యవేత్తలతో ప్రైవేటుగా ఏం సంభాషణ జరిగిందో వెల్లడించను. కానీ ఈ విషయంలో మేము భారత్‌లోని అత్యున్నత స్థాయి దౌత్యవేత్తలతో టచ్‌లో ఉన్నాం. ఇక ముందు కూడా ఉంటాం. ఇది అమెరికాకు ఆందోళనకరం. మేము తీనరవంగా పరిగణించే విషయం. నిరంతరం దీనిపై సంప్రదింపులు చేస్తాం. ఈ విషయంలో భారత్‌కు ప్రత్యేకమైన మినహాయింపు లేదు అని పేర్కొన్నారు. భారత్‌తో సంబంధాలు బలోపేతం చేసుకునే క్రమంలో కెనడా వైపు బలంగా మాట్లాడటం లేదనే వాదనను అమెరికా ఎన్ఎస్ఎ సలీవాన్ తోసిపుచ్చారు. కెనడా ఆరోపణలను బైడెన్ కార్యవర్గం తీవ్రంగా పరిగణించిందని పేర్కొన్నారు. జి20లోనే నిజ్జర్ హత్యపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రస్తావించారని బ్రిటన్ పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ కథనం వెలువరించింది. ముఖ్యంగా ఆంగ్లో సాక్సన్ దేశాల సమూహమైన ఫైవ్ ఐస్ గ్రూప్‌లోని పలు సభ్యదేశాలు కూడా అదే సమయంలో తమ ఆందోళనను వ్యక్తం చేసినట్లు పేర్కొంది. వాస్తవానికి జి20 సదస్సు సందర్భంగా కెనడా, భారత్ ప్రధానుల మధ్య చర్చలు జరిగాయి. ఇవి ముగిసిన వెంటనే కెనడాలోని ఖలిస్థాన్ కార్యకలాపాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ భారత్ ప్రకటన వెలువరించింది. మరోవైపు నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందనడానికి బలమైన కారణాలున్నాయని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అన్నారు. ఆయన ఐక్యరాజ్యసమితిలోని కెనడా దౌత్య బృందంతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కెనడా వ్యక్తిని కెనడాభూమిపై చంపడంలో భారత్ పాత్ర ఉందని వ్యాఖ్యానించారు.



# యుపిలో మరో ఎన్‌కౌంటర్ - మహిళా కానిస్టేబుల్‌పై దాడి చేసిన నిందితుడు హతం

**లక్నో, సెప్టెంబరు 22:** ఉత్తరప్రదేశ్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. రైల్లో ఓ మహిళా కానిస్టేబుల్‌ను వేధించిన కేసులో ప్రధాన నిందితుడు శుక్రవారం పోలీసుల కాల్పుల్లో హతమయ్యాడు. గత కొంతకాలంగా పరారీలో ఉన్న అతడిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా, ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. కాల్పుల్లో మరో ఇద్దరు నిందితులు గాయపడినట్లు యుపి పోలీసులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. ఆగస్టు 30న సరయూ ఎక్స్‌ప్రెస్‌లో ఓ మహిళా కానిస్టేబుల్‌పై దాడి జరిగింది. సీటు విషయంలో ఆమెతో ఓ వ్యక్తి గొడవపడ్డాడు. అది కాస్త ఘర్షణగా మారి, నిందితుడు తన స్నేహితులతో కలిసి ఆమెను తీవ్రంగా గాయపర్చాడు. అనంతరం అయోధ్య స్టేషన్ రాగానే వారంతా రైలు దిగి పారిపోయారు. రైలు కంపార్ట్‌మెంట్‌లో రక్తపు మడుగులో స్పృహకోల్పోయి ఉన్న ఆ మహిళా కానిస్టేబుల్‌ను రైల్వే పోలీసులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి వాట్సప్‌లో వైరల్ అయిన వార్తలను సుమోటోగా స్వీకరించిన అలహాబాద్ హైకోర్టు, యుపి ప్రభుత్వం, రైల్వే పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితులను గుర్తించి, అరెస్టు చేయాలని యుపి పోలీసులను ఆదేశించింది. ఈ క్రమంలోనే దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక సమాచారం ఆధారంగా ప్రధాన నిందితుడిని అనీశ్ ఖాన్‌గా గుర్తించారు. అతడిని అరెస్టు చేసేందుకు అయోధ్యలో సోదాలు చేపట్టారు. పోలీసులను చూసిన అనీశ్, అతడి అనుచరులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో పోలీసులు ఎన్‌కౌంటర్ జరపాల్సి వచ్చింది. ఈ కాల్పుల్లో గాయపడిన అనీశ్, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మరో ఇద్దరు నిందితులు కూడా గాయపడినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఓ పోలీసుకు తూటా గాయాలయ్యాయని పేర్కొన్నారు.

# రమేష్ బిధూరి వ్యాఖ్యలపై స్పీకర్ ఆగ్రహం

## సంజాయిషీ నోటీసులు జారీచేసిన బిజెపి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** పార్లమెంటుప్రత్యేక సమావేశాల వేళ ఢిల్లీకి చెందిన బిజెపి ఎంపి రమేష్ బిధూరిచేసిన వ్యాఖ్యలు దురామరంరేపాయి. బహుజన్ షమాజ్‌పార్టీకిచెందిన ఎంపి డానిష్ ఆలీపై లోక్‌సభలో ఆయన చేసిన వ్యాఖ్యలను విపక్షాలు ఖండించాయి. ఆయనను సస్పెండ్‌చేయాలనికాంగ్రెస్ పార్టీ డిమాండ్‌చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాసైతం రమేష్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తంచేయగా బిజెపి ఆయనకు షోకాజ్‌నోటీసులు జారీచేసింది. చంద్రయాన్3 విజయంపై చర్చ సందర్భంగా బిదూరి బిఎస్పీ ఎంపి డానిష్ ఆలీని అభ్యంతరకర పదజాలంతో దూషించారు. ఈ వ్యాఖ్యలనను తర్వాత రికార్డులనుంచి తొలగించారు. బిదూరీ వ్యాఖ్యలపట్ల విపక్షాలు అభ్యంతరంవ్యక్తంచేసాయి. డానిష్ ఆలీగురించి బిదూరీచేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయం. ఇలాంటి పదజాలం గతంలో ఎప్పుడే లేదని, పార్లమెంటు కొత్తభవనం ఇలాంటి మాటలతోప్రారంభం కావడం బాధాకరమని బిదూరీ వ్యాఖ్యలు బిజెపి ఉద్దేశ్యాన్ని స్పష్టంచేస్తోందని, ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. ఓబిసిలను ముస్లింలను అవమానించడం బిజెపి సంస్కృతిలోభాగమని టిఎంసి ఎంపి మహువా మొయిత్రా అన్నారు. ముఎస్లిం ఎంపి పట్లబిజెపి ఎంపి రమేష్ బిదూరిచేసిన వ్యాఖ్యలను ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్‌యాదవ్ ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలతో దేశంలోని పార్లమెంటరీ సాంప్రదాయాలకు తిలదకాలిస్తున్నారని విమర్శలుచేసారు. ప్రధాని ఆదేశాలప్రకారమే పార్లమెంటులోప్రతిపక్ష ఎంపిపై బిజెపి సభ్యులు అసభ్యపదజాలం వినియోగించడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. ఎంపీ వ్యాఖ్యలపట్ల స్పీకర్ ఓంబిర్లా ఆగ్రహం వ్యక్తంచేసారు. భవిష్యత్తులో పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రక్షణమంత్రిరాజ్‌నాథ్‌సింగ్ విచారం వ్యక్తంచేసారు. తనపై చేసిన వ్యాఖ్యలను ప్రివిలేజ్‌కమిటీ పరిశీలనకు పంపించాలనికోరుతూ డ్యానిష్ ఆలీ లేఖరాసారు. అభ్యంతరకర పదజాలం వినియోగించడంపై బిజెపి బిదూరీకి షోకాజ్‌నోటీసులు జారీచేసింది. రమేష్ బిదూరి మాట్లాడుతునన సమయంలోనే పక్కనే ఉన్న బిజెపినేత హార్షవర్ధన్ నవ్వుతూ కనిపించడంకూడా విమర్శలకు తావిచ్చింది. దీనిపై ఆయన సోషల్‌మీడియా వేదికగా స్పందించారు. రమేష్ ఏంమాట్లాడారో తనకు సరిగా వినిపించలేదని, తనకు సంబంధం లేకపోయినా కావాలనే ఈ వివాదంలోకి లాగుతున్నారంటూ పోస్ట్‌చేసారు.



# సోర్స్‌కోడ్‌పై ఆడిట్ నిర్వహించాలని పిల్

## నిరాకరించిన సుప్రీం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో (ఇవిఎం) ఉపయోగించిన సాఫ్ట్‌వేర్‌పై ఆడిట్ చేయాలని దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు భారత సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు చూపించే ఆధారాలేవీ పిటిషనర్ సమర్పించలేదని పేర్కొంది. ఈవిఎం సోర్స్‌కోడ్‌పై ఆడిట్ నిర్వహించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం పరిశీలించింది. అనంతరం సదరు పిటిషన్‌ను కొట్టివేసింది.' ఎన్నికల నియంత్రణను కేంద్ర ఎన్నికల కమిషన్‌కు అప్పగించారు. అయితే ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలను పిటిషనర్ కోర్టుకు అందించలేదు. ముఖ్యంగా ఇవిఎంలపై అనుమానాలు కలిగించే ఏ సమాచారాన్ని ఇవ్వలేదు' అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. కొన్నేళ్ల క్రితం బ్యాలెట్ స్థానంలో తీసుకువచ్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోంది. అయితే వాటి పనితీరుపై కొందరు అనేక సందర్భాల్లో అనుమానాలు వ్యక్తంచేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఇవిఎంలలో ఉపయోగించిన సోర్స్ కోడ్‌పై ఆడిట్ చేపట్టాలని కోరుతూ సునిల్ ఆహ్యా అనే వ్యక్తి ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు.' సోర్స్ కోడ్ అనేది ఇవిఎంకు ఎంతో కీలకం. ఇది ప్రజాస్వామ్య మను గడకు సంబంధించింది' అని అందులో పేర్కొన్నారు. ఇదే విషయంపై ఆడిట్ నిర్వహిం చాలంటూ సుప్రీంకోర్టులో ప్రజాప్రయో జన వ్యాజ్యం దాఖలు చేయగా, అక్కడ చుక్కెదురయ్యింది.

# ట్రూడోకు షాక్.. పాపులారిటీలో ప్రతిపక్షనేత ముందజ

**ఒట్టావా, సెప్టెంబరు 22:** ఖలిస్థాన్ ఉగ్రవాది హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో భారత్‌తో వివాదం ముదురుతున్న వేళ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడోకు షాక్ తగిలింది. కెనడాలో ప్రధానిగా ఆయన పాపులారిటీ గణనీయంగా పడిపోయింది. ప్రధానిగా ప్రతిపక్ష నేత పియారీ పొయిలివ్రే వైపు దాదాపు 40 శాతం మంది కెనడా ప్రజలు మొగ్గుచూపుతున్నట్లు తేలింది. ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా జస్టిస్ ట్రూడో ఆయన కంటే వెనుకపడిపోయారు. కెనడాకు చెందిన ఒక సంస్థ నిర్వహించిన పోల్స్‌లో ఈ విషయం వెల్లడైంది. 2025లో కెనడాలో ఎన్నికలు జరగనున్నాయి. వీటిల్లో ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలున్నట్లు ఈ పోల్స్ చెబుతున్నాయి. ఈ యేడాది ప్రారంభంతో పోలిస్తే మరో ఐదు శాతం పియరీ పాపులారిటీ పెరిగింది. ట్రూడో పాపులారిటీ నిలకడగా 31శాతం వద్దే స్థిరపడింది. ఇక జస్టిస్ ట్రూడో ప్రభుత్వానికి ప్రస్తుతం మద్దతు ఇస్తున్న ఎన్‌డిపి నేత జగ్మీత్‌సింగ్ పాపులారిటీ కూడా నాలుగు శాతం పతనమైంది. ప్రస్తుతం ఆయనకు మద్దతు 26శాతం నుంచి 22శాతానికి తగ్గింది. అన్నింటి కంటే ముఖ్యంగా దాదాపు 60శాతం మంది ప్రజలు ట్రూడో పదవి నుంచి వైదొలగాలని కోరుకుంటున్నట్లు ఈ పోల్స్‌లో తేలింది. ప్రస్తుతం కెనడా ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సమస్యలతో కొట్టుమిట్లాడుతోంది. దీనికి తోడు అక్కడి ఆరోగ్య, గృహ రంగాల సమస్యల పరిష్కారంలో కూడా ట్రోడో ప్రభుత్వం విఫలమైంది. ఈ మూడు రంగాల్లో పియరీ వద్ద మెరుగైన ప్రణాళికలు ఉన్నట్లు పోల్స్‌లో పాల్గొన్నవారు చెబుతున్నారు. తాజాగా భారత్‌తో వివాదం విషయంలో ప్రతిపక్ష నేత పియరీ ఆచితూచి స్పందించారు. ప్రధాని ట్రూడో అన్ని సాక్ష్యాలు, వాస్తవాలతో ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎటువంటి సాక్ష్యాలు చూపించడం లేదని విమర్శించారు.

# ఉద్యోగం పోలీసు శాఖలో, విధులు ఉగ్రవాదంలో!



**శ్రీనగర్, సెప్టెంబరు 22:** ఉద్యోగమేమో పోలీసు శాఖలో..చేసేదేమో ఉగ్రవాదులకు సహకారం. ఒక డిఎస్పీ నిర్వాకమిది. జమ్మూకశ్మీర్ పోలీసు శాఖలో డిఎస్పీగా పనిచేస్తున్న షేక్ ఆదిల్ ముస్తాక్, ఉగ్ర ఆపరేటీవ్‌లకు సహకరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా అతడిపై దర్యాప్తు చేస్తున్న అధికారిని దీనిలో ఇరికించాలని యత్నించాడు. తాజాగా ముస్తాక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతడిని శ్రీనగర్‌లోని న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చి ఆరు రోజుల కస్టడీకి తీసుకొన్నారు. జులైలో పోలీసులు ఓ ఉగ్రవాదిని అరెస్టు చేశారు. అతడి ఫోన్‌ను విశ్లేషించారు. అనంతరం సదరు ఉగ్రవాదిని విచారించగా, డిఎస్పీ ఆదిల్ ముస్తాక్‌తో తాను నిరంతరం టచ్‌లో ఉన్నట్లు వెల్లడించాడు. చట్టం కన్ను గప్పడంలో అతడు తనకు సాయంచేసినట్లు ఉగ్రవాది వెల్లడించాడు. టెలిగ్రామ్ యాప్ ద్వారా ముస్తాక్ ఉగ్రవాదితో మాట్లాడడం, మెసేజ్‌లు చేయడం వంటివి చేసినట్లు సీనియర్ అధికారులు గుర్తించారు.' డిఎస్పీకి ఉగ్రవాదికి మధ్య 40 ఫోన్‌కాల్ సంభాషణలు జరిగాయి. అరెస్టును తప్పించుకోవడం, న్యాయసాయం పొందడంపై డిఎస్పీ అతడికి సలహాలు ఇస్తున్నాడు' అని ఈ కేసును దర్యాప్తుచేస్తున్న సీనియర్ అధికారి వెల్లడించారు. సదరు డిఎస్పీకి వ్యతిరేకంగా టెక్నికల్ సాక్ష్యాలతో పాటు నగదు ఎలా అతడి వద్దకు చేరిందనే అంశాలను కూడా సేకరించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈక్రమంలో ఉగ్ర నగదు సేకరణపై దర్యాప్తు చేస్తున్న అధికారినే కేసులో ఇరికించాలని ఆదిల్ యత్నించినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ యేడాది ఫిబ్రవరిలో ఉగ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.31 లక్షలు స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసులో ముజ్మిల్ జహూర్ అనే వ్యక్తి కీలకమని గుర్తించి వేట మొదలుపెట్టారు. మరో వైపు అరెస్టు అయిన వారిలో ఒక వ్యక్తి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌పై అవినీతి ఆరోపణలు చేసినట్లు ఆదిల్ ఓ ఫిర్యాదును సృష్టించాడు' అని దర్యాప్తు అధికారి పేర్కొన్నారు. లష్కరే తొయిబాకు నిధులు సేకరించే ముజ్మిల్ జహూర్‌తో డిఎస్పీ ఆదిల్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. అతడిని ఆదిల్ అరెస్టు నుంచి తప్పించినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఉగ్రవాదుల నుంచి డిఎస్పీ రూ.5 లక్షలు సొమ్ము తీసుకొన్నట్లు తేలింది. దర్యాప్తు అధికారులపైనే ఉగ్రవాదులు ఆరోపించినట్లు తప్పుడు ఫిర్యాదులను కూడా ఆదిల్ సృష్టించాడు. జులైలో ముజ్మిల్‌ను పోలీసులు అరెస్టు చేయడంతో అతడి విషయం వెలుగులోకి వచ్చింది.

# మహిళాకోటా బిల్లును తక్షణమే అమలుచేయాలి

## ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 22:** మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలుచేయాలని వాయనాడు ఎంపి, ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ డిమాండ్‌చేసారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసుకున్న ప్రభుత్వం అమలుకు మాత్రం జనాభా గణన, పునర్విభజన లింకులు జతచేసిందని ఆయన ఆరోపించారు. మహిళాకోటా బిల్లు వాయిదాకు ఈ రెండూ ఒక సాకుగా బిజెపి, ఎన్డీయే ప్రభుత్వానికి లభించిందని ఆయన స్పష్టంచేసారు. ఈ కసరత్తు మొత్తం కేవలం ఎన్నికలకోసమేనని, వెంటనే అమలుచేసి బిజెపి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. విపక్షం ఈ బిల్లును ఒక ఆటపట్టించే భ్రమగా మాత్రమే ఉందని దుయ్యబట్టింది. ఈ బిల్లుద్వారా మహిళలకు లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో 33శాతం సీట్లను కేటాయించాల్సి ఉంటుంది. బిల్లును తనకు అనుకూలంగా మార్చుకునేందుకు వీలుగా జనాభాగణన, పునర్విభజన సాకులు తెస్తోందని ఇండియా కూటమినేతలు విమర్శించిన సంగతి తెలిసిందే.

# జైలును నైట్‌క్లబ్, ఆటస్థలం, జూగా మార్చేసిన ముఠా

## వెనిజులాలోని టోకోరన్ జైలుపై 11వేల మంది పోలీసుల దాడి

**వెనిజులా, సెప్టెంబరు 22:** వెనిజులాలోని ఓ జైలు నుంచి పెద్ద ఎత్తున బిట్‌కాయిన్, మైనింగ్ మెషీన్లు, రాకెట్ లాంచర్లు బయటపడడం సంచనలమైంది. జైలు గదిని ఆటస్థలంగా, నైట్ క్లబ్‌గా, జూగా మార్చేసిన ముఠా నుంచి వీటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 11వేల మంది పోలీసులు, సైనికులు ట్యాంకులు, సాయుధ వాహనాలతో పెద్ద టోకోరన్ జైలుపై గురువారం దాడిచేసి తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. ఈ ఆపరేషన్‌లో ఓ సైనికుడు మృతి చెందాడు. యేడాదికిపైగా ప్లాన్ చేసి ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు అంతర్గత, న్యాయశాఖ మంత్రి రెమిగియో సెలబాలస్ తెలిపారు. జైలు గది నుంచి స్నిపర్ రైఫిల్స్, పేలుడు పదార్థాలు, రాకెట్ లాంచర్లు, గ్రేనేడ్లతో పాటు కొకైన్, గంజాయి, ఖరీదైన దిచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. అంతేకాకుండా ఖైదీలతో కలిసి ఉంటున్న వారి భార్యలు, గార్ల్‌ఫ్రెండ్స్‌ను బయటకు పంపినట్లు పేర్కొన్నారు. జైలు నుంచి స్వాధీనం చేసుకున్న వాటిని బయట మీడియాకు ప్రదర్శించారు. అందులో బకెట్ల కొద్దీ బులెట్లు, మెషీన్ గన్ బులెట్ బెల్టులు, క్రిప్టో కరెన్సీల బిట్‌కాయిన్లు తయారు చేసే మిషన్లు వంటివి ఉన్నాయి. అలాగే టివిలు, మైక్రోవేవ్‌లు, ఎసిలు ఉన్నాయి. వాటిని చూసిన మహిళలు అవన్నీ తమవేనని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంతేకాకుండా జైలును జూలా మార్చేశారని, ఖైదీలు నిప్పు అంటించడంతో కొన్ని జంతువులు చనిపోయినట్లు మంత్రి తెలిపారు.

# హిజాబ్‌ను కాదంటే పదేళ్ల జైలు శిక్ష



**రియాద్, సెప్టెంబరు 22:** ఇస్లాం సంప్రదాయం ప్రకా రం బహిరంగ ప్రదేశాల్లో హిజాబ్ ధరించేందుకు విముఖత వ్యక్తం చేసే మహిళలకు, ఇందుకు మద్దతు తెలిపేవారికి భారీ శిక్షలు విధించేలా ఇరాన్ పార్లమెంటు బిల్లును ఆమోదించింది. దీని ప్రకారం గరిష్టంగా పదేళ్ల వరకు జైలుశిక్ష విధించే అవకాశముంది. హిజాబ్ ధరించని మహిళలకు సేవలందించే వ్యాపారులకు సైతం ఈ చట్టం వర్తిస్తుంది. గతేడాది హిజాబ్ వివాదం కారణంగా పోలీస్ కస్టడీలో మృతి చెందిన మహసా అమిని (22) ఘటనకు సరిగ్గా ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఇరాన్ ఈ బిల్లును తీసుకు రావడం గమనార్హం. ఈ బిల్లు రాజ్యాంగ పరిరక్షకులుగా పనిచేసే మతాధికార సంస్థ గార్డియన్ కౌన్సిల్ అంగీకారం పొందాల్సి ఉంది. ఈ అంగీకారం కూడా పొందాక ప్రాథమికంగా మూడేళ్లపాటు బిల్లు అమలులోకి వస్తుంది.

# భారత్‌లో ప్రజాస్వామ్య దాడిపై చాలా మంది పోరాడుతున్నారు - ఓస్లో విశ్వవిద్యాలయంలో రాహుల్ వ్యాఖ్యలు



**ఓస్లో, సెప్టెంబరు 22:** నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్‌లోని ప్రజాస్వామ్యానికి సంబంధించి ప్రతి ఒక్కటీ మార్పునకు గురయ్యాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఇప్పుడు బలహీన పడుతోందని, జనాభాలో ఎక్కువ మందిని మాట్లాడటానికి అనుమతించడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం తీవ్ర దాడికి గురవుతున్నప్పటికీ దేశం దానిని రక్షించుకుంటోందని అన్నారు. ఆ రక్షణ కనుక ఆగిపోయినప్పుడు భారత్ ఇక ప్రజాస్వామ్య దేశం కాదని తాను చెబుతానని పేర్కొన్నారు. మన ప్రజాస్వామ్య నిర్మాణంపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా ఇప్పటికీ చాలా మంది పోరాడుతున్నారని, అదింకా ముగియలేదని, తాము గెలుస్తామని భావిస్తున్నట్లు రాహుల్ చెప్పుకొచ్చారు. ఈ నెల మొదట్లో నార్వేలోని ఓస్లో విశ్వవిద్యాలయంలో రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యల వీడియోను కాంగ్రెస్ పార్టీ నిన్న విడుదల చేసింది. ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తలపైనా రాహుల్ స్పందించారు. ఇండియా పేరు భారత్‌గా మారిందని విపక్ష ఇండియా కూటమి కూడా పేరు మార్చుకుంటే, అప్పుడు ప్రధాని మరోమారు దేశం పేరును మారుస్తారని ఎద్దేవా చేశారు.

# సింహాల పల్లకీపై గణనాథుని ఊరేగింపు

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** మండలంలోని లక్కవరంలో వినాయక చవితి పురస్కరించుకుని శుక్రవారం 5వ రోజు కావడంతో సొసైటీ దగ్గర ఉన్న శ్రీవిఘ్నేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణపతిని అంగరంగ వైభవంగా సింహాల పల్లకీపై ఉత్సవ కమిటి ఊరేగించింది. బూరల శబ్ధాలు, డప్పుల దరువులు, తీన్మార్ నృత్యాలతో సింహాల పల్లకీపై గణనాథుని ఊరేగింపు లక్కవరం ప్రజలను ఆకట్టుకుంది. ఎంతోకాలంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న కళాకారులను ఉత్సవ కమిటి సన్మానించింది.



# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# రోడ్లు డ్రైనేజీ సమస్యలు ఎక్కువ

## కాళ్ల మండలంలో కలెక్టర్

## జగనన్నకు చెబుదాములో 19 అర్జీలు

కాళ్ళ: సెప్టెంబరు 22 ప్రభాతవార్త : జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు ... శుక్రవారం కాళ్ళ మండలం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి "జగనన్నకు చెబుదాం " ( స్పందన ) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాళ్ళ మండల పరిధిలో ఉన్న గ్రామ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి తో కలిసి స్వీకరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ సాధారణంగా ప్రతి సోమవారం జిల్లా ప్రధాన కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం స్పందన కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతివారం బుధ, శుక్రవారాలలో రెండు రోజులపాటు మండల కేంద్రాలలో స్పందన నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ రోజు స్వీకరించిన అర్జీలలో కొన్ని ఇలా ఉన్నాయి ...ఏ దొడ్డనపూడి గ్రామ నివాసి జె.పోతురాజు, మా గ్రామం 6 వేలు జనాభా ఉన్నారు. కనీసం డంపింగ్ యార్డు లేదు. ఏర్పాటు చెయ్యాలని కోరియున్నారు. ఏ కోలనపల్లి గ్రామ నివాసి. సిహెచ్ ఏసురాజు. కాళ్ళ నుండి ఆకివీడు వెళ్ళే రహదారి గోతులుమయంగా ఉంది. విద్యార్థులకు, రోగులకు ఆకివీడు వెళ్ళుటకు చాలా ఇబ్బందిగా ఉంది. చర్యలు తీసుకో గలరు. ఏ బొండాడ పేట గోళ్ళ వెంకట సత్యనారాయణ గ్రామ సర్పంచి. జువ్వలపాలెం టు సీసలి మురుగు డ్రైన్లో వ్యర్థాలను తొలగించండి.



లక్ష్మి. నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. నల్గురు కుటుంబ సభ్యులము. తెల్ల రేషన్ కార్డు దరఖాస్తు చేసుకున్నాను. చాలా కాలం అయ్యింది నాకు రేషను కార్డు మంజూరు చెయ్యండి. ఏ దొడ్డనపూడి గ్రామ నివాసి. యస్ సుధీర్. వర్షం వస్తె మా గ్రామ రహదారులు మునిగిపోయి మోకాలు లోతు నడవాలి. డ్రైనేజీ సమస్య పరిష్కారం చెయ్యండి. ఏ ఏలూరుపాడు గ్రామ నివాసి. సైపు రామకృష్ణ. మా గ్రామ ఉన్నత పాఠశాల మనబడి నాడు – నేడు పనులుపై విచారణ చెయ్యాలని కోరారు. శుక్రవారం నిర్వహించిన కాళ్ళ మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 19 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీవో దాసి రాజు, డి యల్ డి ఓ కెసిహెచ్ అప్పారావు, డిఎస్పీ బి.శ్రీనాథ్, వివిధ శాఖలు జిల్లా అధికారులు, తహశీల్దార్ టిఏ కృష్ణా రావు, యంపిడివో డా.జి. స్వాతి, యంపిపి పెనుమత్స శిరీష, జడ్పీటిసి సభ్యులు పచ్చిగోళ్ళ సోమేశ్వర రావు, కాళ్ళ సర్పంచి బందా విజయ. పాల్గొన్నారు.

# వర్షం జోరు...



- ఏలూరు పశ్చిమ జిల్లాల్లో కుండపోత వాన
- పొంగుతున్న డ్రైనేజీలు
- వర్షంతో పెరిగిన జ్వరాల భయం



ఏలూరు పశ్చిమ జిల్లాల్లో పలు ప్రాంతాల్లో వర్షం జోరుగా పడింది శుక్రవారం ఉదయం నుండి వర్షం కుండపోతుగా కురిసింది . పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. మురుగు కాలువలు పొంగుతున్నాయి. మరోవైపు గోదావరి నీటిమట్టం కూడా పెరగడంతో పైనుండి గోదావరి కి వర్షపు నీరు వరదగా తోడైంది. గోదావరి శివారు ప్రాంతాలలో మురుగు కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి వర్షం కారణంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బంది కలిగింది .మార్కెట్లో వెలవెల పోయాయి. నరసాపురంలో వర్షం కారణంగా మెయిన్ మార్కెట్ కాలువలా మారింది. మున్సిపల్ కమిషనర్ వెంటనే డ్రైనేజీలో చెత్త తీయించేందుకు చర్యలు చేపట్టారు. భారీ వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలిచిపోయింది. పాలకొల్లు భీమవరం వీరవాసరం తణుకు తాడేపల్లిగూడెం ప్రాంతాల్లో వర్షం జోరుగా పడింది. దీంతో జనజీవనం చిన్న భిన్నం అయ్యింది. వర్షం కారణంగా పల్లెల్లో పరిస్థితి దయనీయంగా ఉంది జ్వరాలు జనాన్ని పీడిస్తున్నాయి. ప్రభాతవార్త.... నరసాపురం





# చంద్రబాబుపై పనికిరాని కేసులు పెట్టారు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై స్కిల్ డవలప్‌మెంట్ కేసులో అరెస్టు చేసిన జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు విమర్శించారు. మండలంలోని గుర్వాయిగూడెంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా తెలుగు యువత ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో దాసరి శేషు మాట్లాడుతూ చంద్రబాబుకు సెంట్రల్‌జైలులో కనీస సౌకర్యాలు లేవని ఆరోపించారు. చింతలపూడి నియోజకవర్గ నాయకుడు ఆకుమర్తి రామారావు మాట్లాడుతూ చంద్రబాబుపై జగన్ ప్రభుత్వం పస, దమ్ము, పనికి రాని కేసులు పెట్టి జైలుకు పంపడం దారుణమన్నారు. జగన్ రైతాంగాన్ని, నిరుద్యోగులకుత ఈవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. కోట్లాది రూపాయలు దోచుకున్న వారు బయట యధేచ్ఛగా తిరుగుతున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలే జగన్‌కు తగిన గుణపాఠం చెబుతారన్నారు. చంద్రబాబు తిరిగి సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. బొమ్మాజీ అనిల్ మాట్లాడుతూ చంద్రబాబుపై పెట్టిన కేసులన్నీ అక్రమమని పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థను మనమంతా గౌరవించాలని, చంద్రబాబుకు తప్పకుండా న్యాయం జరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు తిరిగి సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. సొంగా రోషన్‌కుమార్, పట్టణాధ్యక్షుడు రావూరి కృష్ణ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, ఘంటా సుధీర్, మండల తెలుగు యువత నాయకులు గోలి అనిల్, లాగు సురేష్, వంశీ, చేను ప్రసాద్, తెల్ల గొర్ల అంజి తదితరులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా పిఎంఇజిపి లబ్దిదారులకు

## రుణాలు మంజూరు చేయండి : కలెక్టర్

## -ఎంఎస్ఎంఇ పారిశ్రామిక వేత్తలకు రూ. 54.25 లక్షలు రాయితీ

**ప్రభాతవార్త-ఏలూరు :** జిల్లాలో పిఎంఇజిపి కింద లబ్దిదారులకు ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన బ్యాంకర్లు రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎల్డిఎంను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పిఎంఇజిపి కింది లబ్దిదారులకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు, జాప్యం చేయుడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రుణ మంజూరుకు నిర్ధేశించిన సమయానికన్నా ఎక్కువ రోజులు తీసుకుంటున్న బ్యాంకర్లను గుర్తించి వారితో శనివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఎల్ డిఎంను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పిఎంఇజిపితో పాటు సిసిఆర్సి కార్డులు కలిగిన కౌలు రైతులకు రుణాలు అందించే విషయంపై కూడా బ్యాంకర్లతో సమీక్షిస్తానని కలెక్టర్ చెప్పారు. ప్రతి గ్రామ పంచాయితీలో యువ కేంద్రాలు ఏర్పాటు చేసి యువతకు వృత్తి నైపుణ్యం తదితర అంశాలపై శిక్షణ అందించేందుకు ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులైన యువతను పంచాయితీ కార్యదర్శులద్వారా గుర్తించే ప్రక్రియను వెంటనే పూర్తిచేసి నివేదికను అందజేయాలని డిపిఓను కలెక్టర్ ఆదేశించారు. ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లిలో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు అవసరమైన భూమి వివరాలను 15 రోజుల్లో సమర్పంచాలని ద్వారకాతిరుమల తహశీల్దారును కలెక్టర్ ఆదేశించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు ఏర్పాటుకు అవసరమైన అవగాహన కల్పించేందుకు పారిశ్రామిక పాలసీ వాటి మార్గదర్శకాలను, ప్రోత్సహకాలను అన్ని తహశీల్దారు, ఎంపిడిఓ కార్యాలయాల్లో పోస్టర్లు, కరపత్రాలను అందుబాటులో ఉంచాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జియం ను కలెక్టర్ ఆదేశించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ కింద వివిధ పరిశ్రమల ఏర్పాటుకు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 129 ధరఖాస్తులు రాగా వాటిలో 149 ఆమోదం పొందాయని మరో 7 నిర్థిష్ట కాలపరిమితి పరిశీలనలో వున్నాయన్నారు. వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం కింద పెట్టుబడి రాయితీ వడ్డీ రాయితీ, విద్యుత్ రాయితీ, సెల్స్ టాక్స్ రాయితీ, స్టాంప్ డ్యూటీ రియింబర్స్మెంట్, ల్యాండ్ కన్వర్షన్ రియిబర్స్ మెంట్ కింద రూ. 54. 25 లక్షల రాయితీ సొమ్మును 8 మంది ఎంఎస్ఎమ్ఇ పారిశ్రామిక వేత్తలకు మంజూరుచేస్తూ సమావేశం ఆమోదించింది. సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం పి. యేసుదాసు, దళిత ఇండస్ట్రీయల్ అసోసియేషన్ సభ్యులు సిర్రా భరత్, ఎపిఐఐసి జెడ్ఎం బాబ్జి, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ సాల్మన్ రాజు, డిపిఓ టి. విశ్వనాథ్ శ్రీనివాస్, ఎల్ డిఎం నీలాద్రి, డిటిసి శ్రీహరి, మత్స్యశాఖ ఇన్చార్జి జెడి జివివి సత్యనారాయణ, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ వెంకటేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




# జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** ప్రజలకు మరింత ఆరోగ్యసేవలు ఉచితంగా అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఈ నెల 30 నుంచి ప్రారంభిస్తున్నట్టు కేఆర్.పురం ఐటీడీఏ పీవో ఎం.సూర్యతేజ తెలిపారు. శుక్రవారం బుట్టాయగూడెం మండలం నూతిరామన్నపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష యాప్ సర్వే ప్రక్రియను పీవో సూర్యతేజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బందికి పలు సూచనలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఈ నెల 15వ తేది నుంచి జరుగుతున్న సర్వేలో వైద్య సిబ్బందికి సహకరించిన వారికి ఉన్నఉ వ్యాధులను వారికి తెలియజేసి, వారి ఆరోగ్య పరిరక్షించుకోవాలన్నారు.



# ప్రతి ఒక్కరూ సమాజం పట్ల జాగృతితో మెలగాలి : కమిషనర్, ఎంహెచ్వోలు పిలుపు

ప్రభాతవార్త-ఏలూరు : ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రతి ఒక్కరూ సమాజం పట్ల జాగృతితో మెలగాలని ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, ఎంహెచ్ఓ మాలతిలు అన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏలూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అశోక్ నగర్ ప్రాంతంలోని మోతేవారి తోటలో గల నమస్తే పార్క్ లో ఇండియన్ స్వచ్ఛత లీగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహనా కలిగిస్తూ పార్క్ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా కమిషనర్, ఎంహెచ్వోలు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే ఆహ్లాదకర వాతావరణ ఏర్పడుతుందన్నారు. మన చుట్టూ ఉన్న ప్రదేశాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు. మనిషి వినియోగానంతరం వ్యర్ధ పదార్థాలను ఇష్టానుసారంగా రోడ్లపైన, డ్రైనేజీలలో పడవేయకుండా చెత్త పారవేసేందుకు కార్పొరేషన్ సిబ్బంది కేటాయించిన ప్రాంతంలోనే వ్యర్థాలను పారవేయాలని సూచించారు. ఆ విధంగా చేయడం వల్ల నగరం పరిశుభ్ర వాతావరణంలో ఇమిడి ఉండడంతోపాటు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బంది ఆయా వ్యర్థ పదార్థాలను డంపింగ్ యార్డ్ కు తరలించడం ద్వారా నగరంలో ఆరోగ్యకర వాతావరణం



ఏర్పడుతుందని ఇందుకోసం ప్రజలంతా స్వచ్ఛతపై దృష్టి సారించి నగరపాలక సంస్థకు సహకరించాలని కమిషనర్ వెంకటకృష్ణ, ఎంహెచ్ఓ మాలతీలు కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డ్ పర్యావరణ కార్యదర్శులు మరియు యువతీ, యువకులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం పీఎస్ ల్యాండ్ పనిచేసేదెప్పుడో...?

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌లోని ల్యాండ్ ఫోన్ 08821-225233 గత మూడు రోజులుగా పనిచేయకపోవడంతో స్టేషన్ పరిధిలోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఏ గ్రామం నుండైనా ఎవరైనా ఈ ల్యాండ్ ఫోన్‌కు కాల్ చేస్తూ ఉంటే క్షమించండి...మీరు సంప్రదించవలసిన నెంబరు ప్రస్తుతం స్విచాఫ్ అయి ఉంది కొంచెం సేపు అనంతరం తిరిగి డయల్ చేయండి అనే సమాధానం వస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇదే విషయాన్ని సంబంధిత పోలీసు వారి దృష్టికి ప్రభాతవార్త తీసుకురాగా, గత మూడు రోజుల నుంచి ఫోన్ పనిచేయడం లేదని, బిల్లు సకాలంలో కట్టనందున ఫోన్ పనిచేయడం లేదని తెలిపారు. ఇప్పటికైనా, జంగారెడ్డిగూడెం ఎస్సై,న సీఐ, డీఎస్పీ వంటి అధికారులు ఫోన్ బిల్లు చెల్లించేలాగా చర్యలు తీసుకొని, ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

## రాష్ట్రంలో పనిచేస్తున్న మున్సిపల్ పర్మినెంట్ ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులకు సమస్యలపై మున్సిపల్ కమిషనర్ రాంబాబుకు వినతి



చింతలపూడి ప్రభాతవార్త సెప్టెంబర్ 22....త్రం అందజేసిన కార్మికులు.... వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ పర్మినెంట్,ఔట్ సోర్సింగ్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల,డ్రైవర్ల,క్లాప్ డ్రైవర్ల, ఆఫీస్ సిబ్బంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ ఉసే లేకుండా మిన్నకున్నది. పర్మినెంట్ కార్మికుల జి పిఎఫ్ ఖాతాల తెరవింపుపై గానీ, సరెండర్ లీవుల ఎన్క్యాష్మెంట్ 2యేండ్లు దాటినా విడుదలపై ప్రభుత్వంలో చలనమే లేకున్నది. ఒకవైపు పెండింగ్ సమస్యలు ఆంజనేయుని తోక మాదిరి పెరుగుతూనే వున్నా ఉద్యోగ, కార్మికుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అనే విషయం ఈ వైసీపీ సర్కార్ విస్మరిస్తోంది. ఈనెల 21 నుంచి 27 వరకు రాష్ట్ర అసెంబ్లీ సేసన్స్ జరగనున్నాయి. బహుశా ఇవే చివరి సమావేశాలు కావచ్చు అని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ భావిస్తుందని ఈ సమావేశాల్లోనే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చింతలపూడి నగర కమిషనర్ గారి ద్వారా జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తో ర్లపాటి బాబు తెలిపారు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏఐటీయూసీ నాయకులు కంచర్ల గురవయ్య పారిశుద్ధ కార్మికులు వెలగాడి అనురాధ వడిత్య బాలు బొత్స నారాయణ బొత్స రాజేష్ తదితరులు ఉన్నారు

## విజయ గణపతి ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం : మేయర్ నూర్జహాన్ దంపతులు

ప్రభాతవార్త-ఏలూరు : గత శతాబ్ద కాలం చరిత్ర కలిగిన విజయ గణపతి ఆలయం మరింత అభివృద్ధి జరిగేందుకు తమ సహాయ సహకారాలు అందిస్తామని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పవర్ పేటలో వెంచేసియున్న శ్రీ విజయ గణపతి దేవాలయంలో వినాయక చవితి పాంచాహిణిక పూజా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం స్వామికి గరిక పూజ, పంచామృత అభిషేకాలు మేయర్ నూర్జహాన్ పెదబాబు దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు మాట్లాడుతూ పవర్ పేటలో వేంచేసియున్న శ్రీ విజయ గణపతి దేవాలయం 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయం అన్నారు. వినాయక చవితి పర్వదినాల్లో ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు దేవాలయానికి వచ్చి గణపతి స్వామి వారిని దర్శించుకుని వెళ్తారన్నారు. కందుకూరి వంశ పారంపర్యంగా ప్రధాన అర్చకులుగా ఉంటూ దేవాలయాన్ని దూప దీప నైవేద్యాలతో పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులకు సేవలు అందిస్తున్నారని అన్నారు. గత 20 సంవత్సరాలుగా వినాయక చవితి పర్వదినాల్లో ఒకరోజు ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలు నిర్వహించడం మేయర్ నూర్జహాన్ పెదబాబు దంపతులకు ఆనవాయితీగా వస్తుందన్నారు. స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలించే శక్తిని కలిగించడంతో పాటు స్థానిక శాసనసభ్యులు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) ఏలూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని భగవంతున్ని ప్రార్థించామని మేయర్ నూర్జహాన్ అన్నారు. ప్రధాన అర్చకులు కందుకూరి గోపాల్ త్రినాధ మూర్తి, శబరి గిరీష్, కందుకూరి విజయ్, వెంపటి శర్మ,రంగ సాయి ఆచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



## కే గోకవరంలో ఫ్రైడే డ్రైడ్ డే...

లింగపాలెం ప్రభాత వార్త సెప్టెంబర్ 22.... ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చు అని ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్.కె అబ్రార్ హుస్సేన్ పేర్కొన్నారు శుక్రవారం మండలంలోని ప్రగడవరం గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ మురికి కాలువల్లో నిరుపయోగమైన ఆయిల్స్ వేయడం దోమ సంహారక మందులు పిచికారి చేయడం ద్వారా దోమలను అదుపు చేయవచ్చు అన్నారు మురికి నీటి కాలువలు ప్రవహించేలా చర్యలు చేపట్టాలన్నారు తద్వారా దోమల వ్యాప్తిని అరికట్టి మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు అన్నారు ఆయన వెంట ఎమ్ ఎల్ హెచ్ పి భరత్ కుమార్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు



## మోడీ నాయకత్వంలో దేశం అంతర్జాతీయ శక్తిగా ఎదుగుతోంది : బిజెపి జీఎస్ చౌదరి

ప్రభాతవార్త-ఏలూరు : ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ అంతర్జాతీయ శక్తిగా ఎదుగుతోందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. మోడీ సేవా వారోత్సవాల్లో భాగంగా ఉంగుటూరు మండలం నారాయణపురంలో బిజెపి సీనియర్ నాయకురాలు శరణాల మాలతీరాణి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరైన గారపాటి సీతారామాంజనేయ చౌదరి ప్రారంభించారు. అనంతరం లయన్స్ గవర్నర్ గట్టం మాణిక్యాలరావు ఆధ్వర్యంలో ఉషోదయ హైస్కూల్లో ఏర్పాటు చేసిన నా మొక్క నా శ్వాస కార్యక్రమం, మోడీ జీవిత విశేషాలు, మోడీ పాలనపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ లను గారపాటి సీతారామాంజనేయ చౌదరి ప్రారంభించి విద్యార్థులకు మోడీ పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేసి స్కూల్ ఆవరణలో గారపాటి చౌదరి, మాణిక్యాలరావుతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నగరపాటి సత్యనారాయణ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అడపా శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాణ స్వీకారోత్సవానికి ముందు సమావేశమైన ఉండి మార్కెట్ యార్డ్ కమిటీ

ఉండి . సెప్టెంబర్22. ప్రభాతవార్త : ఉండి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముందు స్థానికు మార్కెట్ యార్డు సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశం అయ్యింది .ఈ సమావేశానికి నూతన కమిటీ చైర్మన్ బొక్క వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు .సమావేశంలో పలు విషయాలను ,బోర్డు సభ్యులు చర్చించారు .ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు. వెంకటేశ్వర్లు బోర్డు సభ్యులుకు పలు సూచన లు సలహాలు ఇచ్చారు .ఈ సందర్భంగా చైర్మన్ వైస్ చైర్మన్ బొక్క వెంకటేశ్వర్లు ,చేకూరి రాజా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ మార్కెట్ యార్డు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు .రైతులు ,సన్న కారు ,చిన్న కారు, కౌలు రైతులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రణాళిక రూపొందిస్తామన్నారు .పుంత రోడ్లు ,కల్లాల ఏర్పాట్లకు చర్యలు చేపడతామన్నారు .రైతు శ్రేయస్సు లక్ష్యంగా నూతన కమిటీ పనిచేస్తుందన్నారు తెలిపారు ..నూతన కమిటీ కూర్పు అద్భుతంగా ఉందని అన్ని వర్గాల ప్రజలకు కమిటీలో స్థానం కల్పించిన ఉండి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నర్సింహరాజుకు కృతజ్ఞతలు తెలిపారు .తమ అధినాయకుడు జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలను రైతులదరిచేరేందుకు నూతన కమిటీ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందన్నారు .కమిటీలో తారతమ్యం లేకుండా అందరి సమిష్టి నిర్ణయాలు, సలహాలు మేరకు రైతుల అభివృద్ధికి ,అభ్యున్నతికి నిరంతరం పాటు పడతామని చైర్మన్, వైస్ చైర్మన్, వెంకటేశ్వర్లు ,రాజా నరేంద్ర కుమార్ తెలిపారు . ఈ సమావేశంలో బోర్డ్ మెంబర్స్ నిమ్మల సత్యనారాయణ ,కానుబోయిన నాగమణి ,బొడ్డు రామకృష్ణ, గుండు నాగేశ్వరరావు ,అంగర భాగ్యలక్ష్మి ,సిరికి కుమారి, షేకు రాసిన బేబీ ,అడ్డ వెంకటరమణ బుంగ ఆదం గడ్డం మార్త ,జంప నాగేశ్వరరావు ,బొడ్డు నాగన్న ,,గొట్టుముక్కల బంగారమ్మ ,తదితరులు పాల్గొన్నారు .



## ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఫ్లెక్సీ తొలగింపు

గణపవరం ప్రభాతవార్త సెప్టెంబర్ 22: గణపవరం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఉన్న జనసేన పార్టీ ఫ్లెక్సీ తొలగింపు కొంత ఉ ద్రుతకు దారి తీసింది గణపవరం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ తొలగించాలని ప్రభుత్వ వైద్యులు పంచాయతీ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేశారు పంచాయతీ సిబ్బంది పోలీసులు సహకారంతో ఫ్లెక్సీని తొలగించడానికి ప్రభుత్వ హస్పటల్ దగ్గరికి వచ్చారు సమాచారం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు అక్కడికి వచ్చి తమకు సమాచారం లేకుండా ఫ్లెక్సీ ఎలా తొలగిస్తారని వాద్వివాదం జరిగింది గణపవరం ఎస్సై వేముల వెంకటేశ్వరరావు జనసేన నాయకులకి సముదాయిస్తూ ఫ్లెక్సీ వల్ల ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నారని డాక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫ్లెక్సీని తొలగిస్తున్నామని దీనిలో ఎటువంటి కక్షావేశాలు లేవని అన్నారు పంచాయతీ సిబ్బంది ఫ్లెక్సీలు తొలగించారు జనసేన నాయకుడు తోట శ్రీను మాట్లాడుతూ జనసేన కార్యకర్తలకు నాయకులకు ఎటువంటి సమాచారం లేకుండా పోలీసులు పంచాయతీ సిబ్బంది ఫ్లెక్సీలు తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇది ముమ్మాటికి కక్ష సాధింపమని అన్నారు



**... గణపవరం ఎస్సై వివరణ**

గణపవరం ఎస్సై వేముల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ ఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదుతో పంచాయతీ సిబ్బంది ఫ్లెక్సీ తొలగింపు కార్యక్రమం చేపట్టారని దానికి రక్షణగా పోలీసులు వచ్చారే తప్ప ఎవరిపై ఎటువంటి కక్ష ధోరణి లేదని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రి అనే బోర్డు కూడా కనబడకుండా ఫ్లెక్సీ ఉండటం వల్ల డాక్టర్ ఫిర్యాదు చేశారని అందువల్ల పంచాయతీ సిబ్బంది తొలగించారని ఎస్సై వేముల వెంకటేశ్వరరావు అన్నారు

## అంగన్వాడీ కేంద్రాల తనిఖీ



కామవరపుకోట, సెప్టెంబర్22, ప్రభాతవార్త. : కామవరపుకోట మండలం జీలకర్రగూడెం గ్రామ పరిధిలోని కోదండ రామ నగర్, కంఠమనేని వారి గూడెం లోని అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం జిల్లా విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అటెండెన్స్, స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. విద్యార్థులు, గర్భిణీలు బాలింతల ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. స్టాకు వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. కోదండరాం నగర్ కేంద్రంలో సిబ్బంది యూనిఫారంలో లేకపోవడం, విద్యార్థులు భోజన సమయానికి కేంద్రానికి చేరుకోవడం, అప్పటి వరకు విద్యార్థులకు హాజరు వేయకపోవటంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. నియమానుసారంగా విద్యార్థుల హాజరు ఉండాలని, సమయానికి వారికి పోషకాహారం అందించాలని, విద్యాబుద్ధులు చెప్పాలని, తదనుగుణంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించే బాధ్యత కూడా మీదేనని సిబ్బందికి సూచించారు. హాజరు కాని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులను ఆరా తీశారు. కళ్ళ సంబంధమైన వ్యాధులు ఉన్నాయని అందుకే కేంద్రానికి పంపలేదని తెలపడంతో వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని అంగన్వాడీ సిబ్బందిని ఆయన కోరారు. కంఠమనేని వారి గూడెం కేంద్రానికి చేరుకునే తరుణంలో అంగన్వాడి సహాయకురాలు బయట నుండి విద్యార్థులకు భోజనం తీసుకురావటం చూసి ఆశ్చర్యానికి గురవ్వడం పరిశీలనకు వెళ్లిన వారివంతయింది. ఇదేమిటని విజయకృష్ణ ప్రశ్నించగా గ్యాస్ అయిపోయిందని, వేరేచోట వండి తెస్తున్నామని సమాధానం ఇచ్చారు. సంబంధిత అధికారులకు సమాచారం అందిస్తానని రెండవ సిలిండర్ ఏర్పాటు చేసుకునే దిశగా మీరు ప్రయత్నించాలన్నారు.

## రూ.81వేలకు వినాయకుని లడ్డూ కైవసం

నిడమర్రు, సెప్టెంబరు 22, ప్రభాతవార్త : మండల కేంద్రమైననిడమర్రు పోతురాజు ఆలయం వద్ద నెలకొల్పిన వినాయకుడి ఉత్సవ పందిరిలోని పది కిలోల లడ్డూకు వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికిచెందిన పేరిచర్ల రాంబాబు మనుమడు శ్రీరామ్ రూ.81వేలకు లడ్డూను దక్కించుకున్నారని ఆలయ కమిటి చైర్మన్ దూసనపూడి శ్రీనివాసరావు తెలిపారు. వేలం పాట ఎంతో ఉత్కంఠగా సాగింది. గత ఏడాది రూ.36వేలు పలికిన లడ్డూ ఈ ఏడాది రూ.81వేలకు వెళ్ళిందన్నారు. స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా వారి కుటుంబానికి కలగాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తుల సహకారంతో అన్నసమారాధన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



## వైయస్సార్ ఆరోగ్య సురక్ష పై విస్తృత ప్రచారం




నిడదవోలు సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ఆధ్వర్యంలో పట్టణంలో పలు వార్డులలో ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎస్సీ కాలనీ వైయస్సార్ కాలనీ బాలాజీ నగర్ బాపూజీ నగర్ తదితర వార్డులలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ మాట్లాడుతూ అక్టోబర్ 4వ తేదీన నిడదవోలులో జరిగే మెగా వైద్య శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఉచిత పరీక్షలు చేయించుకొని అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించబడును ఈ సదా అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి పలువురు కౌన్సిలర్లు పిసి వైద్యులు వైద్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**బాలాజీ నగర్ లో విస్తృత ప్రచారం**

బాలాజీ నగర్ సచివాలయం 4 నందు ఒకటవ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ చేతులమీదుగా ఇంటింటికి రానున్న నాలుగో తేదీన నిర్వహించే మెగా వైద్య శిబిరాలు జయప్రదం చేయాలని తెలుపుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపిరెడ్డి శ్రీనివాస్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యలు తొలగించి సంక్షేమానికి పెద్దపీట వేస్తాం : ఎస్పీ ప్రశాంతి



**ప్రభాతవార్త-ఏలూరు** : విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది సంక్షేమానికి పెద్దపీఠ వేస్తూ పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిజిపి కెవి.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలపై శుక్రవారం ఏలూరులోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)"లో ఎస్పి పోలీసు సిబ్బంది శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కార్యాలయ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, హెూమ్ గార్డ్స్ యొక్క సమస్యలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, పోలీస్ ప్రధాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలపూడి డిగ్రీ కాలేజీలో విద్యార్థులు వెల్కమ్ పార్టీ...




చింతలపూడి ప్రభాతవార్త సెప్టెంబర్ 22...స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడి నందు నూతనముగా చేసినటువంటి విద్యార్థులకు వెల్కం పార్టీ అలాగే తృతీయ సంవత్సరం కంప్లీట్ చేసుకున్నటువంటి విద్యార్థులకు ఫేర్వెల్ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఈ కళాశాల 1987వ సంవత్సరంలో స్థాపించబడి నేటి వరకు ఎందరో విద్యార్థులను అత్యున్నత శిఖరాలకు చేర్చినదని నూతన విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండి ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి ఇక్కడ ఉన్న అధ్యాపకుల యొక్క అనుభవాన్ని మీరు ఆదర్శంగా తీసుకొని వారి యొక్క జ్ఞానాన్ని మీరు ఉన్నత విద్యలను ఉద్యోగాలలో నిలవాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది

## పామాయిల్ ఫ్యాక్టరీ కి సంబంధించిన ఆయిల్ ట్యాంకర్ పార్కింగ్ చేస్తుండగా విద్యుత్ ఘాత కా నికి డ్రైవర్ మృతి.

చింతలపూడి ప్రభాతవార్త సెప్టెంబర్ 22: చింతలపూడి మండలం సీతానగరం గోద్రెజ్ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ కి సంబంధించి ఆయిల్ ట్యాంకర్ పార్కింగ్ చేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై డ్రైవర్ పవన్ కుమార్(43 )మృతి. ప్రమాదం జరిగి గోద్రెజ్ ఫ్యాక్టరీ అంబులెన్స్ కి ఫోన్ చేయగా జాప్యం జరిగిందని సమాచారం. మెరుగైన వైద్యం కోసం చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి తరలింపు అప్పటికే మరణించినట్లు వైద్యులు ప్రకటించినట్టు సమాచారం.



## గణనాథుని దర్శించిన ధర్మరాజు

గణపవరం ప్రభాతవార్త సెప్టెంబర్ 22: గణపవరం బస్టాండ్ సెంటర్ లో శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ఉత్సవ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి మండపాన్ని సందర్శించి పూజ కార్యక్రమలలో పాల్గొన్న ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి పత్సమట్ల ధర్మరాజు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆ గణనాధుని ఆశీస్సులు ఉండాలని ప్రతి గ్రామంలో మండపాలు ఏర్పాటు చేసి తమ భక్తిని చాటుకుంటున్నారని అన్నారు వినాయక చవితి వేడుకలు ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించి ఆ దేవదేవుని ఆశీర్వాదాలు పొందాలని అన్నారు ఈ కార్యక్రమం లో వంగా రఘు చింతలపాటి బాసిరాజు శ్రీరామ యూత్ శ్రీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు .సలాది పెద్దిరాజు, అడబాల రాముడు, సలాది సత్తిబాబు,వుయ్యూరి రమణ, సలాది సాయి దుర్గా , వుయ్యూరి శివ, సంకు సాయి , వుయ్యూరి దుర్గా, సలాది అజయ్, గోలి లక్ష్మి ప్రసాద్ (సెల్ పాయింట్ ప్రసాద్), సలాది శ్రీధర్ తోట శ్రీను నిమ్మల విష్ణు, సలాది రాజా, వట్టూరి నాగేంద్ర , బండారు ఏడుకొండలు పెద్దలు పాల్గొన్నారు



## విద్యుత్ చార్జీల పెంపుపై 27న కలెక్టరేట్ వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన వామపక్ష పార్టీలు

ప్రభాతవార్త-ఏలూరు : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు చార్జీలు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 27వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. శుక్రవారం ఏలూరు పవర్ పేట, సిపిఎం జిల్లా కార్యాలయం నందు సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రవి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు.వెంకటేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు తదితరులు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రజలకు కరెంటు అనేది నిత్యాసర వస్తువుగా మారిందని అన్నారు. అటువంటి కరెంటుపై రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి షరతలకు లొంగిపోయి విద్యుత్తు రంగాన్ని ప్రైవేటు పరం చేస్తుందని విమర్శించారు. దానిలో భాగంగా ప్రజలపై ట్రూ అప్, సర్దుబాటు, సర్వీసు, అదనపు చార్జీలు అంటూ రకరకాల పేరుతో ధరలు పెంచారని విమర్శించారు. అంతేకాకుండా అదాని కంపెనీకి కాంట్రాక్టులు ఇస్తూ విద్యుత్తు స్మార్ట్ మీటర్లను బిగించాలని చూస్తుందని విమర్శించారు. ఇకపై సెల్ ఫోన్ బ్యాలెన్స్ రీఛార్జ్ చేసుకున్నట్లు కరెంటుకు కూడా ముందుగానే డబ్బులు రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. స్మార్ట్ మీటర్ల కొనుగోలుకు అయ్యే ఖర్చు మొత్తం ప్రజల నుండి వసూలు చేయాలని చూస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్తు సంస్కరణలు విధానం వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న ఉచిత విద్యుత్తు ఎత్తి వేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటీర, చిన్న తరహా పరిశ్రమలకు ఇస్తున్న విద్యుత్తు సబ్సిడీలు రాయితీలను తొలగిస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్ష పార్టీలు ఉద్యమ నిర్వహించటం రాజ్యాంగ కల్పించిన హక్కని, కానీ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉద్యమాలు చేస్తున్న వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని దుయ్యబట్టారు. అక్రమ అరెస్టులు, ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం ఏలూరు కార్యదర్శి పి. కిషోర్, సిపిఐ ఏలూరు కార్యదర్శి హేమ శంకర్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, బికెఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పివి.రామకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, మహిళా సంఘం నాయకులు ఇందిరా, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దండుబోయిన చంద్రశేఖర్ తదితరులు మాట్లాడారు. 27న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



### సరైన పోషకాహారం తో రక్తహీనత రాదు




.అత్తిలి –సెప్టెంబర్ 22( ప్రభాత వార్త: సరైన పోషకాహారం తీసుకోవటం ద్వారా రక్తహీనత దరిచేరదని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తనయుడు సునీల్ కుమార్ అన్నారు .అత్తిలి మండలం బల్లిపాడు గ్రామంలో జరిగిన పోషక ర్యాలీలో పాల్గొన్నారు .రాగులు , సజ్జలు వంటి ధాన్యాలు ధాన్యాలు తీసుకోవటం ద్వారా అధిక బరువును నియంత్రించుకొవచ్చన్నారు .వైఎస్ ఆర్ పోషక కిట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . పోషకాహార మాసోత్సవాలు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు మాజీ సర్పంచ్ పండుస్వామి , ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం .శ్రీదేవి , సర్పంచ్ బాలాజీ అంగన్వాడీలు , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

### నరేంద్ర మోడీకి క్షీరాభిషేకం చేసిన మహిళలు



నిడదవోలు సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త) : కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మహిళా బిల్లును తీసుకువచ్చి పార్లమెంట్లో ఆమోదించినందుకు గాను నిడదవోలులో బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాటిమీద గణేష్ చౌక్ సెంటర్ వినాయకుడి గుడి వద్ద నరేంద్ర మోడీ చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా పార్లమెంట్లో ఉన్న బిల్లుకు మోక్షం కలిగించిన ప్రధాని నరేంద్ర మోడీని అభినందించారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు నీలం రామారావు మాజీ బిజెపి కౌన్సిలర్ నీలం మంగతాయారు జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు కట్టుంగా అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ రవాణా లారీలను పట్టుకున్న ఎస్ఐ.

ఆగిరిపల్లి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : స్థానిక పెద్ద కొట్టాయి వద్ద గన్నవరం వైపు నుంచి వస్తున్న గ్రావెల్లోడుతో ఉన్న రెండు లారీలను ఎస్ఐ చంటిబాబు శుక్రవారం వారు వాటిని పట్టు పట్టుకున్నారు. గొల్లనపల్లి క్వారీ నుండి అక్రమంగా గ్రావెల్ తీసుకు వెళుతున్నట్టు తెలుపుగా ఎస్సై రెండు లారీలను స్థానిక తాసిల్దార్ కు రిక్విజేషన్ పంపించారు. తాసిల్దారు రెండు లారీలకు జరిమానా విధించారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు



ఆగిరిపల్లి సెప్టెంబర్ 22 ప్రభాత వార్త. మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ ఎన్ చంటిబాబు తెలిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి ఎస్బిఐ వరకు సాయంత్రం సమయాల్లో వాహనాలు రోడ్డు మీద నిలపటం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని , సాయంత్రం వేళల్లో వాహనాలు రోడ్డుపై నిలుపవద్దని వాహనదారులను కోరారు. నిబంధనకు వ్యతిరేకంగా వాహనాన్ని నిలిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. షాపు యజమానులు కూడా వాహనాలను ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పెట్టించాలని కోరారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి





ఆగిరిపల్లి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త. ఉపాధ్యాయుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే జిపిఎస్ విధానాన్ని బలవంతంగా అమలు చేయడానికి నిరసిస్తూ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు మండలంలోని ఉపాధ్యాయులు నల్ల రిబ్బనులు ధరించి విధులకు హాజరై నిరసన తెలియజేశారు శుక్రవారం ఎస్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు అంకం వెంకటేశ్వరరావు మొక్కె వేణుగోపాలరావు మాట్లాడుతూ ఉద్యోగులకు పూర్తి నష్టం కలిగించే జిపిఎస్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారంలో పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చిన ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.

## క్రీడా పోటీలలో కుమార్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



నూజివీడు, సెప్టెంబరు 22 ప్రభాతవార్త నూజివీడు మండల స్థాయి ప్రభుత్వం నిర్వహించే స్కూల్ ఫెడరేషన్ ఆటల పోటీలలో స్థానిక కుమార్ పబ్లిక్ స్కూల్ నుంచి 5 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. బాస్కెట్ బాల్ నుండి 4మంది వాలీబాల్ నుండి ఒకరు ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ పిన్నమనేని వెంకట కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు అండర్ 14లో బి. కుసుమ, అండర్ 17 విభాగంలో బి .భవ్యశ్రీ , బి .చామన, ఆర్ .మంజునాథ్ ఎంపికయ్యారు వాలీబాల్ విభాగంలో అండర్ 14 లో జి .కౌశిక్ శ్రీనివాస్ ఎంపికైనట్లు కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ సంధ్యలక్ష్మీ అభినందనలు తెలిపారు.

## బాబు అరెస్టుకు నిరసన



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం నియోజకవర్గం నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నిరసనగా శుక్రవారం మాజీ శాసన మండల చైర్మన్ ఎంఏ షరీఫ్ నరసాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోత్తూరి రామరాజు నరసాపురం తెలుగుదేశం పార్టీ అబ్జార్ గుత్తుల సాయి రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నరసాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలో పాల్గొని నిరసనలు తెలియజేశారు.

## జంగారెడ్డిగూడెంలో కొవ్వొత్తుల ర్యాలీ

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెంలో శుక్రవారం రాత్రి టీడీపీ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకునిరసనగా ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రామచంద్రపురం వాటర్ ట్యాంకు వద్ద నుంచి గంగానమ్మ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. అనంతరం గంగానమ్మ ఆలయంలో చంద్రబాబు విడుదల కావాలని ఆకాంక్షిస్తూ పూజలు జరిపించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ని కలిసిన పాలకొల్లు ఇన్చార్జి గోపి



పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లు వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గుడాల గోపి శుక్రవారం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించారు. నిలిచిపోయిన పనులు జరగాల్సిన అభివృద్ధి పనులు తదితర అంశాలపై కలెక్టర్ తో సమీక్ష చేశారు. అభివృద్ధికి కావలసిన నిధులను పెండింగ్ నిధులను మంజూరు చేసేలా చూడాలని కోరారు.

## సమస్యలు లేకుండా పనిచేస్తున్న ప్రభుత్వం



అత్తిలి –సెప్టెంబర్ 22( ప్రభాత వార్త ): వైస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తనయుడు సునీల్ కుమార్ అన్నారు .అత్తిలి మండలం బల్లిపాడులో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన్నారు .ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందచేస్తున్న పథకాలను తెలియజేస్తూ రానున్న ఎన్నికలలో జగన్ ప్రభుత్వం వచ్చేలా సహకరించాలని కోరారు .ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణి ప్రసాద్ , మాజీ సర్పంచ్ పండుస్వామి, సర్పంచ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు .

## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు ముందంజలో ఉండాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు చిన్నతనం నుంచి మొక్కలు నాటి పెంచాలని మానవత జిల్లా కన్వీనర్ త్రిపుర రమేష్ అన్నారు. మండలంలోని తిరుమలాపురంలో మానవతస్వచ్ఛంద సేవా సంస్థ కోశాధికారి ఇమ్మంది మాధవరావు ఆధ్వర్యంలో రీజనల్ చైర్మన్ దల్లి రామాంజనేయరెడ్డి వితరణతో శుక్రవారం తిరుమలాపురం హైస్కూలులో మొక్కలు పంపిణీ చేసి, విద్యార్థులతో నాటించారు. ఈ కార్యక్రమంలో మానవత జిల్లా కన్వీనర్ త్రిపుర రమేష్, పల్లి వెంకటరెడ్డి, సీనియర్‌సభ్యులు పీవీ.కృష్ణారావు, తడికమళ్ళ గోపాలరావు, తిరుమలాపురం సర్పంచ్ కనుపర్తి శ్రీనివాస్, ఈసీ సభ్యులు రామబ్రహ్మం, సొసైటీ ప్రెసిడెంట్ అన్నవరం, సీనియర్‌సభ్యులు కనుపర్తి వేణుమాధవ్, హైస్కూలు ప్రధానోపాధ్యాయులు మానవత సభ్యులు పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులను పెట్టడాన్ని నిరసిస్తూ జంగారెడ్డిగూడెం పట్టణ, మండల టీడీపీ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శ/క్రవారం 11వ రోజుకు చేరుకున్నాయి. చాబత్తుల వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, రేవు రంజిత్‌కుమార్, దుద్దుపూడి సుబ్బారావు, కూరపాటి విష్ణు తదితరులకు పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, బొబ్బర రాజ్‌పాల్ కుమార్, కొండ్రెడ్డి కిషోర్, చెరుకూరి శ్రీధర్, గుమ్మడి ప్రసాద్, షేక్ యాకూబ్, కోనేటి చంటి, చిలంకూరి బాబి, గెడా సుబ్రహ్మణ్యం, పాకనాటి అంజి, కరణం రాంబాబులు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన వారిలో షేక్ ముస్తఫా, తూటికుంట రాము, ఆరుగొల్లు బజార్, మన్యం దుర్గారావు, నెక్కలపూడి చిట్టిబాబు తదితరులు ఉన్నారు. టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు సంఘీభావం ప్రకటించారు.

# తీపర్రులో కుందుల అధ్వర్యంలో జలదీక్ష కార్యక్రమం



ప్రభాత వార్త పెరవలి మండలం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల్లో అరెస్ట్ ను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు పిలుపు మేరకు 10 వ రోజున పెరవలి మండలం తీపర్రు గ్రామంలో నిడదవోలు, నరసాపురం,కాలువలో జలాదీక్ష చేపట్టిన నిడదవోలు నియోజక వర్గ టీడీపీ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ, భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు అభిమానులు అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్ట్ చేసిన చంద్రబాబును విడుదల చేయాలని కోరారు ఈకార్యక్రమానికి అంబటి వెంకట రమణ, నిడదవోలు నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిర్రా చిన ఆశీర్వాదం, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మాజీ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎస్కే.లాల్ బహదూర్ బాబు, నిడదవోలు పట్టణ మాజీ తెలుగు యువత అధ్యక్షుడు వాకలపోడి వెంకట రత్నం కరుటూరి సరయ్య ఆకుల అన్నవరం కొండపల్లి నరేష్ మద్దుకూరి రాధా కంటిపూడి రామకృష్ణ గజ్జరాపు శ్రీనివాస్ కరుటూరి లీలా కుమార్

# టిడిపి నేతల అర్ధనగ్న నిరసన



అత్తిలి –సెప్టెంబర్ 22( ప్రభాత వార్త ):స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు ను అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్ కు రిమాండ్ తరలించడాన్ని నిరసిస్తూ తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండల గ్రామ నాయకులు 10వ రోజు అర్ధనగ్నంతో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి దీక్షను ప్రారంభించారు. సాయంత్రం 5 గంటలకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తూ చంద్రబాబు నాయుడు ని, లోకేష్ ని ,తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను టార్గెట్ చేస్తూ జైలుకు పంపించి తాడేపల్లి ప్యాలెస్ లో సునకానందం పొందుతున్నటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. చంద్రబాబు నాయుడు ని ఏదో విధంగా ఇబ్బందులకు గురి చేసి జైల్లో పెట్టి ఎటువంటి భద్రతా లేకుండా ఉంచారన్నారు. రెండు రోజుల క్రితం సత్యనారాయణ అనే రిమాండ్ ఖైది డెంగ్యూ వచ్చి మరణించాడని జైలంతా పారిశుధ్యం లేకుండా దోమల బెడదతో నిండి ఉందని అన్నారు. చంద్రబాబు నాయుడు ఉన్నటువంటి ప్రదేశంలో కూడా ఎటువంటి పారిశుధ్యం లేకుండా దోమలు ఎక్కువగా ఉన్నాయని కంప్లైంట్ చేసినా సరైన చర్యలు తీసుకోలేదని అన్నారు. మరో రెండు అక్రమ కేసులు కూడా చంద్రబాబు నాయుడు పై వేశారని అన్నారు. ఫైబర్ నెట్ ,ఇన్నర్ రింగ్ రోడ్డ్ విషయంలో కూడా అక్రమ కేసు లు పెట్టారన్నారు. వెయ్యని రింగ్ రోడ్ లో అవకతవకలు ఏంటని చంద్రబాబు నాయుడు ని ముద్దాయిగా ఉంచడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఫైబర్ నెట్ అనే ఒక వినూత్న ఆలోచనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి 3 కోట్ల మంది ప్రజలకు 149 రూపాయలకే కేబుల్ టీవీ , ఇంటర్నెట్ వచ్చే విధంగా చంద్రబాబు నాయుడు వినూత్న కార్యక్రమాన్ని తీసుకొచ్చారని అన్నారు. ఆరోజు కరెంటు స్తంభాల ద్వారా కేబుల్ వైర్లను అనుసంధానం చేసి గ్రామీణ ప్రాంతాల్లో కూడా 2 జి సేవలు అందించే విధంగా చంద్రబాబు నాయుడు ఆలోచించారని అన్నారు. అందులో అవకతవకలు ఉన్నాయని తప్పుడు కేసులు బనాయిస్తూ ఆధారాలు లేకుండా అక్రమ కేసులు పెడుతున్నారంటే కేవలం కక్షపూరిత చర్య అని అన్నారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ని సర్వనాశనం చేసినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాబోయే రోజుల్లో పారిశ్రామికవేత్తలు గాని పెట్టుబడిదారులు గాని విదేశాల నుంచి పెట్టుబడులు గాని రావాలంటే ఒక నమ్మకం క్రియేట్ చేయాలని ఆ నమ్మకం ఉండాలంటే ఆ ప్రభుత్వ పాలకులపై ఒక బ్రాండ్ ఇమేజ్ ఉండాలని అన్నారు. ఇటువంటి కక్షపూరితమైన రాజకీయాలు చేస్తూ పోతూ ఉంటే భవిష్యత్తులో ఎవరూ కూడా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రారని అన్నారు. కడిగిన ముత్యంలో చంద్రబాబు నాయుడు బయటకు వచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సేవలు అందిస్తారని ఆరిమిల్లి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూతినిడి శ్రీనివాస్, శీతల వెంకట శ్రీనివాస్, అల్లూరి ధనరాజు, పెనుమత్స వెంకటకృష్ణారాజూ, ముదునూరి బాలకృష్ణం రాజు, తెలి చిట్టిబాబు , కడలి రామాంజనేయులు, చెన్నం కృష్ణమూర్తి, ఎలుబండి అయ్యప్పస్వామి, దొండపాటి రాజు, గంగులూరి కనకం, కడలి రామకృష్ణ, వేంద్ర దిలీప్ ఈ దీక్షలో పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయొద్దు



చాట్రాయి, సెప్టెంబర్ 22, ప్రభాత వార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయొద్దని ఇన్చార్జ్ ఎండిఓ మురళీమోహన్ చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబంలో ఆరోగ్య పరిస్థితులలో ఆరా తీయాల్సిన అవసరం ఉందని చెప్పారు. పూర్తి వివరాలు సేకరించి వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు అందజేస్తే ఏ ఏ కుటుంబంలో ఎవరు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో ఏఎన్ఎంలు వైద్య శాఖ అధికారులు వారి ఇంటికి వెళ్లి తెలుసుకుని పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని వాలంటీర్లు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈనెల 30వ తారీకు తేదీ నుండి జగనన్న సురక్ష కార్యక్రమం తిరిగి ప్రారంభమవుతుందని ముందుగా వివరాలు సేకరిస్తే వారి సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ నిత్యం సమీక్ష నిర్వహిస్తున్నారని వెల్ఫేర్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. వాలంటీర్లు సరిగ్గా పని చేయకపోతే తమ దృష్టికి తీసుకురావాలని వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దుష్ట పాలనకు చరమగీతం పాడండి




చాట్రాయి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త : రాష్ట్రంలో దుష్ట పాలన సాగుతోందని ఆ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండలంలోని చనుబండ లో అయినవిలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని చెప్పారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి లబ్ధి పొందాలనే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. అరెస్టులతో భయపెట్టి రాజ్యమేలుతున్న జగన్ రెడ్డికి ప్రజలు తగినగుణపాఠం చెబుతారని ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం రావడం ఖాయమని జోస్యం చెప్పారు. చంద్రబాబు నాయుడు విడుదలయ్యే వరకు ఉద్యమాలు ప్రజలు స్వచ్ఛందంగా చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని గుండాయిజం తప్ప అభివృద్ధి శూన్యమని ఆయన ఆరోపించారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నానని చెప్పుకుంటూ కరెంటు చార్జీలు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని చెప్పారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరిని ఏదో కేసులో ఇరికించి హింసించాలని ధోరణలో పాలన సాగుతుందని ఆయన విమర్శించారు. ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలుగు ప్రజలపై ఉందని దీనికి చంద్రబాబు పాలనే అవసరం అని అరాచక పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందని అందుకే మంత్రులు ఎక్కడ ఏ మండలంలో తిరగటం లేదని రోడ్లమీద తిరిగే దమ్ము ఆ నాయకులకు లేదని దుయ్య పెట్టారు. మరో ఆరు మాసాల్లో ఈ రాష్ట్రానికి పట్టిన శని వదిలిపోతుంది అని దీనికి ప్రజలు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్సా శ్రీనివాసరావు, ఫిరంగి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి, ఏళ్ళ తరబడి అపరిష్కృతంగా ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు కూనపాముల విఘ్నేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 27వ తేది వరకు దశల వారీగా మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరసన కార్యక్రమాలు శుక్రవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయల్దేరి మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్‌కు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ మండల కార్యదర్శి కుంచే వసంతరావు, జంగారెడ్డిగూడెం కమిటి గౌరవాధ్యక్షుడుజెవి.రమణరాజు, పట్టణాధ్యక్షుడు కొత్తూరి నాగేశ్వరరావు, కార్యదర్శి బొక్కా శ్రీనివాసరావు, ఇంగుర్తి నాగేశ్వరరావు, రేలంగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మద్ది దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు నియామకం కోసం దేవాదాయ, ధర్మాదాయ శాఖ (కాకినాడ) ఉప కమిషనర్ నోటిఫికేషన్ విడుదల చేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు తమ దరఖాస్తులను ఈ నెల 20వ తేది నుంచి 20 రోజుల లోపుగా కాకినాడ జిల్లా కాకినాడ పట్టణంలోని రామారావుపేటలోని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. జంగారెడ్డిగూడెం వేణుగోపాలస్వామి, శ్రీసీతారామస్వామివారి దేవస్థానానికి కూడా ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం కోసం తమ దరఖాస్తులను జిల్లా దేవాదాయ, ధర్మదాయక శాఖ అధికారి, దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఏలూరు (వసంత మహల్) వారి కూడా 20 రోజులు లోగా తమ దరఖాస్తులను నేరుగా పంపించాలని ఈవో కొండలరావు తెలిపారు.

## ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ వీరే



ఉండి. సెప్టెంబర్22. ప్రభాతవార్త .: ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్గా మహాదేవపట్నం గ్రామానికి చెందిన బొక్క వెంకటేశ్వర్లు ,వైస్ చైర్మన్ గా గొల్లలకోడేరు గ్రామానికి చెందిన చేకూరి రాజా నరేంద్ర కుమార్ నియామకం అయ్యారు .నూతన చైర్మన్ ,వైస్ చైర్మన్ ,వెంకటేశ్వర్లు,రాజా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ తమ అధినాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ,వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్చార్జి .పి .వీ .ఎల్ నరసింహారాజుతమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉండి మార్కెట్ యార్డ్ ను జిల్లాలోని అన్ని మార్కెట్ యార్లు కంటే అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామన్నారు .రైతుల అభ్యున్నతి ,అభివృద్ధి ,శ్రేయస్సు లక్ష్యంగా నూతన కమిటీ పని చేస్తుందన్నారు .రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు .రైతుల సమస్యల పరిష్కారానికి బోర్డు సత్వర నిర్ణయాలు తీసుకుంటుందన్నారు .పదవి అలంకారప్రాయంగా కాకుండా బాధ్యతగా భావించి రైతుల అభివృద్ధికి, మెరుగుదలకు సాయిశక్తుల కృషి చేస్తానన్నారు .జగన్మోహన్ రెడ్డి ,నరసింహారాజు సహాయ సహకారాలతో మార్కెట్ యార్డ్ ద్వారా రైతులకు మెరుగైన సేవలు నిరంతరం అందిస్తామన్నారు .తమ బోర్డు రైతు లఅందరూ చేత మన్ననలు పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు .గత పాలకులు కంటే తమ బోర్డు రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా ముందుకు సాగుతుందని ఆకాంక్షించారు .రైతుల భాగస్వామ్యంతో నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు .

# మద్దిలో నేటి నుంచి పవిత్రోత్సవాలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెంలోని శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో పవిత్రోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున&ఆనమని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఆలయ ప్రాంగణంలో మాట్లాడారు. ఈ నెల 23 నుంచి 26వ తేది వరకు పవిత్రోత్సవాలు జరుగుతాయన్నారు. ఆలయంలో ఆ సంవత్సరంలో జరిగిన అర్చనాది సర్వకైంకర్యాలలో దోషాలు, భక్తుల ద్వారా సంక్రమించిన దోషాలు, క్రిమి, కీటకాది సర్వ జంతు ప్రవేశ దోష పరిహారార్థం ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 22న సాయంత్రం 6 గంటలకు విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మృత్యంగ్రహణ, అంకురార్పణ, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం తదితర కార్యక్రమాలతో పాటు సోమ, మంగళవారాల్లో పలు పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పవిత్రోత్సవాలు సందర్భంగా ఈ నెల 23న మధ్యాహ్నం 1 నుంచి 26వ తేది మంగళవారం మధ్యాహ్నం 1 గంటల వరకు గర్భాలయ దర్శనం నిలిపివేయబడునని తెలిపారు. దీనిని భక్తులు గమనించాలని, పవిత్రోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## సీపర్స్ అయినా...అధికారులైనా అంతా ఒక్కటే



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** మండలంలోని లక్కవరంలో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఒకటే అనే సంకల్పంతో పంచాయతీ స్వీపర్లతో కలిసి ఎంపీడీవో విజయప్రసాద్, ఎంపీపీ కొదమ జ్యోతి, సర్పంచ్ గెల్లా వెంకటరమణ, ఇన్‌ఛార్జ్ ఈవోపీఆర్‌డీ ఎం.సునీల్‌కుమార్ తేనీటి విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి పగడం నాగేశ్వరరావు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# నవరాత్రుల్లో పిల్లలు చలాకీగా..



పిల్లలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసే గణేశ్ చతుర్థి వేడుకలు జరుగుతున్నాయి. రోజూ తీరిక లేకుండా గడిపేసే వారిని ఈ తొమ్మిది రోజులూ ఈ కార్యక్రమాల్లో పాలు పంచుకునేలా చేయడం వల్ల కొత్త విషయాలెన్నో తెలుసు కోగలరు. సామాజిక చొరవా అలవడుతుంది అదెలాగంటే..

❖ ఇంట్లో మీరు వినాయకుడి ప్రతిమను కొనేటప్పుడూ, లేదా తయారు చేసేటప్పుడు పిల్లల అభిప్రాయాలకు విలువ ఇవ్వండి. గణేశ మండపం అలంకరణలోనూ పాలు పంచుకోనివ్వండి. వీలైతే వారినే నిచ్చనట్లుగా తీర్చిదిద్దమనండి. ఇది వారిలో సృజనాత్మకతనూ, బాధ్యతలనీ అలవాటు చేస్తుంది.

❖ మీ అపార్ట్‌మెంట్‌లోనో, కమ్యూనిటీలోనో నవరాత్రుల వేడుకను ఘనంగా చేస్తున్నారా? అయితే, అంతా పూర్తయ్యాక పిల్లలకు చిన్న చిన్న గణపయ్య కథలు చెప్పండి. అందులోని నీతిని వివరించండి. వీలైతే వారూ చెప్పేలా ప్రోత్సహించండి. చివరి రోజు వీటి నుంచి ప్రశ్నలు అడుగుతామని చెప్పండి. సమాధానాలు చెప్పివారికి చిన్నచిన్న కానుకలు ఇవ్వండి. ఇలా చేయడం వల్ల వారి జ్ఞాపకశక్తి మెరుగు పడుతుంది. పబ్లిక్ స్పీకింగ్ అలవడుతుంది.

❖ చిన్న పిల్లలు కదా వాళ్లేం చేస్తారు అనుకోవద్దు. తోటివారితో కలిసి వచ్చిన వారికి ప్రసాదాలు పంచడం, నీళ్ల పోసివ్వడం, ఇంటింటికి వెళ్లి పెద్దల్ని పూజ సమయానికి పిలుచుకురావడం వంటి పనులు చేయమని ప్రోత్సహించండి. దీనివల్ల బయట ఏం జరుగుతుందో, నలుగురితోనూ ఎలా ఉండాలో వంటివన్నీ తెలుసుకోగలుగుతారు.

❖ పండగల నుంచి మంచిని నేర్చుకోవాలి. నైతిక విలువల్ని అలవరచుకోవాలి. అందుకే, వాటిని ఈ పిల్లల ఒంటపట్టించుకునేలా ఈ తొమ్మిది రోజుల్లో ఓ రోజుని సేవాకార్యక్రాలకు నిధులు పాత దుస్తులు, వస్తువులు వంటివి సేకరించేందుకు కేటాయించుకోండి. అన్నదాని చేయనివ్వండి దీనివల్ల సేవాగుణం అలవడుతుంది. ఇతరులు కష్టాలు అర్థమవుతాయి.

❖ ఆటలంటే ఇష్టపడని పిల్లలెవరుంటారు. అందుకే, ఈ సమయాన్ని చిన్నారులకు మంచి స్నేహబంధాన్ని అలవరిచే ఆటలకు ప్రాధాన్యం ఇవ్వండి. ఆ స్నేహాలు వారిలో బిడియాన్నీ, భయాల్నీ, దూరం చేస్తాయి. పండగను సంతోషంగా గడిపే ఉత్సాహాన్నిస్తాయి. ❑

# విద్యార్థులకు జీవిత కర్తవ్యాన్ని బోధిస్తూ..



అమ్మలా పొదువుకుని అక్షరాలు దిద్దిస్తారామె. పాఠాలను కథలా చెప్పి ఊకొట్టిస్తారు. పేద పిల్లల ఆర్థిక స్థితిని అర్థం చేసుకుని.. వారి చదువులకు ఊతమిస్తున్నారు. క్రమశిక్షణ అలవరుస్తూ విద్యార్థులకు జీవిత కర్తవ్యాన్ని బోధిస్తున్నారు. అందుకే ఈ పంతులమ్మ అందరికీ ఆదర్శమయ్యారు. తాజాగా జాతీయ ఉత్తమ ఉపాధ్యా యురాలిగా ఎంపికయ్యారు. ఆమే మంచిర్యాల జిల్లా రెబ్బనపల్లి మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నూగూరి అర్చన.

కేవలం పాఠాలు చెప్పి పనైపోయిందనుకునేవారే కాదు. పాఠశాల అభివృద్ధికి, పిల్లల భవిష్యత్తుకి బంగారు బాటలు వేసేందుకు నిరంతరం తపించే కొందరు టీచర్లూ ఉంటారు. వారిలో అర్చన కూడా ఒకరు. ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక .. అన్న కాళోజీ మాటలు నాకెంతో స్ఫూర్తి అనే ఆమె.. పిల్లలకు పాఠాలు చెప్పడంతోనే నా పని పూర్తయ్యింది అనుకోను. వారి అనుమానలను గమనించుకుంటా, వ్యవహారశైలిపై కూడా ఓ కన్ను వేస్తా. క్రమశిక్షణ అలవరుచుకునేలా దగ్గరుండి అడుగులు వేయిస్తా అని చెబుతారు. అందుకేనేమో, పదేళ్ల కిందట రెబ్బనపల్లి మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా అర్చన బాధ్యతలు తీసుకునే సమయానికి 34 మందిగా ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 270కి చేరుకుంది. ఈ స్థాయికి చేరడానికి ఎన్నో ఆటంకాలను ఎదుర్కొన్నారామె. సరిపడా వసతులు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో దాతల సహకారం కోరారు. ఎన్ఆర్ఐ రాజేంద్రప్రసాద్‌తో పాటు మరికొంతమంది సహకారంతో అవసరమైన బెంచీలు, కంప్యూటర్లూ, రక్షిత మంచినీరు, గ్రంథాలయం వంటివి ఏర్పాటు చేశారు. విద్యార్థులున్నా ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. దాంతో నలుగురు విద్యా వాలంటీర్లను నియమించారు. వారిలో ఇద్దరికి గ్రామస్థులు జీతమిస్తుంటే, మరో ఇద్దరికి ఆమె సొంత డబ్బులను ఇస్తూ పాఠాలు చెప్పిస్తున్నారు. దీంతో ఈ బడి ఓ గాడిన పడింది. ప్రస్తుతం ఇక్కడికి చుట్టు పక్కల ఉన్న ఎనిమిది గ్రామాలకు చెందిన చిన్నారులు వచ్చి చదువుకోగలుగుతున్నారు. కొవిడ్ సమయంలో పిల్లలు బడికి రాలేక చదువుల్లో వెనకబడతారని.. రెండు మూడు రోజులకు ఆయా ఊళ్లకు వెళ్లి స్టడీ మెటీరియల్ ఇచ్చి వచ్చేవారు. పల్లెకో వాలంటీర్‌ని నియమించి పాఠాలు బోధించేవారు. ఇవన్నీ పిల్లల్లో పురోగతికి కారణమయ్యాయి.



**వినూత్నంగా....** సాధారణ బోధనకు భిన్నంగా పిల్లలు ఎప్పటికీ పాఠాలను మరిచిపోకుండా వీడియోలు, చిత్రాలూ, ప్రజెంటేషన్ల ద్వారా బోధిస్తూ వారికి ఆసక్తిని పెంచుతారు. కథల రూపంలో కొత్త విషయాలెన్నో నేర్పిస్తారు. క్షేత్ర పర్యటనలు, ప్రయోగాలతో. విద్యార్థుల్లో ఉత్సుకతను పెంచుతున్నారు. ఇప్పటికే ఈ సేవలను గుర్తించి జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయు రాలిగా పురస్కారాన్ని అందుకున్న అర్చన తాజాగా జాతీయ స్థాయిలోనూ గుర్తింపు పొందారు. మా గురువు పర్వతి సత్యనారాయణ స్ఫూర్తితో ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టా. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది. మరెంతో మంది విద్యార్థులకు దారి చూపే ప్రోత్సాహాన్నిచ్చింది అంటారామె. ❑

# మెడలో ముత్యాల గణపతి

విజయాలను ఇచ్చే గణేశుడి ప్రతిమను సెంటిమెంట్‌గా భావించేవారంతా ఇప్పుడు ఆ రూపుని ఆభరణాల్లో చేర్చుకుని ఆరాధిస్తున్నారు. ముత్యాలు, పచ్చలు, పగడాలు, బంగారు పూసలు.. ఒకటేమిటి ఏ నగలోనైనా ఇట్టే ఒదిగిపోతోంది. వీటిని ధరించిన వారిఅందాన్ని రెట్టింపు చేస్తోంది. అలాంటి డిజైన్లే ఇవన్నీ..















# పిల్లల్లో ఆకలి- 2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**హోమియో చికిత్స:**

**కాల్కేరియాఫాస్:** తిగిన పాలు కక్కడం, రక్తహీనత, కృశించిపోయి చిరాకుతో కాళ్ళు, చేతులు లాగుతుండే పిల్లలకిది మంచి మందు.


**ఆర్స్ ఆల్బ్ :** కాలి ఉండదు. నీరసం, దాహం ఎక్కువ, తిన్నది జీర్ణం కాక విరేచనంలో వెళ్ళిపోతుంది. బలవంతంగా పెడితే వాంతి అవుతుంది. ఆహారం సహించదు. ఆహారం పేరు చెబితేనే వికారం అవుతుంది.

**కాల్కేరియా కార్బ్:** పిల్లలు బొద్దుగా ఉన్నా ఆకలి సరిగా ఉండదు. పాలు జీర్ణం కాక వాంతి చేసుకుంటారు. చల్లటి ఆహారం, ఐస్‌క్రీమ్స్ ఇష్టం. తింటే కడుపునొప్పి, జలుబు, టాన్సిల్స్‌వాపు, మలబద్ధకం వస్తుంది.

**పల్సటిల్లా :** జింక్‌ఫుడ్, నూనె పదార్థాలు, ఐస్‌క్రీమ్స్, బిర్యానీలు తింటే జీర్ణం గాక విరేచనాలు కావడం, అజార్తి చేయడం ఆకలి లేకపోవడం ఉంటుంది. నాలుక మీద మందం ఉంటుంది.

**బైరాటాకార్బ్:** తిన్న తర్వాత పొట్ట ముందుకు పొడుచుకొని వచ్చినట్లుండి నడి విరుచుకొని నడుస్తారు. తరుచు జలుబు, గొంతు నొప్పి, జలుబు, గ్రంధులవాపుతో కోలుకోకుండా సరిగా తినక చిక్కిపోతుంటే ఈ మందు వాడుకోవచ్చు.

**కేమోమిల్లా :** కోపం, చిరాకు ఏమిచ్చినా తినరు. ఊరికే ఏడుస్తుంటారు. దంతాలు వచ్చే సమయంలో ఆకలి ఉండక విరేచనాలవుతాయి. పొట్ట ఉబ్బరం, నరాల బలహీనత ఉండి వ్యాధి చిన్నదైనా నీరసించిపోతారు.



**లైకోపొడియా :** కొంచెం తినగానే పొట్ట నిండినట్లుంటుంది. చిప్స్ జింక్‌ఫుడ్, తీపి పదార్థాలు తింటే గ్యాస్ ట్రబుల్, మలబద్ధకం ఉంటుంది. పిల్లలు సన్నగా ఉండి నీరసంగా ఉంటారు. లివర్ ప్రాబ్లమ్స్ వల్ల అజీర్తి, ఆకలి ఉండక కుషించిపోయి ఉంటారు.

**ఆంటి వెరానియం క్రూడమ్:** దీర్ఘ వ్యాధుల వల్ల ఆకలి ఉండదు జీర్ణశక్తి తక్కువ. నాలుక మీద తెల్లటి పూత, త్రేన్పు లుంటాయి. తిన్న తర్వాత బాధలు ఎక్కువవుతాయి. పులుపు ఇష్టం నీరసంగా డోకులు, విరేచనాలతో బాదపడే మొండి తనం ఉన్న పిల్లలకిది మంచి మందు.

ఇవేగాక లక్షణాల్ని బట్టి, ఆల్‌పాల్‌ఫా , సల్ఫర్, ఆర్జెంటం నైట్రికం, నేట్రంమూర్, సోరినం, సైలీగియా మందుల్ని వాడుకోవచ్చు. ❑

# కంటి ఒత్తిడికి దూరంగా..



ఈ రోజుల్లో మహిళలకు మల్టీటాస్కింగ్ తప్పడం లేదు. పిని ఒత్తిడి, టివిలు, ఫోనులను ఎక్కువగా చూడటం, ఉద్యోగం చేసేవారైతే కంప్యూటర్ స్క్రీన్‌ల ముందు గంటల తరబడి కూర్చోవటం వల్ల నేత్ర సంబంధిత సమస్యలు పెరిగిపోతున్నాయి. తలనొప్పి, నీరు కారటం, ఎర్రబడటం, పొడిబారడం వంటి ఇబ్బందులు తలెత్తుతుంటాయి. ఇలాంటి పరిస్థితిని అధిగమించడానికి ఈ చిట్కాలు పాటించి చూడండి..

**మర్దనా:** చేతులను బాగా శుభ్రం చేసుకొని, రెండు వేళ్లతో నెమ్మదిగా మర్దన చేసుకోవాలి. ఇది కళ్లకు రక్తప్రసరణను అందించడమే కాదు, కండరాలకు సాంత్వన కలిగిస్తుంది.

**చల్లటి నీళ్లతో :** కళ్లు బాగా ఒత్తిడికి గురైనప్పుడు చల్లటి నీటితో కడిగి చూడండి. రక్త ప్రసరణ మెరుగై, తక్షణ ఉపశమనం కూడా లభిస్తుంది. కళ్ల కింద వాపుని తగ్గించడానికి ఐస్‌ముక్కలు చక్కగా ఉపయోగపడతాయి.

**విశ్రాంతి ...** ఇంట్లో, ఆఫీసులో రోజంతా పనులు చేసేసరికే సమయం సరిపోతుంది. ఆరేడు గంటల నిద్ర సమయం దొరకడం లేదంటారు చాలామంది. ఇతర పనుల ప్రణాళికతో పాటు నిద్రకూ కచ్చితమైన సమయం ఉండాల్సిందే. అప్పుడే కళ్లకు విశ్రాంతి దొరుకుతుంది. ఇక, నయనాలు ఆరోగ్యంగా ఉండాలంటే క్యారెట్, గుడ్లు, చేపలు, బాదం, ఆకుకూరల్ని తరచూ తీసుకోవాలి.

**రెప్పలకు వ్యాయామం :** సాధారణంగా నిమిషానికి 20సార్లు కళ్లు మూసి తెరవాలి. కానీ, కంప్యూటర్ ముందు పని చేసేటప్పుడు, ఇంట్లో టివి చూస్తున్నప్పుడూ కేవలం 7 సార్లు మాత్రమే రెప్పలను మూస్తుంటామంటున్నాయి అధ్యనాలు. తేమని కోల్పోకుండా ఉండాలన్నా, కళ్లు పొడిబారకూడదన్నా.. ప్రతి ఐదు సెకన్లకు ఒకసారి రెప్పలను ఆడిస్తూ కసరత్తు చేస్తే సరి. ❑

# గుడ్డుతో బాదం బర్ఫీ




**కావలసినవి :** గుడ్లు-7, పంచదార, కోవా-250 గ్రాముల చొప్పున, ఏలకుల పొడి, కుంకుమ పువ్వు, బటర్-4 టేబుల్ స్పూన్లు (కరిగించాలి), బాదం-40పై (మిక్సీలో పొడి చేసుకోవాలి), నెయ్యి-కొద్దిగా

**తయారీ విధానమిలా:** ముందుగా గుడ్లను మిక్సీలో పగలగొట్టి వేసుకుని.. బాగా మిక్సీ పట్టుకోవాలి. అందులో పంచదార, కోవా, ఏలకుల పొడి, కుంకుమ పువ్వు, కరిగించిన బటర్, బాదం పొడి అన్నీ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బాగా మిక్సీ పట్టుకోవాలి. అనంతరం బౌల్ తీసుకుని.. దాని అడుగున బాగా నెయ్యి రాసి.. గుడ్లు-పంచదార మిశ్రమం వేసుకుని.. ఓవెన్‌లో పెట్టుకోవాలి, సుమారు 170 డిగ్రీల సెల్సియస్‌లో 45 నిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. నచ్చిన షేప్‌లో కట్ చేసుకుని మీ అభిరుచిని బట్టి డ్రై ఫ్రైట్స్‌తో గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకుంటే సరిపోతుంది. ❑

# తిరుమల శ్రీవారి వైభవం!

ఆధ్యాత్మికం

సకల కోటి భక్త జనావళికి తిరుమల తిరుపతి శ్రీవారి ఆలయదర్శనం మహా పుణ్యప్రదం. ఏడు కొండలలోనెలొకని వున్న పరమ పవిత్ర ఆలయం తిరుపతి తిరుమల శ్రీవారి ఆలయం. అందరికీ నిత్యం కనిపించే బంగారు గోపురం ఒక అపురూపం ఏడు కొండల స్వామి వారి దర్శనం ఒక మహాభాగ్యంగా ప్రతీ ఒక్కరూ భావించాలి. సప్తగిరి వాసుని లీలలు మరుపురానివి. తిరుపతి తిరుమల పవిత్ర క్షేత్రం ప్రపంచ స్థాయిలో గొప్ప పుణ్యక్షేత్రం. ఈ ఆలయానికి ప్రతి నిత్యం అనేకమంది భక్తులు దర్శించుకోవడానికి విశేషంగా విచ్చేస్తారు. నిత్య కళ్యాణం పచ్చ తోరణంగా విలసిల్లే తిరుపతి తిరుమల శ్రీవారి ఆలయం మహావైభవం వర్ణింపశక్యం కానిది. ప్రతి రోజూ మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంట వరకూ ఎస్విబిసి ఛానెల్ కళ్యాణోత్సవం అందరూ తిలకించడం పుణ్య ప్రదం కన్నుల పండుగగా జరిగే ఈ కళ్యాణ ఉత్సవం ప్రతీ రోజూ తిరుమలలో జరుగుతుంది. ప్రతినెలా తిరుపతి దేవస్థానం వారు ప్రముఖ భారతీయ భాషలలో 'సప్తగిరి' ఆధ్యాత్మిక మాసపత్రిక ప్రచురిస్తున్నారు. హిందూ ధార్మిక సంస్కృతి కళా వికాసం కోసం కృషి చేసే ఈ పత్రిక అందరూ చదవదగ్గది. టిటిడి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలలో అనేకమందికి లబ్ది చేకూరుతోంది. తిరుమల శ్రీవారి వైభవం ప్రతి నిత్యం మనకు కనిపిస్తుంది. ఏడు కొండల వాడి దర్శనం కోసం ఎందరో భక్తులు కోట్లాది మంది తిరుమలకు రావడం విశేషం. తెల్లవారు జామునే శ్రీవారి దర్శనం ప్రారంభం అవుతుంది. 'కో' అని అనిపిలిస్తే 'ఆ' అని పలికే కలియుగ దైవం తిరుమల శ్రీవారు కోటాను కోట్ల భక్తుల కొంగు బంగారం, అయిన కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వా వారికి వందనం! అభివందనం!



- ఎల్. ప్రఫుల్ల చంద్ర

# వన్డే వరల్డ్‌కప్‌కు పాక్ జట్టు రెడీ




**కరాచి:** ప్రపంచకప్ ఆడే టీమ్‌ను పాకిస్థాన్‌బోర్డుప్రకటించింది ఆసియాకప్ ఆడిన టీమ్‌లో పలు మార్పులు చేసిన బోర్డు ప్రపంచకప్ టీమ్‌ను కొంత సవరించింది. ఆసియాకప్‌లో భారత్, శ్రీలంకచేతిలో ఓడిన పాకిస్థాన్ ఫైనల్‌చేరకుండానే ఇంటిదారిపట్టింది. ఈక్రమంలో ప్రపంచకప్‌లోకూడా ఇదే టీమ్ ఆడుతుందా అన్న ప్రశ్నలు వచ్చాయి. పాకిస్థాన్ చీఫ్ సెలక్టర్ ఇంజమామ్ ఉల్ హక్ అనేక కసరత్తులుచేసి పాక్ జట్టుపై నిర్ణయం ప్రకటించారు. గాయపడిన యంగ్‌పేసర్ నసీమ్‌షాను పక్కనపెట్టారు. ఆతని స్థానంలో వెటరన్ పేసర్ హసన్ ఆలీని పిసిబి ఎంపికచేసింది. పాకిస్థాన్ 15 మంది బృందంతోపాటు అదనంగా ముగ్గురుట్రావెలింగ్ రిజర్వులనుప్రకటించింది. ఈ ముగ్గురుకూడా జట్టుతోపాటు ప్రపంచకప్‌కోసం భారత్‌కు ప్రయాణం అవుతారు. నసీమ్‌షా ప్రధానబౌలర్ ఆతడు గాయపడటం దురదృష్టమని హసన్ నయిన్, ఇహ్‌సనుల్లాలు కూడా గాయాలతో ఉన్నారని, లంక ప్రీమియర్‌లీగ్‌సహా ఆతడు ఆడిన ప్రతిచోటా హసన్ ఆలీ రాణించినట్లుచెప్పాడు. పాక్ తరపున బడా టోర్నీల్లో బాగానే ఆడినట్లు ఇంజమామ్ చెప్పాడు. నసీమ్‌కు గాయం కావడంతో కొత్త బంతితో బౌలింగ్‌చేసే బౌలర్ అవసరమని కొత్తబంతితోనేకాకుండా పాతబంతితో కూడి హసన్ ఆలీ రాణిస్తాడనిందువల్లనే ఎంపికచేసినట్లు తెలిపాడు.

ఇక జట్టులో ఫకర్‌జమాన్, ఇమామ్ ఉల్ హక్, అబ్దుల్లా షఫీఖ్, బాబర్ ఆజమ్, మహ్మాద్ రిజ్వాన్, సౌద్‌షకీల్, ఇఫ్తికర్ అహ్మద్; సల్మాన్ ఆఘా, షాదాబ్‌ఖాన్, ఉసామా మిర్, మహ్మాద్:నవాజ్, షహీన్‌షా అఫ్రిది,హారిస్ రవూఫ్, మహ్మాద్ వసీం జూనియర్, హసన్ ఆలీలు ఉంటారు. రిజర్వులుగా మహ్మాద్ హ్యారిస్, అబ్రార్ అహ్మద్, జమాన్‌ఖాన్‌లు ఎంపికయ్యారు.




# అండర్20 రెజ్లింగ్‌లో అంతిమ్ పంఘాల్ సంచలనం

**బెల్‌గ్రేడ్:** భారత్‌కు చెందిన మహిళా టీనేజ్ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ సంచలనం నమోదుచేసింది. హరియాణాకు చెందిన 19 ఏళ్ల అంతిమ్ ప్రపంచ సీనియర్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యపతకం సాధించింది. 53కిలోల మహిళల విభాగం కాంస్యపతక బౌట్‌లో అండర్20 డబుల్‌ప్రపంచ ఛాంపియన్, అంతిమ్ 16-6 పాయింట్ల తేడాతోప్రపంచ మూడోర్యాంకర్ యూరోపియన్ ఛాంపియన్ ఎమ్మాజోనా డెనిస్ మాల్మ్‌గ్రెన్‌పై విజయం సాధించింది. ఈ గెలుపుతో అంతిమ్ వచ్చే ఏడాది జరిగే పారిస్ ఒలింపిక్స్‌కు కూడా అర్హత సాధించింది. భారత్ రెజ్లింగ్ సమాఖ్యపై నిషేధం కొనసాగుతున్న నేపత్యంలో ఈమెగా టోర్నీలో భారతరెజ్లర్లు యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ పతాకంపై పోటీపడుతున్నారు. అంతిమ్ 2022, 2023 ప్రపంచ అండర్20 ఛాంపియన్‌షిప్‌లో 53 కిలోల విభాగంలో స్వర్ణం సాధించింది. 2023 ఆసియా సీనియర్‌ఛాంపియన్‌షిప్‌లో రజతం కూడా సాధించింది.

# ఆరోప్లేస్‌లో సూర్య సరైనోడు

## - రాహుల్‌ద్రవిడ్



**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్‌లో సూర్య కుమార్‌యాదవ్‌కు చోటు దక్కింది. వన్డేల్లో పెద్దగా రాణించని సూర్యను ఎంపికచేయడంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఆతనికంటే సంజూశాంసన్‌కు మెరుగైన రికార్డు ఉందని నెటిజన్లు సెలక్టర్లపై మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే సూర్యనుతప్పించి సంజూను తీసుకోవాలన్న డిమాండ్ వచ్చింది. ఆసీస్‌తో వన్డేకు ముందు మీడియాతో రాహుల్‌ద్రవిడ్ మాట్లాడుతూ సూర్యపై చేసిన విమర్శలు తిప్పికొట్టాడు. ఆరోస్థానానికి సూర్య ఒక్కడే సరైనోడు అని అన్నాడు. ప్రపంచకప్‌లో చోటుపై సూర్య దిగులుపడాల్సిన అవసరం లేదు. ఇప్పటికే జట్టును ఎంపికచేసాం. అందులో సూర్య ఉన్నాడు. ఆతనికి పూర్తిగా మద్దతిస్తాం. టి20ల్లో ఆతని సత్తా అందరికి తెలుసునని, వన్డేల్లో ఆరోప్లేస్‌లో సూర్య బ్యాటింగ్ చేస్తాడని, ఒంటిచేత్తో మ్యాచ్ గెలిపిస్తాడని అన్నాడు. అందుకే ఆతడికి మద్దతిస్తున్నామని, ఆసీస్‌తో వన్డే సిరీస్‌ల్లో కూడా ఆతడు సత్తా చాటతాడనే ఆశిస్తున్నట్లు రాహుల్‌ద్రావిడ్ అన్నాడు. ద్రవిడ్ వ్యాఖ్యలతో ఇక సంజుకు చోటులేదన్న అంశం స్పష్టం అయింది. ఎస్కేవై ఇప్పటివరకూ 28 వన్డేల్లో 24.41 సగటుతో 537 పరుగులుచేసాడు. సంజూశాంసన్ 13 వన్డేల్లో 55.71 సగటుతో 390 పరుగులు చేసాడు. ఇందుకు మూడు అర్థశతకాలున్నాయి.

# వరల్డ్ కప్ ప్రైజ్ మనీ రూ.83 కోట్లు




**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ 2023 ప్రైజ్‌మనీ వివరాలను ఐసిసి శుక్రవారం ప్రకటించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఐసిసి ఈసారి భారీ ప్రైజ్‌మనీని ప్రకటించింది. మొత్తంప్రైజ్‌మనీ రికార్డుస్థాయిలో పది మిలియన్ యుఎస్ డాలర్లుగా నిర్ణయించారు. ఇండియన్ కరెన్సీలో ఈ మనీ విలువ సుమారు 83 కోట్లు. 82 కోట్ల 93 లక్షల 57వేల 500 రూపాయలుగా ఉంది. ఈ ప్రైజ్‌మనీని విజేత, రన్నరప్, సెమీఫైనలిస్టులు,గ్రూప్‌స్టేజ్‌లో విరమించిన జట్లమధ్య విభజిస్తారు. ప్రపంచకప్ విజేతకు 40 లక్షల యుఎస్ డాలర్లు అందుతాయి. 33కోట్ల 17 లక్షల 8వేల రూపాయలువస్తుంది. రన్నరప్‌కు 20 లక్షల యుఎస్ డాలర్లు 16 కోట్ల 58 లక్షల 54 వేలరూపాయలుగా ఉంది. సెమీఫైనలిస్టులకు 8 లక్షల యుఎస్ డాలర్లు అంటే ఆరుకోట్ల 63 లక్షల 43వేల 600 రూపాయలుగా ఉంటుంది.

గ్రూప్‌స్టేజిలో విరమించినజట్లకు లక్ష యుఎస్ డాలర్లు అంటే 82 లక్షల 92 వేల 950 రూపాయలుగా ఉంది. గ్రూప్‌స్టేజిలో మ్యాచ్ గెలిచిన జట్టుకు 40 వేల యుఎస్ డాలర్లు 33 లక్షల 17 వేల 668 రూపాయలుగా ప్రైజ్‌మనీ అందుతుంది. ఇక ఐసిసి వన్డేప్రపంచకప్ భారత్ వేదికగా పది నగరాల్లోని స్టేడియాల్లోప్రారంభం అవుతోంది. ఇంగ్లండ్, గత రన్నరప్ మ్యాచ్ న్యూజిలాండ్ జట్ల మ్యాచ్‌తోటోర్నీ ప్రారంభం అవుతుంది. ఈటోర్నీలో భారత్ తొలిమ్యాచ్8వ తేదీ ఆస్ట్రేలియాతో ఆడుతుంది. టీమిండియా తన ప్రత్యర్థి పాక్‌ను 14వ తేదీ గుజరాత్ మోడీస్టేడియంలో తలపడుతోంది. నవంబరు 19న జరిగే ఫైనల్‌తో మెగాటోర్నీ ముగుస్తుంది.

# ఇండోపాక్ మ్యాచ్ రోజు చుక్కలంటిన విమాన టిక్కెట్ ధరలు



**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ ప్యాక్ మ్యాచ్ పుణ్యమా అని అహ్మదాబాద్‌కువెళ్లే విమాన టికెట్లు భారీగా పెరిగిపోయాయి. నెలరోజులక్రితం టికెట్ బుక్ చేస్తే ఐదునుంచి 12వేల రూపాయలు మధ్య ఉన్న టికెట్లు ఇపుడు 84 వేలరూపాయల వరకూ పెరిగాయి. అంటే 600శాతంపెరిగినాయి. భారత్ పాక్ మ్యాచ్‌కోసం దేశం నలుమూలలనుంచి ఫ్యాన్స్ ఇక్కడకురావడమే ఇందుకు కారణం. కొన్ని రోజులక్రితం ఈ మ్యాచ్‌టికెట్లను సెకండ్ సెల్లింగ్‌లో సేల్‌చేస్తే ఏకంగా రూ.57 లక్షల ధరపలికింది. ఇదంతా గమనించిన నిపుణులు ఈఒక్క మ్యాచ్ అహ్మదాబాద్ హోటల్స్ తదితరరంగాలు ఎంతో వృద్ధిచెందుతాయని అంటున్నారు. మ్యాచ్ రోజుల్లో అహ్మదాబాద్‌కు రానుపోను విమాన సర్వీసులు మరిన్ని కేటాయిస్తే ఈసమస్యలు రావని అంటున్నారు. ట్రావెల్‌కంపెనీలు ఎలాంటి నిర్ణ యాలు తీసుకుంటారో చూడాలి. అలాగే అహ్మదాబాద్‌లో హోటల్ ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. కేవలం అక్టోబరు 14వ తేదీనే ఈ మ్యాచ్ టికెట్ల ధరలు అత్యంత ఎక్కువ ఉన్నట్లు సమాచారం.

# అండర్19 ప్రపంచకప్‌కు ఐసిసి షెడ్యూల్

**న్యూఢిల్లీ:** సీనియర్ల వన్డే ప్రపంచకప్‌ముగిసిన రెండునెలల్లోనే మరో టోర్నీ అభిమానునలకోసం సిద్ధం అవుతోంది. జనవరి 13నుంచి ఫిబ్రవరి 4వరకూ అండర్19 ప్రపంచకప్ జరగనుంది. తాజాగా ఐసిసి ఈ షెడ్యూలును విడుదలచేసింది. పదిహేనో ఎడిషన్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనుంది. శ్రీలంక జింబాబ్వే జట్ల మధ్య తొలిమ్యాచ్‌తో టోర్నీ ప్రారంభం అవుతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత్ తొలిమ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో జనవరి14న తలపడుతుంది. మొత్తం 16 జట్లు నాలుగు గ్రూపులుగా విడిపోయి టైటిల్‌కోసం పోరాడుతున్నాయి. గ్రూప్ ఎ లో యువభారత్ ఆడుతుంది. లీగ్‌దశలో బంగ్లాదేశ్ జనవరి 14, యుఎస్ 189, ఐర్లాండ్ జనవరి 20న టీమిండియా మ్యాచ్‌లు ఉంటాయి. నాలుగుగ్రూప్‌లనుంచి టాప్‌మూడు జట్లు సూపర్‌సిక్స్‌కు అర్హత సాధిస్తాయి. మళ్లీ రెండు గ్రూపులుగా విడిపోయి తలపడతాయి. ఆయా గ్రూప్‌ల్లో తొలి రెండుస్థానాల్లో నిలిచిన నాలుగుజట్లు సెమీస్‌కు చేరుకుంటాయి. ఆ తర్వాత ఫైనల్‌కుచేరే జట్లేవో తేలతాయి.

# సూచీలకు తప్పని నష్టాలు

**ముంబై, సెప్టెంబరు 22:** ఉదయం బుల్స్ జోరుతో తేరుకున్నట్లు కనిపించినా దేశీయ స్టాక్ మార్కెట్లలో మధ్యాహ్నానికి లాభాలు ఆవిరయ్యాయి. దీంతో వారాంతాన్ని వరుసగా నాలుగో రోజు నష్టాలతో మార్కెట్లు ముగించాయి. బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 221 పాయింట్లు క్షీణించి 66,009 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 68 పాయింట్లు కోల్పోయి19,674 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి చివరి క్షణాల్లో ఒడుదుడుకులతో స్వల్పంగా 12 పాయింట్లు క్షీణించగా, మిడ్‌క్యాప్ సూచి 46 పాయింట్లు కోల్పోయాయి. కొద్ది రోజులుగా విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు 12,140 కోట్ల రూపాయల విలువైన ఈక్విటీలను డంప్ చేశారు.

ఎన్ఎస్ఇలో ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, ఎస్‌బిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్ సర్వ్, ఎల్‌అండ్‌టి, కోల్ ఇండియా, హీరో మోటార్స్, టాటా కన్జూమర్, ఎల్‌టిఐఎం, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టిసిఎస్, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, కోటాక్ మహీంద్రా, నెస్లే ఇండియా, బ్రిటానియా, గ్రాసిమ్ ఇండియా వంటి కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, డాక్టర్ రెడ్డీస్, యుపిఎల్, సిప్లా, బజాజ్ ఆటో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, దివీస్ ల్యాబ్, ఐటిసి, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ లైఫ్, టాటా మోటార్స్, బిపిసిఎల్, అదానీ పోర్ట్స్, ఓఎన్‌జిసి, ఐసిఐసిఐ బ్యాంకు, అదానీ ఎంటర్ ప్రైజెస్, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# సంహి హోటల్స్ ఐపిఒ ర్యాలీ

**ముంబై, సెప్టెంబరు 22:** సంహి హోటల్స్ ఐపిఒ శుక్రవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ కంపెనీ షేర్లు 3.61 శాతం ప్రీమియం ధరకు బిఎస్ఇలో రూ.130.55 వద్ద జాబితా చేయబడ్డాయి. ఆ తర్వాత మరింతగా లాభపడి ఇంట్రాడేలో గరిష్టస్థాయి రూ.133కి చేరాయి. ఇదే క్రమంలో ఎన్ఎస్ఇలో షేరు ధర రూ.134.50 వద్ద లిస్ట్ అయ్యాయి. దీంతో లిస్టింగ్ రోజునే ఇన్వెస్టర్లు లాభాలను పొందారు. ఈ ఐపిఒ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం సెప్టెంబరు 14-18 వరకు తెరిచి ఉంది. కంపెనీ ఒక్కోషేరును రూ.1 ఫేస్ వాల్యూతో రూ.119-126గా ప్రైస్ బ్యాంక్ నిర్ణయించింది. పెట్టుబడిదారులు కనీసం ఒక లాట్ షేర్లను కొనుగోలు చేయాలంటే కనీసం రూ.14,994 పెట్టుబడి పెట్టారు. గురు గావ్ కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ వ్యాపారాన్ని ప్రారంభించిన 13యేళ్లకు తన ఐపిఒను ప్రకటించింది. సబ్‌స్క్రిప్షన్ చివరి రోజున 5.57 రెట్లు ఐపిఒ స్పందనను పొందింది. మొదటి రోజు 0.07శాతం సబ్‌స్క్రిప్షన్ రాగా, రెండో రోజు 0.13 శాతం సబ్‌స్క్రిప్షన్ వచ్చింది. ఐపిఒ ఓపెనింగ్ చివరి రోజున అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులు అత్యధిక ఆసక్తిని కనబరిచారు. చివరి రోజున ఈ విభాగం 9.18 రెట్లు సభ్యత్వాన్ని పొందింది. అలాగే యాంకర్ ఇన్వె స్టర్ల ద్వారా కంపెనీ రూ.616.55 కోట్లను సమీకరించింది. 2019లో ఐపిఒకు అనుమతులు పొందిన ప్పటికీ కంపెనీ దానిని ముందుకు తీసుెకెళ్లలేదు. తాజా ఐపిఒ ద్వారా వచ్చే ఆదాయంలో 750 కోట్ల రూపాయలను రుణాల చెల్లింపులకు, కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని కంపెనీ నిర్ణయించింది.




# 'లక్స్' ఆఫీసులపై ఐటి దాడులు..

**ముంబై, సెప్టెంబరు 22:** దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్స్ అండ్ ఇన్నర్ వేర్ తయారీ కంపెనీ లక్స్‌కు చెందిన పలు ప్రాంతాల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు చేశారు. ఈ క్రమంలో పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఢిల్లీ కార్యాలయాలు, తయారీ ప్లాంట్లపై ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. కోల్‌కతా కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ప్రమోటర్ల ఇళ్లపై కూడా ఐటి దాడులు కొనసాగాయి. రూ.200 కోట్ల మేర పన్ను ఎగవేత జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వార్తలతో కంపెనీ షేర్లు మార్కెట్లో 3శాతానికిపైగా క్షీణించి రూ.1,465.75 వద్ద ఎన్ఎస్ఇలో కొనసాగుతోంది. యేడాది వ్యవధిలో 20శాతానికిపైగా స్టాక్ పడిపోయింది. ఈ కంపెనీని ముందుగా బిస్వనాథ్ హోసిరీ మిల్స్ అని పిలిచేవారు. ఇది దేశంలోని ప్రముఖ లోదుస్తుల తయారీ సంస్థగా గుర్తింపు పొందింది. వ్యాపారంలో ఒత్తిడి కారణంగా లక్స్ కంపెనీ లాభాలపై ప్రభావం పడింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో గత యేడాదితో పోలిస్తే లాభం 57 శాతం మేర పడిపోయింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం యేడాది ప్రాతిపదికన 57శాతం తగ్గి రూ.44 కోట్లకు చేరుకుంది. అదే కాలంలో కంపెనీకి వచ్చే ఆదాయం 23శాతం పెరిగి రూ.715 కోట్లకు చేరుకుంది. లక్స్ ఇండస్ట్రీస్ ఇన్నర్‌వేర్, హోజరీ సంబంధిత దుస్తుల ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ వ్యాపారంలో నిమగ్నమై ఉంది. లక్స్ కోజీ, లక్స్ వీనస్, లక్స్ కాట్స్ వూల్ వంటి వివిధ బ్రాండ్ పేర్లతో లోదుస్తులు, చొక్కాలు, బ్రీఫ్‌లు, థర్మల్ వేర్ వంటి అనేకరకాల ఉత్పత్తులను కంపెనీ విక్రయిస్తోంది.



# గ్లెన్ మార్క్‌లో నిర్మా 75% వాటా

**ముంబై, సెప్టెంబరు 22:** రుణభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్లెన్ మార్క్ కీలక నిర్ణయం తీసుకుంది. తన ఫార్మా విభాగం గ్లెన్ మార్క్ లైఫ్ సైన్సెస్‌లో 75 శాతం వాటాను నిర్మాకు విక్రయించింది. ఈ డీల్ విలువ 5,651 కోట్లు కాగా, డాక్టర్ కర్సన్ భాయ్ పటేల్ స్థాపించిన నిర్మా గ్రూప్ దీని ద్వారా ఎపిఐ విభాగంలోకి ప్రవేశించింది. ఈ మొత్తాన్ని తన రుణాల తిరిగి చెల్లింపునకు గ్లెన్ మార్క్ ఉపయోగించనుంది. ఈ డీల్ తర్వాత గ్లెన్ మార్క్ లైఫ్ సైన్సెస్‌లో తన మాతృసంస్థ గ్లెన్ మార్క్ ఫార్మా 7.84 శాతం వాటా కలిగి ఉంటుంది. దాదాపు 7,500 కోట్ల ఎంటర్ ప్రైజ్ విలువతో ఒప్పందం కుదరగా, సెబి నిబంధనల ప్రకారం పబ్లిక్ షేర్ హోల్డర్స్‌కు త్వరలోనే ఓపెన్ ఆఫర్ చేసే అవకాశం ఉంది. ఫార్మా రంగంలో మరింత ముందుకు సాగేందుకు ఈ డీల్ ఎంతగానో ఉపయోగపడుతుందని నిర్మా భావిస్తోంది.

'గ్లెన్‌మార్క్‌ను మరింత వృద్ధి పథంలో నడిపించడానికి నిర్మాతో కుదుర్చుకున్న ఈ వ్యూహాత్మక భాగస్వామ్యానికి సంతోషిస్తున్నాము. సైన్సెస్, డెర్మటాలజీ, రెస్పిరేటరీ, ఆంకాలజీ వంటి ప్రధాన చికిత్సా రంగాలపై నిరంతరం దృష్టిపెడుతూ, లీడ్ ఆర్గనైజేషన్‌గా ఎదిగేందుకు ఈ ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నాం' అని గ్లెన్‌మార్క్ ఫార్మా చైర్మన్, ఎండి గ్లెన్ సల్దాన్హా అధికారికంగా ప్రకటించారు.




# వాణిజ్యం

## భారత్‌లో 'బ్యాటరీ స్టోరేజీ ఫ్యాక్టరీ' ఏర్పాటుకు టెస్లా ప్రయత్నాలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** గ్లోబల్ ఎలక్ట్రిక్ వాహనాల దిగ్గజం టెస్లా భారత మార్కెట్లో సరికొత్త వ్యూహంతో రాణించాలని ప్రయత్నిస్తోంది. దీని కోసం కంపెనీ 'బ్యాటరీ స్టోరేజీ ఫ్యాక్టరీ' ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు ప్రభుత్వానికి ఫ్యాక్టరీ నిర్మాణం కోసం ప్రోత్సాహకాలు కోరుతూ ప్రతిపాదనలు చేసింది. సోలార్ ప్యానెల్స్, గ్రిడ్ నుంచి విద్యుత్‌ను స్టోర్ చేసుకుని రాత్రి లేదా అంతరాయం కలిగినప్పుడు ఉపయోగించుకునే విధంగా బ్యాటరీలను వినియోగించాలని కంపెనీ భావిస్తోంది. టెస్లా ప్రతిపాదనను ప్రభుత్వం సానుకూలంగా స్పందించే అవకాశం ఉంది. అయితే ప్రోత్సాహకాలు ఉండక పోవచ్చని అధికారులు తెలిపారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లుతెలిసింది. దేశంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి బొగ్గు ఆధారితం కావడంతో టెస్లా పవర్‌వాల్ ప్రతిపాదనను తీసుకొచ్చింది.

# 'మహీంద్రా' రెస్సన్ ఏరోస్పేస్ మూసివేత!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్‌నకు కెనడాలో అనుబంధంగా పనిచేస్తున్న 'రెస్సన్ ఏరోస్పేస్ కార్పొరేషన్' తమ కార్యకలాపాలను మూసివేసింది. ఈ విషయాన్ని ఎంఅండ్ఎం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఇబ్బందులు కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న ఎంఅండ్ఎంకు రెస్సన్‌లో 11.18 శాతం వాటాలున్నాయి. 'రెస్సన్ ఏరోస్పేస్ కార్పొరేషన్' స్వచ్ఛందంగా తమ కార్యకలాపాలను మూసివేస్తున్నట్లు పేర్కొంటూ కెనడా కార్పొరేషన్స్‌కు దరఖాస్తు చేసుకుంది. అందుకు సెప్టెంబరు 20న ఆమోదం లభించింది. దీంతో కంపెనీ మూతపడింది. ఫలితంగా ఆ సంస్థతో తమ అనుబంధం కూడా ముగిసినట్లు ఎంఅండ్ఎం ఫైలింగ్‌లో తెలిపింది. మూసివేతకు కారణాలను మాత్రం ఎక్కడా వెల్లడించలేదు. కానీ ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ పరిణామానికి ప్రాధాన్యం ఏర్పడింది. రెస్సన్ మూసివేత వల్ల ఎంఅండ్ఎంకు 4.7 మిలియన్ కెనడా డాలర్లు లభించనున్నాయి. 'క్లాస్ సి ప్రిఫర్డ్ షేర్ల' కింద ఈ మొత్తం తమకు అందనున్నట్లు ఎంఅండ్ఎం తెలిపింది. స్టాక్ మార్కెట్లో ఎంఅండ్ఎం షేరు 1.45శాతం క్షీణించి 1,606.70 రూపాయల వద్ద స్థిర పడింది.

# ఇండియా-కెనడా ఉద్రిక్తతలతో ఆ షేర్లలో భారీ క్షీణత..

**ముంబై, సెప్టెంబరు 22:** ఖలిస్థాన్ వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యతో భారత్-కెనడా సంబంధాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఆ దేశ ప్రధాని జస్టిస్ ట్రూడో ఆరోపణలను భారత్ నిర్ద్వందంగా తోసి పుచ్చినా, పదే పదే అవే నిందలు వేస్తూ మన సహనాన్ని పరీక్షిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇండియన్ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదుడుకులకు లోనవుతున్నాయి. దౌత్య సంబంధాలు తీవ్రంగా క్షీణించిన ప్రస్తుత సమయంలో ఇరు దేశ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడిదారులు ఆందోళన చెందుతున్నారు. కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్, కెనడా పెన్షన్ ప్లాన్‌లు మన మార్కెట్ల లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాయి. అక్కో, జొమాటో, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు సహా ఐటి దిగ్గజాలు ఇన్ఫోసిస్, విప్రో వంటి పలు భారతీయ సంస్థల్లో ఇన్వెస్ట్ చేశాయి. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనతో సిపిపిఐబి హోల్డ్ చేస్తున్న స్టాక్స్ వాల్యూ ఇప్పటికే దెబ్బతిన్నది. ఇండియన్ మార్కెట్లలో మొత్తం 21 బిలియన్ డాలర్లు తాము పెట్టుబడిపెట్టినట్లు యేడాది క్రితమే సిపిపిఐబి నివేదించింది. దీంతో అది ఇన్వెస్ట్‌చేసిన ఇండస్‌టవర్స్, నైకా, జొమాటో, పేటిఎం, డెల్లి వరీ షేర్లు నష్టాల్లో ట్రేడయ్యాయి.



# టెక్ కంపెనీలకు వీసా సమస్యలు

**ముంబై, సెప్టెంబరు 22:** భారత ఐటి కంపెనీలకు అమెరికా వ్యాపారం చాలా కీలకమైనదని తెలిసిందే. అయితే ఇండియా నుంచి అవసరమైన సిబ్బందిని తీసుకురావడంలో అనేక సవాళ్లు ఉన్నాయి. ట్రంప్ హయాంలో భారతీయులకు ఎక్కువగా వీసాల నిరాకరణ జరిగిన విషయం విదితమే. ఈ క్రమంలో దిగ్గజ టెక్ కంపెనీలైన టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రోలు తమ వ్యాపార విస్తరణకు కెనడాను కేంద్రంగా ఎంచుకున్నాయి. ఈ యేడాది జులైలో ఇన్ఫోసిస్ ఉత్తర అమెరికా అనుబంధ సంస్థ ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ కెనడాలో ఐపిఎస్ కెనడా ఐఎన్‌సి అనే అనుబంధ సంస్థను సృష్టించింది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌పై దృష్టిసారించి కెనడాలో ఉన్న కంపెనీలకు సేవలను అందించాలని ప్లాన్‌చేసింది. దీని కోసం 2024 నాటికి 8వేల మందిని నియమించుకోవాలని భావించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.